అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 09-05-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 79 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

అకాల వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- తడిసిన ధాన్యాన్ని కొర్రీల్లేకుండా కొనుగోలు చేయాలి :

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలు, రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ఈదురుగాలులు, వడగండ్ల వర్షాల వల్ల ఏడుగురు మరణించారని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెంట్ స్తంభాలు, చెట్లు విరిగిపోవడంతో అనేక ఇండ్లకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. మార్కెట్లల్లో ధాన్యం తడిసి, బస్తాలు కొట్టుకుపోయాయని వివరించారు. యాసంగిలో కోతకొచ్చిన వరి పంట దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్న, వేరుశనగ, మొక్కజొన్న పంటలతోపాటు, కూరగాయలు, మామిడి తదితర పండ్లతోటలకు నష్టం కలిగిందని తెలిపారు. తక్షణమే నష్టపోయిన రైతులు, సామాన్య ప్రజలకు నష్టపరిహారం చెల్లించి అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా రెండు రోజులపాటు భారీ వర్షాలు పడతాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మార్కెట్లలో తగు రక్షణ చర్యలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గతేడాది డిసెంబర్ నాలుగు నుంచి ఏడు తేదీల్లో మిచౌంగ్ తుఫాను వల్ల రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తమ్మినేని గుర్తు చేశారు. 49 మంది మరణించారని పేర్కొన్నారు. మార్చి 18న వడగండ్ల వర్షాలకు 20 వేల ఎకరాల్లో నష్టం జరిగిందని తెలిపారు. 16 వేల మంది రైతులు నష్టపోయారని వివరించారు. నష్టపోయిన వారికి ఎలాంటి పరిహారం ఇవ్వలేదని పేర్కొన్నారు. దీన్నుండి రైతులు కోలుకోకముందే ప్రస్తుత ఆకస్మిక వర్షాల వల్ల మరింత నష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చనిపోయినవారి కుటుంబాలకు రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతోపాటు దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మతుల కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లలో ధాన్యం కొట్టుకుపోయి నష్టపోయిన వారికి తగు పరిహారం చెల్లించాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కొర్రీల్లేకుండా కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

కూలిన బతుకులు

(మొదటిపేజీ తరువాయి)

తొలగించారు. ఆ శిథిలాల కింద నుంచి ఏడు మృతదేహాలను వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో తిరుపతి మాఝీ (20), శంకర్ (22), రాజు (25), రాజు భార్య ఖుషి(25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్షు (4) ఉన్నారు.

నాలాలో కొట్టుకొచ్చిన రెండు మృతదేహాలు

బేగంపేటలోని నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకొచ్చాయి. ఇందుకు సంబంధించి బేగంపేట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.జయచంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట్‌లోని నాలాలో రెండు మృతదేహాలను బుధవారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను బయటకు తీయించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాల వద్ద లభించిన ఆధారాల ప్రకారం వారు ఒడిశా ప్రాంతానికి చెందిన చంద్రపాండా(38), మనోజ్ దాస్(45)గా గుర్తించారు. వీరిద్దరు ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో ఓ గదిలో ఉంటూ.. అమీర్‌పేట్‌లోని ఓ హోటల్లో పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి ఇరువురు విధులు ముగించుకుని ఓ వైన్ షాపులో మద్యం సేవించినట్టు తెలిసింది. తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో భారీ వర్షంలో రైలు పట్టాలు దాటుతుండగా నాలాలో పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

అయితే, ప్రమాదవశాత్తు నాలాలో పడ్డారా.. మరేదైనా కారణం ఉందా అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హర్యానాలో రాజకీయ సంక్షోభం

- మెజారిటీ కోల్పోయిన బీజేపీ సర్కార్
- ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఎన్నికలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్
- కుర్చీ వదలబోనన్న సీఎం సైనీ



చండీఘర్ : హర్యానాలో రాజకీయ సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి, తిరిగి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ శిబిరంలో చేరడంతో హర్యానా రాజకీయాలు వేడెక్కాయి. ప్రస్తుతం 88 మంది సభ్యులున్న రాష్ట్ర శాసనసభలో బీజేపీకి 43 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉంది. ప్రభుత్వం మైనారిటీలో పడినందున వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి ప్రభుత్వంలో కొనసాగే నైతిక హక్కు లేదని అన్నారు. ఇదిలావుండగా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్రులు రోహ్‌తక్‌లో ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న విషయాన్ని రాష్ట్ర గవర్నరుకు తెలియజేశామని వారు చెప్పారు.

బీజేపీకి మద్దతు ఇస్తున్న 43 మంది ఎమ్మెల్యేల్లో ఇద్దరు స్వతంత్రులు కూడా ఉన్నారు. అవసరమైతే ప్రభుత్వానికి వ్యూహాత్మక మద్దతు ఇస్తామని నలుగురు సభ్యులున్న జన్‌నాయక్ జనతా పార్టీ (జేజేపీ) చెబుతోందని బీజేపీ అంటోంది. అయితే తాము ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాకే మద్దతు ఇస్తామని జేజేపీ నేత దుష్యంత్ చౌతాలా తేల్చి చెప్పడంతో బీజేపీ ఆశలు అడియాసలయ్యాయి. జేజేపీ మార్చిలోనే బీజేపీ ప్రభుత్వం నుండి బయటికి వచ్చింది. నాయబ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ ముందుకు వచ్చిన పక్షంలో తాము మద్దతు ఇస్తామని జేజేపీ స్పష్టం చేసింది. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది కాంగ్రెస్ మాత్రమేనని దుష్యంత్ చౌతాలా చెప్పారు. రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం నాయబ్‌కు లేదని అన్నారు. తాను బలహీనుడినని ఆయన అంగీకరించారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని రద్దు చేయాలని జేపీపీతో పాటు అభయ్ సింగ్ చౌతాలా నేతృత్వంలోని ఐఎన్ఎల్‌డీ, స్వతంత్ర ఎమ్మెల్యే బల్‌రాజ్ కుందు కూడా గవర్నర్‌కు లేఖలు రాయాలని ఉదయ్ భాన్ సూచించారు. ఇదిలావుండగా బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు స్వతంత్ర ఎమ్మెల్యేలు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని స్పీకర్ జ్ఞాన్ చంద్ గుప్తా తెలిపారు. ప్రతిపక్షాల డిమాండ్‌పై నిర్ణయం తీసుకోలేమని చెప్పారు. ఇప్పటికి కూడా బీజేపీకి 40, కాంగ్రెస్‌కు 30, జేజేపీకి 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ఆరుగురు స్వతంత్ర సభ్యులు ఉన్నారని వివరించారు. హెచ్ఎల్‌పీ, ఐఎన్ఎల్‌డీ పార్టీల నుండి ఒక్కొక్క సభ్యుడు ఉన్నారని అన్నారు. మరోవైపు తన ప్రభుత్వం కొనసాగుతుందని, ఎలాంటి సమస్యలు లేవని ముఖ్యమంత్రి నాయబ్ సైనీ ధీమా వ్యక్తం చేశారు. మొత్తంగా తమకు 47 మంది సభ్యుల మద్దతు ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ మీడియా కార్యదర్శి ప్రవీణ్ ఆగ్రే చెప్పుకొచ్చారు. అయితే శాసనసభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఇప్పట్లో లేదు. ఎందుకంటే ఫిబ్రవరి 23న సైనీ ప్రభుత్వంపై భూపేందర్ సింగ్ హూడా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తాజాగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలంటే ఆరు నెలల వ్యవధి అవసరం. అయితే ఇది బలపరీక్షకు సంబంధించిన అంశం కాదని, నైతికతకు సంబంధించినదని హూడా చెప్పారు.

ప్రజా వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలి

- ఎలక్టోరల్ బాండ్ల పేరుతో అవినీతి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య
- ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణలపై మాటిచ్చిన :మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరామ్‌నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించాలని, సీపీఐ(ఎం) బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో కొండ్రెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మతోన్మాద, కార్పొరేట్ విధానాలతో దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని ఓడించి లౌకిక శక్తులను పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ కార్పొరేట్లకు దోచిపెట్టిందని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పేరుతో బీజేపీ పెద్ద అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రూ.16 వేల కోట్లు వస్తే అందులో రూ.8262 కోట్లు కేవలం బీజేపీ ఖాతాలో పడ్డాయని అన్నారు. కార్మికులకు ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు రూ.178గా బీజేపీ నిర్ణయించడం దారుణం అన్నారు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి



ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగబడిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ దిశగా బాటలు వేశారని ఆరోపించారు. పదేండ్లలో 1,30,000 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. 2017లో మోడీ పార్లమెంటు సాక్షిగా కనీసం మద్దతు ధరకు హామీ ఇచ్చి అమలు చేయకుండా రైతులను మోసం చేశారని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ అమలు చేయకపోగా, ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను సైతం భర్తీ చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానన్న మోడీ.. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని తెలిపారు. రాజ్యాంగ సంస్థలైన ఈడీ, సీబీఐ, ఈసీ. ఐటీలను.. దుర్వినియోగం చేస్తున్నదని, బీజేపీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రశ్నించే వారిపై ఉ.పా లాంటి క్రూర చట్టాలను ప్రయోగించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని అన్నారు.

ఇలాంటి బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ మాట్లాడుతూ.. ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు మద్దతు ధరతో పాటు సాగు నీరు అందిస్తామని అన్నారు.

సీపీఐ(ఎం) నాయకుల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రత్నం రాజేందర్, బీరెడ్డి సాంబశివ, కాంగ్రెస్ పార్లమెంట్ సమన్వయ కర్త అనిల్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకట క్రిష్ణ, సీపీఐ(ఎం) నాయకులు గ్యానం వాసు, కొప్పుల రఘుపతి, పొదిల్లా చిట్టిబాబు, ఎండీ దావుద్, తీగల ఆగిరెడ్డి, కుమ్మరి శ్రీను, గఫుర్,రాజేష్, చిన్న చిరంజీవి, ఐలయ్య, సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి ఇంటర్ ప్రవేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం విడుదల చేశారు. గురువారం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మొదటివిడత ప్రవేశాల ప్రక్రియకు తుది గడువు జూన్ 30వ తేదీ వరకు ఉందని వివరించారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకూ అదేరోజు నుంచి తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. రెండో విడత ప్రవేశాల ప్రక్రియ తేదీలను తర్వాత ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇంటర్‌నెట్ మార్కుల మెమోతో ఇంటర్‌లో ప్రవేశం పొందొచ్చని సూచించారు. కాలేజీలో చేరిన తర్వాత ఎస్ఎస్‌సీ ఒరిజినల్ మెమో, టీసీ ఇవ్వాలని కోరారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు పది శాతం, బీసీలకు 29 శాతం (ఏ-7, బీ-10, సీ-1, డీ-7, ఈ-4), వికలాంగులకు మూడు శాతం, ఎన్‌సీసీ, క్రీడాకారులకు, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ వారికి ఐదు శాతం, ఎక్స్ సర్వీస్‌మెన్, రక్షణ శాఖలో పనిచేసిన వారి పిల్లలకు మూడు శాతం, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల (ఈడబ్ల్యూఎస్)కు పది శాతం చొప్పున ఇంటర్ ప్రవేశాల్లో రిజర్వేషన్లుంటాయని వివరించారు. అన్ని కేటగిరీల్లోనూ అమ్మాయిలకు 33 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

ఇంటర్ ప్రవేశాలకు విద్యార్థుల ఆధార్ నెంబర్ తప్పనిసరి అని తెలిపారు. పదో తరగతిలో గ్రేడ్ పాయింట్ యావరేజ్ (జీపీఏ) ఆధారంగా అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టాలనీ, ఎలాంటి పరీక్షను నిర్వహించొద్దని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంజూరైన సెక్షన్లలోనే విద్యార్థులను చేర్చుకోవాలనీ, ఒక్కో సెక్షన్‌లో 88 మంది వరకే ప్రవేశాలకు అనుమతి ఉందని ప్రయివేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలను కోరారు. అదనపు సెక్షన్లకు ఇంటర్ బోర్డు అనుమతి ఇచ్చిన తర్వాతే వాటిలో ప్రవేశాలు చేపట్టాలని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామనీ, జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కాలేజీల ప్రవేశం వద్ద మంజూరైన సెక్షన్లు, సీట్ల వివరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రోజువారీగా ప్రవేశాల ప్రక్రియ, చేరిన వారితోపాటు ఖాళీల వివరాలను ప్రకటించాలని కోరారు. జోగినీల విద్యార్థులుంటే వారి తండ్రి పేరు బదులుగా తల్లి పేరును పరిగణనలోకి తీసుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. అమ్మాయిలకు రక్షణ కల్పించాలని కోరారు. అనుబంధ గుర్తింపు ఉన్న జూనియర్ కాలేజీల్లోనే ప్రవేశం పొందాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. ఆ కాలేజీల జాబితాను acadts-bie.cgg.gov.in లేదా tsbie.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని వివరించారు.

కమలం ఎజెండాలో పేదల సంక్షేమమేది?

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో అభివాదం చేస్తూ వెళ్లి.. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో రోడ్ షో, కార్నర్ మీటింగ్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్‌లో కేసీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీనీ అమలు పరచలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కరెంటు, తాగునీరు సమస్యలు తలెత్తాయని చెప్పారు. మల్లన్న సాగర్ నుంచి రైతులకు సాగునీరు అందించే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదన్నారు. అందరం కలిసి యుద్ధం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం నీళ్లు ఇచ్చేలా లేదన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి పైసా లాభం చేకూర్చలేదని, ఆయన ఎజెండాలో పేదల సంక్షేమమే లేదని విమర్శించారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న రైతుల ను చంపిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. యూపీ ఎన్నికలు వచ్చేసరికే రైతులకు సారీ చెప్పి.. మాఫీ చెప్పి వేడుకున్న వ్యక్తి మోడీ అని ఎద్దేశా చేశారు. ఏ ప్రధానమంత్రి కాలంలో దేశం దిగజారనంతగా దిగజారిపోయిందన్నారు. పదేండ్ల మోడీ పాలనలో ఎవరికి ఎలాంటి ఉపయోగమూ జరగలేదన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం హల్దీ వాగుపై, మంజీరా నదిపై పది చెక్ డ్యాములు నిర్మించానన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబ్బులను ఇవ్వకుండా తిరిగి తీసుకుందని విమర్శించారు. సమాజంలో ఏ ఒక్క వర్గం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడం లేదన్నారు. అందరూ ఏకమై తెలంగాణను కాపాడుకోవాలన్నారు. తమ హయాంలో అందరికీ రైతుబంధు ఇచ్చామని, ఇప్పుడు వ్యవసాయం చేసినోళ్లకే ఇస్తామని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేను చేశానని, ముసలితనానికి కుసుమ గుడాలు అన్నట్టుగా 70 ఏండ్ల వయసులో ఏమి సాధిస్తానని మదన్ రెడ్డి కాంగ్రెసులోకి వెళ్లాడో చెప్పాలన్నారు. తన సర్వే ప్రకారం మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మెన్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మెన్ నహీముద్దీన్, జెడ్పీటీసీలు పబ్బ మహేష్‌గుప్తా, బబ్యానాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, నాయకులు చంద్రశేఖర్, రమణ గౌడ్, సత్యం గౌడ్, భిక్షపతి, సూరారం నరసింహులు పాల్గొన్నారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దిగజారుస్తోంది..: మల్కాజిగిరిలో కేసీఆర్‌హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుస్తోందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని దుండిగల్ రోడ్‌షోలో ప్రసంగించారు. బీజేపీని గెలిపిస్తే విదేశాల్లోని నల్లధనం తెచ్చి ప్రతి ఇంటికీ రూ.15లక్షలు ఇస్తామని మోడీ అన్నారని, ఎవరికైనా వచ్చాయా అని ప్రశ్నించారు. అంతర్జాతీయంగా విశ్వగురువు అని ప్రచారం చేసుకునే మోడీ.. విశ్వం మొత్తం మీద దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో జంట నగరాలను పవర్ ఐలాండ్‌గా మార్చానని, న్యూయార్క్‌లో, లండన్‌లో కరెంటు పోయినా.. హైదరాబాద్‌లో కరెంటు పోకుండా చేశానని అన్నారు.

బీజేపీని గద్దె దించాలి

ఇండియా కూటమిని గెలిపించాలి

జస్టిస్ ఈశ్వరయ్య

- బీసీలకు జరిగిన అన్యాయంపై కరపత్రం విడుదల



నవతెలంగాణ-మెహదీపట్నం

దేశంలో 70 కోట్ల మంది బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అఖిల భారత బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. బీసీ వెల్ఫేర్ అసోసియేషన్, అఖిల భారత జాతీయ బీసీ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బీసీలకు బీజేపీ చేసిన అన్యాయం, బీసీలు ఇండియా కూటమిని ఎందుకు బలపర్చాలో వివరిస్తూ హైదరాబాద్ లక్డికాపూల్‌లోని సెంట్రల్ కోర్ట్ హోటల్‌లో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల్ కమిషన్ రిపోర్టును నిర్వీర్యం చేసింది బీజేపీ అని విమర్శించారు. కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో కుల గణనకు మొదటి ప్రాధాన్యత ఇచ్చింది కాబట్టి బీసీలందరూ ఇండియా కూటమికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. పది సంవత్సరాల పాలనలో బీసీలను బీజేపీ నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ బీసీ అయినప్పటికీ ఆ తరగతికి ఆయన చేసిందేమీ లేదన్నారు. బీసీ సంక్షేమం కోసం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన చేసే ప్రసక్తే లేదని సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ బీజేపీ అని తెలిపారు. ఇండియా కూటమి తన మ్యానిఫెస్టోలో ప్రథమ ఎజెండాగా దేశవ్యాప్తంగా కుల గణన చేస్తామని పేర్కొందని, దీనిని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మెన్ శ్రీశైలం యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయ భాస్కర్, బీసీ విద్యార్థి సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చల్లబడ్డ వాతావరణం

- పలుచోట్ల వర్షం
- రాష్ట్రమంతటా 43 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బుధవారమూ వాతావరణం చల్లబడింది. రాష్ట్రమంతటా 43 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో 30 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. కామారెడ్డి జిల్లా బికునూరులో అత్యధికంగా 3.25 సెంటీమీటర్ల వర్షం కురిసింది. పోతరెడ్డిపేట(సిద్దిపేట), జరాసంగం(సంగారెడ్డి), దోమకొండ(కామారెడ్డి), నాగపూర్(మెదక్)లో మోస్తరు వాన పడింది. రాష్ట్రంలో గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశముందనీ, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు కూడా వీయొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. నిజామాబాద్ జిల్లా జకోరలో అత్యధికంగా 42.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది.

నేటినుంచి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు

- ముగిసిన అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి ఈనెల 11 వరకు ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు జరుగుతాయి.

బుధవారంతో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం అభ్యర్థులకు రాతపరీక్షలు ముగిశాయి. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ కె విజయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం రెండోరోజు ఉదయం విడతకు 33,427 మంది దరఖాస్తు చేయగా, 30,641 (91.67 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. 2,786 (8.33 శాతం) మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని వివరించారు. మాస్టర్ ప్రశ్నాపత్రంతోపాటు ప్రాథమిక కీని ఈనెల 11న విడుదల చేస్తామని తెలిపారు. వాటిపై ఈనెల 13న ఉదయం 11 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు https://eapcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. బుధవారం ఎప్‌సెట్ ప్రవేశ పరీక్షను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కట్టా నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షించారని తెలిపారు. రెండోరోజు ఎప్‌సెట్ రాతపరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు.

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 09-05-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 79 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



బీజేపీ ఓటమి స్పష్టం
బీజేపీతో కలవడం టీడీపీకే నష్టం
...11లో
- బీజేపీకి జగన్ సహకరిస్తున్నారు : తాడేపల్లి, గన్నవరం సభల్లో ఏచూరి



మోడీకి రాహుల్ గుబులు పట్టుకున్నది. పడుకున్నా..నిద్ర లేచినా ఉలిక్కిపడుతున్నట్టుంది. అందుకే ప్రచారసభల్లో అభివృద్ధి అంశాలు ప్రస్తావించకుండా..కాంగ్రెస్ మ్యానిఫెస్టోపైనే ఫోకస్ చేస్తున్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న మోడీ సర్కార్‌కు హిందూత్వ అంశం గట్టెక్కిస్తున్నదనుకుంటే..ఇపుడు ప్రజాసమస్యల ముందు బీజేపీకి పరాభవం తప్పదన్న సంకేతాలొస్తున్నాయి.

మోడీకి రాహుల్ గుబులు

రాముడు గట్టెక్కించలేడని డౌట్..!

- ప్రజాసమస్యల ముందు కొట్టుకుపోయిన హిందూత్వ
- కాంగ్రెస్ మ్యానిఫెస్టోపైనే ఫోకస్

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. ఇప్పటికే మూడు దశల పోలింగ్ పూర్తయింది. పోలింగ్ సరళిని గమనించిన బీజేపీలో '400 ప్లస్' ఆశలు పూర్తిగా సన్నగిల్లిపోయాయి. అందుకే ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా 'సంపద పంపిణీ'పై కాంగ్రెస్ మ్యానిఫెస్టోను లక్ష్యంగా ఎంచుకొని ఆరోపణలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల సంపదను, ఆస్తులను గుంజుకొని వాటిని దేశంలోని ముస్లింలకు పంపిణీ చేస్తుందని ఆయన ఆరోపిస్తున్నారు. సంపద పంపిణీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గతంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ మెజారిటీ హిందువుల ఓట్లను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఏముంది?

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో సంపద పున:పంపిణీపై నేరుగా ప్రస్తావన లేదు. ఆ పార్టీ ఎన్నికల ప్రణాళిక ఏం చెప్పిందంటే.... " సంపద, ఆదాయాల్లో పెరుగుతున్న అసమానతలను రాజకీయాల్లో అవసరమైన మార్పులు తీసుకు రావడం ద్వారా నివారిస్తాం. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా సామాజిక-ఆర్థిక, కులగణన చేపడుతుంది. కులాలు, ఉప కులాలు, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను గణించడానికి ఈ సర్వే చేపడతాము. ఈ సమాచారం ఆధారంగా కార్యాచరణకు ఎజెండాను రూపొందిస్తాము." అని చెప్పింది.

ఇవే అంశాలను రాహుల్ ప్రజలకు వివరిస్తున్నారు. కులగణన నుండి తీసుకున్న సమాచారం సంక్షేమ, సామాజిక భద్రతా పథకాల అమలుకు దోహదపడుతుందని అంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోటాను పెంచుతామని హామీ ఇస్తున్నారు.

> దేశాన్ని దశాబ్ద కాలం పాలించిన ప్రధాని మోడీ ముచ్చటగా మూడోసారి తనకు ఓటేసేందుకు ప్రజలకు ఓ కారణం చెప్పారు. అదే 'జోడెద్దులు'. ఇదేం కారణమని అంటారా? మోడీ ఈ నెల 1న గుజరాత్‌లోని బనస్కాంతలో ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. అందులో ఆయన ఏమన్నారంటే... " మీకు రెండు ఎద్దులు ఉన్నాయనుకోండి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే వాటిలో ఒక దానిని తీసుకుంటుంది. అప్పుడు మీ దగ్గర ఒకటే మిగులుతుంది. మీ పిల్లలకు మిగిలిన ఆ ఒక్కదానినే ఇవ్వాల్సి ఉంటుంది.... " ఇది మోడీ చెప్పిన ఎద్దుల కథ. ఈ కథకు ఆయన అనేక విశేషణాలు కూడా జోడించారు. 'మీ భూమిని కాంగ్రెస్ లాక్కుంటుంది. మీ బంగారాన్ని గుంజుకుంటుంది. మీ మంగళసూత్రాలు తీసుకుంటుంది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇవన్నీ ఉన్నాయి' అని ఆయన చెప్పుకొచ్చారు. దీనిని బట్టి మనకు అర్థమవుతోంది ఏమంటే ఈ ఎన్నికల పోరు ఒకే ఒక మ్యానిఫెస్టో... అది కూడా కాంగ్రెస్ మ్యానిఫెస్టోపైనే జరుగుతోంది. బీజేపీ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలనే కథలుగా వక్రీకరించి చెబుతోంది

మోడీ వక్రభాష్యం

కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇంత స్పష్టంగా ఉన్నప్పటికీ ఆ పార్టీ మ్యానిఫెస్టోను, రాహుల్ ప్రసంగాలను మోడీ వక్రీకరిస్తున్నారు. ప్రజల సంపదను, హిందూ మహిళల బంగారు ఆభరణాలను గుంజుకొని ముస్లింలకు పంపిణీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద కుట్ర పన్నిందని ఆయన ఆరోస్తున్నారు. పనిలో పనిగా ముస్లింలను ఆయన చొరబాటుదారులు, అధిక సంతతి కలిగిన వారుగా నిందిస్తున్నారు. నిరుద్యోగం, అధిక ధరలు వంటి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే మోడీ ఇలా అబద్ధాలు చెబుతున్నారని, విద్వేష ప్రసంగాలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పట్టభద్రులు, డిప్లొమా హోల్డర్లకు అప్రెంటీస్‌షిప్, 30 లక్షల ప్రభుత్వోద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో నిర్దిష్టమైన హామీ ఇచ్చింది. బీజేపీ యువతకు ఉద్యోగావకాశాలు పెంచుతానని మాత్రమే చెప్పింది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తానని కాంగ్రెస్ చెబుతుంటే రైతులకు ఏటా ఇస్తున్న ఆరు వేల రూపాయల సాయాన్ని కొనసాగిస్తానని బీజేపీ ...10లో

రైతులన్నా, రాష్ట్రమన్నా.. ప్రధానికి లెక్కలేదు

నమ్మించి మోసం చేయొచ్చనుకుంటుండు

- ఓటుతో కర్రుకాల్చి వాత పెట్టాలి
- 6వ తేదీనే 69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు
- కేసీఆర్ ముక్కు నేలకు రాస్తావా..?
- మాట ఇస్తే తలనరుక్కుంటా
- పంద్రాగస్టుకు రైతు రుణమాఫీ : ఆర్మూర్, నిజామాబాద్ కార్నర్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-ఆర్మూర్, నిజామాబాద్‌సిటీ

"పోయిన సారి ఎన్నికల్లో ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని గుండు అరవింద్ బాండ్ పేపర్ రాసిచ్చిండు. రాజ్‌నాథ్ సింగ్‌ను పిలిపించి మాట ఇచ్చిండు. ఆయన గెలిచి ఐదేండ్లయింది. మోడీ గెలిచి పదేండ్లయింది. కానీ ఇప్పటికీ పసుపు బోర్డు రాలేదు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వచ్చినయ్. ఈసారి పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని మోడీ మళ్లీ హామీ ఇస్తున్నారు. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్‌లో మాట ఇస్తే వాయిదాలు వేస్తుండేనా..? రైతులన్నా.. మన రాష్ట్రం అన్నా.. మోడీకి లెక్క లేదు. నమ్మించి మోసం చేయొచ్చని అనుకుంటున్నారు. రైతాంగానికి మాట ఇచ్చి మోసం చేసిన కవితను బండ కేసి కొట్టిన్రు. ఈసారి అరవింద్‌కు కర్రుకాల్చి వాత పెట్టాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం ఆర్మూర్, నిజామాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షోలు, కార్నర్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

దేవుడి పేరుతో ఓట్లు అడగడం ప్రలోభ పెట్టడం బీజేపీకి భావ్యమా అని ప్రశ్నించారు. తాము దేవుళ్లను కొలువలేమా.. ఎల్లమ్మకు, పోశమ్మకు, మైసమ్మకు కోడిని కోసినం.. కల్లు పోసినం.. భక్తి గురించి, పూజ గురించి బీజేపీ వాళ్లే మనకు చెప్పాలా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని, మనలను మోసం చేయాలని ...10లో

కూలిన బతుకులు

- భారీ వర్షానికి గోడకూలి ఏడుగురు కార్మికులు మృతి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో ఘటన
- మరో చోట నాలాలో కొట్టుకొచ్చిన రెండు మృతదేహాలు



నవవతెలంగాణ-సిటీబ్యూరో/దుండిగల్/ బేగంపేట్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో కురిసిన కుండపోత వర్షానికి బాచుపల్లిలోని రేణకా ఎల్లమ్మ కాలనీలో ఓ భవన నిర్మాణ ప్రాంతంలో రిటెయినింగ్ వాల్ కూలి ఏడుగురు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, చిన్నారి ఉన్నారు. వారంతా ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన కూలీలుగా అధికారులు గుర్తించారు. జేసీబీల సహాయంతో శిథిలాలు తొలగించి మృతదేహాలను బయటికి తీశారు. ఈ ఘటనపై బిల్డర్, సెంట్రింగ్ కాంట్రాక్టర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వివరాలు ఇలా..

బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీలో గల సర్వే నెంబర్ 345, 406లో సుమారు 2వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో హరిజన్ రిజ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ.. హెచ్‌ఎండీఏ అనుమతితో సెల్లార్, ప్లస్ 5 అప్పర్ ఫ్లోర్లతో రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన 15 కుటుంబాలకు చెందిన కార్మికులు పని చేస్తున్నారు. వారు ఆ ప్రదేశంలోనే రేకుల షెడ్స్ వేసుకుని నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి భారీ వర్షానికి భవనం చుట్టూ నిర్మించిన రిటెయినింగ్ వాల్ కార్మికుల రేకుల షెడ్లపై కూలింది. కార్మికులు షెడ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. కొందరు అందులోనే చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న బాచుపల్లి సీఐ ఉపేందర్ నేతృత్వంలో బృందం వెంటనే రంగంలోకి దిగింది. సిమెంటు మట్టి గడ్డలను తొలగించి కార్మికులను రక్షించేందుకు ప్రయత్నించింది. అయితే ఏడుగురు శిథిలాల కింద చిక్కుకుని ప్రాణం కోల్పోయారు. గాయపడిన వారిని మమత హాస్పిటల్‌కు తరలించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజామున వరకు అధికారులు సహాయక చర్యల్లో పాల్గొని రిటెయినింగ్ వాల్ శిథిలాలను ...2లో

కమలం ఎజెండాలో పేదల సంక్షేమమేది?

అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్

- ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ నెరవేర్చలే
- ఈ వయస్సులో ఏం సాధిస్తానని మదన్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాడు
- వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయం: గజ్వేల్, నర్సాపూర్, దుండిగల్‌లో బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్



నవతెలంగాణ-నర్సాపూర్/దుండిగల్

"అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. మరోవైపు కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ఎజెండాలో పేదల సంక్షేమమే లేదు.." అని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పార్లమెంట్ ...2లో

భువనగిరిలో సీపీఐ(ఎం)ను గెలిపించాలి

మోడీ మళ్శీ గెలిస్తే రాజ్యాంగానికి ప్రమాదం

- దేశంలో ఇక ఎన్నికలనేవే ఉండవు
- ప్రజాస్వామ్య భారతం ప్రశ్నార్థకమవుతుంది
- అందుకే బీజేపీని చిత్తుగా ఓడించాలి
- బీజేపీ తేవాలనుకున్న కార్పొరేట్ రాజ్యాన్ని అడ్డుకోవాలి
- మిగిలిన 16 స్థానాల్లో కాంగ్రెస్‌ను బలపరుస్తున్నాం..: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- ఇబ్రహీంపట్నంలో అభ్యర్థి జహంగీర్‌తో కలిసి రోడ్‌షో



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

దేశంలో మూడోసారి మోడీ గెలిస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఇక ఎన్నికలనేవే ఉండబోవని చెప్పారు. ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, అందుకే బీజేపీని చిత్తుగా ఓడించాలని తెలిపారు. భువనగిరిలో సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో అభ్యర్థి జహంగీర్‌తో కలిసి రోడ్డు షో నిర్వహించారు. ఉదయం ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లిలో ప్రారంభమైన బైక్ ర్యాలీ.. పోల్కంపల్లి, జాజోని బావులు, నెర్రపల్లి, దండుమైలారం, ముకునూరు, రాయపోలు గ్రామాల్లో ప్రచారం చేసింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ...11లో

ఇక మూడ్రోజులే...

సార్వత్రిక పోరు చివరి ఘట్టానికి చేరుకున్నది. ఢిల్లీ పెద్దలు రెక్కలు కట్టుకుని తెలంగాణ గడ్డపై వాలి మరీ ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ఓటరన్నను ప్రసన్నం చేసుకోవటానికి వరాలజల్లులు కురిపిస్తున్నారు. ఈ సమరంలో గెలుపుపై ఎవరి ధీమా వారిదేనన్న తీరు కనిపిస్తోంది. ప్రచార సభలకు భారీగా తరలి వస్తున్నా.. అవి ఓట్లుగా మారుతాయా అనే ఆందోళన అన్ని పార్టీలనూ వెంటాడుతోంది.

పోటాపోటీగా ఎన్నికల ప్రచారం.. గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

- 13న పోలింగ్‌కు సర్వం సిద్ధం
- ఫలితాల కోసం వేచి చూడాల్సిందే..




నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం పీక్ స్టేజీకి చేరింది. మరో మూడ్రోజుల్లో పార్టీల ప్రచారం కూడా ముగియనుంది. ఈనెల 13న పోలింగ్ జరిగితే, ఫలితాలు జూన్ 4వ తేదీన వెల్లడవుతాయి. అంటే పోలింగ్ అయ్యాక, ఫలితాల కోసం 21 రోజుల పాటు సస్పెన్స్‌ను భరించాల్సిందే. రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీలు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో తమ అభ్యర్థుల్ని పోటీకి నిలిపాయి. సీపీఐ(ఎం) భువనగిరి లోక్‌సభ స్థానంలో పోటీ చేస్తుంది. అలాగే మజ్లిస్ పార్టీ హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి మాత్రమే పోటీ చేస్తుంది. సీపీఐ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. సీపీఐ(ఎం) కూడా భువనగిరి మినహా మిగిలిన 16 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించింది. 2019 ఎన్నికల్లో నాలుగు పార్లమెంటు స్థానాలు గెలిచిన బీజేపీ ఈసారి ఆ సంఖ్యను పెంచుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. అయితే రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బీజేపీ ఇప్పుడున్న స్థానాలను నిలుపుకోవడం

హర్యానాలో రాజకీయ సంక్షోభం

- మెజారిటీ కోల్పోయిన బీజేపీ సర్కార్
- ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఎన్నికలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్
- కుర్చీ వదలబోనన్న సీఎం సైని



వివరాలు 2లో

జేపీ నడ్డాకు సమన్లు

- వారం రోజుల్లోగా బెంగళూరులో విచారణకు హాజరవ్వాలని ఆదేశం
- అమిత్ మాలవియా, విజయేంద్రకూ నోటీసులు

వివరాలు 2లో

నవతెలంగాణ

ప్రవర్తన అద్దం లాంటిది. ప్రతి మనిషి ప్రతిబింబం అందులో కనిపిస్తుంది - గోథె

గురువారం 9 మే 2024
www.navatelangana.com

నిగ్గు తేల్చాలి...



అన్నం ఉడికిందా, లేదా? అని తెలియడానికి ఒక్క మెతుకు పట్టుకుంటే తేలిపోతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి చూస్తే గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో నిర్మితమైన ప్రాజెక్టుల బాగోతం బయటపడుతుంది. వచ్చే వర్షాకాలాన్ని తట్టుకోలేదని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) స్పష్టం చేసింది. అవినీతి, అవకతవకలు జరిగాయని విజిలెన్స్ ఇప్పటికే చెప్పేసింది. దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన ప్రజాధనాన్ని ఖర్చుచేసి కేసీఆర్ సర్కారు కట్టిన ప్రాజెక్టు పేకమేడ కావడం ఆశ్చర్యం, ఆందోళనకు గురిచేస్తున్నది. కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నయా తెలంగాణకు దిష్టిబొమ్మలుగా మిగిలిపోనున్నాయా? లేక రూ.8 వేల కోట్లతో ప్రాణహితకు మేడిగడ్డ వద్దే మళ్లీ పాత పథకానికి శ్రీకారం చుడతారా అనేది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఒక విధానం నిర్ణయం తీసుకుంటేగాని స్పష్టత రాదు.

> 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్టు బీఆర్ఎస్ సర్కారు పాపంలో కేంద్రంలోని బీజేపీ సర్కారుకూ భాగముంది. ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చేక్రమంలో డీపీఆర్‌ను సరిగ్గా పరిశీలించ లేదు. క్షేత్రస్థాయి సందర్శన అసలే లేదు. తీరా బ్యారేజీలో పగుళ్లు, బుంగలు బయటపడ్డాక గగ్గోలు పెడుతున్నదా పార్టీ. సరైన సమాచారం ఇవ్వలేదంటూ నోరుపారేసు కుంటున్నది. అందులో సీడబ్ల్యూసీ, ఎన్‌డీఎస్ఏతో పాటు నదుల అనుసంధాన సంస్థకు చైర్మెన్‌గా ఉంటూ బీజేపీకి కొమ్ముకాస్తున్న వ్యక్తి ఒకరు.

వచ్చే వానాకాలం వరదలకు మేడిగడ్డ బ్యారేజీ నిలబడుతుందనే గ్యారంటీ లేదనీ, గేట్లు తెరిచే ఉంచాలని ఎన్‌డీఎస్ఏ పేర్కొన్నది. దీంతో అవినీతి, అవకతవకల స్థాయి ఏపాటిదో ఇట్టే అర్థమవుతున్నది. బ్యారేజీ రేడియల్ గేట్లలో రెండు పూర్తిగా తెరుచుకునే అవకాశం లేదు. సిమెంటు కాంక్రీట్(సీసీ) బ్లాకులు తీసేసి మళ్లీ కొత్తగా అమర్చాల్సి ఉంది. అప్రాన్, గ్రౌటింగ్ తదితర పునరుద్ధరణ పనులతోపాటు ఇసుక మేటలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ వరద నీటిని సజావుగా సాగేలా చూడాలని ఎన్‌డీఎస్ఏ సూచించింది. కానీ, పరిస్థితి చేయిదాటిపోయి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. మరో రెండు,మూడు రోజులూ పడే అవకాశమూ ఉంది. అటు గోదావరి, ఇటు ప్రాణహితకు వరదలు భారీగానే ఉంటాయని ఎన్‌డీఎస్ఏ సైతం చెప్పింది. ఇంత స్వల్ప సమయంలో మరమ్మతులు చేయడం సాధ్యమా? సాగునీటి పారుదల శాఖ యుద్ధ ప్రాతిపదికన చేయించగలదా? చేస్తే పాత కాంట్రాక్టర్‌తో చేయిస్తారా ? లేక సర్కారు మరోసారి ప్రజాధనాన్ని అప్పనంగా కుమ్మరించాలా? అనే అనుమానాలు, ప్రశ్నలు ప్రజల మెదళ్లను తొలుస్తున్నాయి.

2019నుంచే మేడిగడ్డకు నష్టం వాటిల్లిడం ప్రారంభమైందని నివేదిక పేర్కొన్నది. నదులకే నడక నేర్పామంటూ జబ్బలు చరుచుకున్న కేసీఆర్ సర్కారు, ఇప్పుడు ఏమని సమాధానం చెబుతుంది? కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) ప్రకారం కాళేశ్వరానికి రూ. లక్ష కోట్లు ఖర్చుపెట్టారు. ఇంకా రూ.45 వేల కోట్లు సర్దితేగాని ప్రాజెక్టు పూర్తికాదని చెప్పింది. ఇప్పుడీ పగుళ్లు, బుంగలతో అనుకోని ఉపద్రవం ముందుకొచ్చింది. అనధికారిక అంచనా ప్రకారం మరో రూ. 20 వేల నుంచి రూ. 25 వేల కోట్లు మరమ్మతుల కోసం ఈ ప్రాజెక్టుకు అవసరపడతాయని సమాచారం. ఈ నేపథ్యంలో ఈ నిధులతో ఉమ్మడి రాష్ట్రం నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిగా చేపట్ట వచ్చని ఐదునెలల రేవంత్ సర్కారు తొలి నుంచి అంటూనే ఉంది. రూ.లక్షల కోట్లు వ్యయం చేసి కట్టిన ప్రాజెక్టులు గాలివాటానికి కొట్టుకుపోతుంటే గుడ్లప్పగించి చూడాల్సిన పనిలేదు.

శరవేగంగా, న్యాయబద్ధంగా ఆయా కమిటీలు, జ్యుడిషియల్ విచారణ నివేదికలు తెప్పించుకుని అక్రమార్కుల భరతం పట్టాలి. అంతుతేల్చాలి, ఆటకట్టించాలి. ప్రాజెక్టు డిజైన్లు, ప్రణాళికల దగ్గర నుంచి అప్రమత్తంగా ఉండాల్సిన అధికారగణం, పాలకుల అడుగులకు మడుగులొత్తి తెలంగాణకు కడుపుకోతను మిగిల్చారు. 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్టు బీఆర్ఎస్ సర్కారు పాపంలో కేంద్రంలోని బీజేపీ సర్కారుకూ భాగముంది. ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చేక్రమంలో డీపీఆర్‌ను సరిగ్గా పరిశీలించ లేదు. క్షేత్రస్థాయి సందర్శన అసలే లేదు. తీరా బ్యారేజీలో పగుళ్లు, బుంగలు బయటపడ్డాక గగ్గోలు పెడుతున్నదా పార్టీ. సరైన సమాచారం ఇవ్వలేదంటూ నోరుపారేసు కుంటున్నది. అందులో సీడబ్ల్యూసీ, ఎన్‌డీఎస్ఏతో పాటు నదుల అనుసంధాన సంస్థకు చైర్మెన్‌గా ఉంటూ బీజేపీకి కొమ్ముకాస్తున్న వ్యక్తి ఒకరు.


తెలంగాణ పట్ల, రాష్ట్రానికి ఇచ్చే నిధుల పట్ల పదేండ్లుగా మోడీ సర్కారు చూపుతున్న వివక్ష అంతా ఇంతాకాదు. చివరకు కాళేశ్వరం, మిషన్ భగీరథకు నిధులివ్వా లంటూ నిటి ఆయోగ్ సిఫారసు చేసినా, మోడీ సర్కారు పెడచెవిన పెట్టింది. అయినా అలయ్, బలయ్ చేసుకుంటూ తొమ్మిదేండ్లు సహవాసం చేసిన కేసీఆర్ చివర్లో మేల్కొంటే ఎలా? మతోన్మాద పిశాచిని నెత్తినెక్కించు కుని దొంగ దొస్తానా చేస్తే ఫలితం ఇలాగే ఉంటుంది. తాజా ఎన్నికల బస్సుయాత్రలో మొత్తుకుంటే ఎవరికి ప్రయోజనం? కాళేశ్వరం అవకతవకలను సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలోని జ్యుడిషియల్ కమిషన్ నిగ్గు తేల్చేనా?

సంపాదకీయం

ఎన్నాళ్లో వేచిన
ఉదయం ఇది!
కొత్తగా తెల్లారినా
కొత్త పొద్దు కోసం
కోటి ఆశలతో ఉత్కంఠ భరిత
మనసుల్ని గుప్పిట బిగించి
ఎన్నికల రణక్షేత్రానికి తరలి
వస్తున్నారంతా

సిబ్బంది పోలింగ్ సామాగ్రి
సిద్ధం చేసుకొంటుంటే
సీలు వేసిన ఇనుప బ్యాలెట్
బాక్సులు శూన్యాన్ని కండ్లుగా
చేసికొని ఖాళీ పొట్టలతో
ఆపురాపురంటున్నాయి.

'నవోదయం'



రాలే ఓటు ఫలాల కోసం
ఎదురుచూస్తున్నాయి!
దబ్బై ఏడేండ్ల
స్వేచ్ఛా విహంగం
ఒక్కసారి వెనుతిరిగి
చూసుకుంటే
వంకర టింకర
అపభ్రంశ ముళ్లబాటల
పయనంలో వెనుకబాటు,
గాయాల ఆనవాళ్లే
ఎక్కువ వెక్కిరిస్తున్నాయి..
పాత తప్పిదాలకు పాతరేసే
సరైన సమయమిదే!

బాధ్యతగల రాజకీయాలకు
నిస్వార్థప్రజాఆకాంక్షలు తోడైతే
బ్యాలెట్ బాక్సుల్లో
వెలుగులు చిమ్ముతూ
మనం కలలుగనే
నవభారతం
తప్పక ఉదయిస్తుంది..!!

-భీమవరపు పురుషోత్తమ్
సెల్: 9949800253

ఫాసిజాన్ని ఓడించగలిగేది సోషలిజమే



ఆర్. రఘు
9490098422

నేడు ప్రపంచ వ్యాపితంగానే ఫాసిస్టు శక్తులు విజృంభిస్తున్నాయి. పచ్చిమితవాద, నయా ఫాసిస్టు శక్తులు మన దేశంలో లాగానే టర్కి, నెదర్‌ల్యాండ్స్, ఇజ్రాయిల్, అర్జెంటీనా వంటి దేశాల్లో అధికారంలోకి వచ్చాయి. అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, అమెరికా వంటి దేశాలలో సైతం మితవాదులు బలపడుతున్నారు. ఉదారవాద ప్రజాస్వామ్యం ఈ క్రమంలో బలహీనపడుతున్నది. దాని స్థానంలో మితవాద, నయాఫాసిస్టు శక్తులకు దారి కల్పించడం 21వ శతాబ్దంలో ఓ ముఖ్య పరిణామం. ఈ నేపథ్యంలో ఫాసిజంను ఎదుర్కోవడం, తుదముట్టించడం గురించి తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. తీవ్రమైన కృషి కూడా జరుగుతున్నది. అందువలన ఈ సందర్భంలో 'మే 9 విక్టరీడే' గురించి ఒకసారి మననం చేసుకోవాలి.

విక్టరిడే కు - ప్రపంచ జేజేలు

ప్రతిదేశంలోనూ విక్టరీ డేలు వుంటాయి. కాని మే 9 ప్రపంచ మనవాళి యావత్తు విజయోత్సవం జరుపుకోవాల్సిన రోజు. ఆరేండ్లు సాగిన రెండో ప్రపంచ యుద్ధం 1945 మే 9న ముగిసింది. సోవియట్ ఎర్రసైన్యం నాజీ ఫాసిస్టు హిట్లర్ (జర్మనీ) సైన్యాన్ని తరిమి తరిమి కొట్టింది. ప్రపంచాన్నే గడగడలాడిస్తున్న జర్మనీ ఫాసిస్టు సైన్యం ఎర్రసైన్యం దాడికి మే 9న లొంగిపోయింది. నరరూప రాక్షసుడు హిట్లర్ ఓటమి భరించలేక తన ప్రియురాలితో కలిసి ఆత్మహత్య చేసుకుని చచ్చాడు. యావత్ ప్రపంచం ఊపిరి పీల్చుకుంది. ఫాసిస్టు హిట్లర్ ఆక్రమించుకున్న 10 దేశాలను, దాదాపు 12 కోట్ల మంది జనాభాని సోవియట్ యూనియన్ తొలి కార్మిక వర్గ రాజ్యం విముక్తి చేసింది. మే8 వ తేదీన బ్రిటన్ అధినేత చర్చిల్ సోషలిస్టు రష్యా ప్రజలకు పంపిన సందేశంలో "నాజీ నియంతను మీ భూ భాగం నుండి తరిమికొట్టడంలో సాధించిన విజయాలకు హృదయ పూర్వకంగా మా అభినందనలు తెలుపుకొంటున్నాను." అని పేర్కొన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ "మార్షల్ స్టాలిన్, ఐరోపా ఖండంలో యుద్ధం విజయవంతంగా ముగించినందుకు మీ దేశ ప్రజల ధైర్య, సాహసాలకు ప్రశంశలు, ప్రేమభిమనాలు పంపుతున్నాను" అన్నారు. సామ్రాజ్యవాద దేశాల నాయకులే కాదు విముక్తి చెందిన దేశాల నాయకులు కూడా సోషలిస్టు రష్యాకి అశేషత్యాగాలు గావించిన సోవియట్ ప్రజలను లేనోళ్ల పొగడటం జరిగింది. యూగోస్లావియా నాయకుడు జోసఫ్ టిటో " మానవ జాతిని కాపాడి, దానికి మంచి భవిష్యత్‌ను ప్రసాదించిన ఎర్రసైన్యానికి , రష్యా ప్రజలకు మా దేశ ప్రజల జేజేలు" అన్నారు. ఆస్ట్రియా దేశాధినేత " రష్యాలోని సోషలిస్టు వ్యవస్థ, ఎర్రసైన్యం మమ్మల్ని ప్రపంచాన్ని కాపాడినందుకు మేము మా భవిష్యత్ తరాలు కూడా ఎంతో రుణపడి వుంటాము." అని నాడు ప్రకటించారు. ఇటలీ, ఈ యుద్ధంలో హిట్లర్ పక్షాన వుండింది. సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్ సాధించిన ఈ ఘన విజయం సందర్భంగా రష్యన్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నాము" అని ఆ దేశ ప్రజలు ప్రకటించారు.

ఫాసిజం - సామ్రాజ్యవాదం - సోషలిజం

ఈ మూడు విడదీయరానివి. సామ్రాజ్యవాద దశను వివరిస్తూ లెనిన్ "ఇది పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అత్యున్నత దశ, ఇది సోషలిస్టు విప్లవాల దశ" అని నిర్వచించారు. సోషలిజాన్ని, సోషలిస్టు వ్యవస్థను అంతం చేయాలన్నది ఫాసిస్టు లక్ష్యం. దాని పుట్టుక నుండి ఇది కనబడుతూనే వుంది. 1939-45వరకు ఆరేండ్లపాటు సాగిన రెండో ప్రపంచ యుద్ధంలో నాలుగేండ్లు (22జూన్ 1941 నుండి) ఫాసిస్టు జర్మనీకి, సోషలిస్టు రష్యాకు మధ్యే యుద్ధం సాగింది. రెండు శిబిరాలుగా ఏర్పడి తమ లాభార్జనకు, భూమండలాన్ని పంచుకోవడానికి సాగిన మొదటి ప్రపంచ యుద్ధం (1914-18) ముగిసిన 20 ఏండ్లలోనే సామ్రాజ్య వాదులు తమలో తాము తన్నుకుని మరల ప్రపంచాన్ని భయానకమైన యుద్ధంలోకి లాగారు. అమెరికా, ఇంగ్లండ్ ఫ్రాన్స్‌లు ఒక వైపు, జర్మనీ, ఇటలీ, జపాన్‌లు మరోవైపు. ఆనాటికి జరిగిన మరో ముఖ్యమైన రెండు పరిణామాలు మన దృష్టిలో వుండాలి. 1. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసేనాటికి (1917) తొలి కార్మికరాజ్యం, సోషలిస్టు వ్యవస్థ రష్యాలో ఏర్పడి వున్నాయి. నిజానికి ఈ తొలి కార్మిక రాజ్యం అవతరించగానే తమ దేశం ప్రపంచం యుద్ధం నుండి వైదొలుగుతుందని ప్రకటించడం తోనే యుద్ధం ముగిసింది. ఇక రెండవది ఫాసిజం పుట్టుక, రష్యాలో సోషలిస్టు విప్లవం జయప్రదమై రష్యా అప్రతిహతంగా ముందుకు సాగుతుంటే పెట్టుబడిదారి ప్రపంచం ఆర్థిక సంక్షోభంలోకి దొర్లిపోయింది. ప్రపంచ మానవాళి చూపు సోషలిజం వైపు మళ్లింది. అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఆవిర్భవించాయి. మార్క్సిస్టు సిద్ధాంతం ఔన్నత్యం విస్తరించనారంభించింది. ఈ పురోగమనాన్ని నిలువరించడానికి సామ్రాజ్య వాదం పుట్టించిన సిద్ధాంతమే ఫాసిజం. కమ్యూనిస్టు పార్టీలకు ప్రతిగా అనేక దేశాల్లో ఫాసిస్టు పార్టీలు పుట్టుకొచ్చాయి. ఇటలీలో ముస్సోలినీ, జర్మనీలో హిట్లర్, జపాన్‌లో టోజో, స్పెయిన్‌లో ఫ్రాంకో, పోర్చుగల్ సల్జార్‌ల నాయకత్వాన ఫాసిజం విజృంభించింది. సరిగ్గా ఆ కాలంలోనే (1925) మనదేశంలో ఫాసిస్టు సంస్థ ఆర్ఎస్ఎస్ పుట్టింది. ఫాసిజాన్ని, దాని ప్రమాదాన్ని నాటి ఉదారవాద ప్రజాస్వామ్య వాదులూ, సోషల్ డెమొక్రాట్లు అంటే అనేక బూర్జువా మధ్యేవాద పార్టీలు గుర్తించలేదు. కానీ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సరిగ్గా గుర్తించింది. " ఫాసిజం శ్రామిక జన బాహుళ్యంపై పెట్టుబడి చేసే అతిక్రూరమైన దాడి. ఫాసిజం అది అతినీచమైన జాతిఉన్మాదం. పచ్చి మితవాదానికి పరాకాష్ట. ఫాసిజం అనేది ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం. కార్మికవర్గం, విప్లవోన్ముఖమైన రైతాంగం, మేధావులపై కక్ష తీర్చుకునే ఉగ్రవాద సంస్థ. విదేశస్తులపై విద్వేషం విరజిమ్మే సంస్థ అని "కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, సోవియట్ యూనియన్లు ప్రకటించాయి. ఈ పరిపక్వమైన అవగాహన వల్లనే ఫాసిజం ప్రమాదం నుండి ప్రపంచాన్ని రక్షించింది.

> సరిగ్గా ఆ కాలంలోనే (1925) మనదేశంలో ఫాసిస్టు సంస్థ ఆర్ఎస్ఎస్ పుట్టింది. ఫాసిజాన్ని, దాని ప్రమాదాన్ని నాటి ఉదారవాద ప్రజాస్వామ్యవాదులూ, సోషల్ డెమొక్రాట్లు అంటే అనేక బూర్జువా మధ్యేవాద పార్టీలు గుర్తించలేదు. కానీ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సరిగ్గా గుర్తించింది. " ఫాసిజం శ్రామిక జన బాహుళ్యంపై పెట్టుబడి చేసే అతిక్రూరమైన దాడి. ఫాసిజం అది అతినీచమైన జాతిఉన్మాదం. పచ్చి మితవాదానికి పరాకాష్ట. ఫాసిజం అనేది ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం. కార్మికవర్గం, విప్లవోన్ముఖమైన రైతాంగం, మేధావులపై కక్ష తీర్చుకునే ఉగ్రవాద సంస్థ. విదేశస్తులపై విద్వేషం విరజిమ్మే సంస్థ అని "కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, సోవియట్ యూనియన్లు ప్రకటించాయి.ఈ పరిపక్వమైన అవగాహన వల్లనే ఫాసిజం ప్రమాదం నుండి ప్రపంచాన్ని రక్షించింది.



మరో పక్క ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారితీస్తున్నా సామ్రాజ్యావాద దేశాలు ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటూ కూడా ఫాసిజం, సోషలిజాన్ని నాశనం చేస్తుందన్న విశ్వాసాన్ని ప్రకటిస్తూ వచ్చారు. ఇంగ్లండ్ ప్రధాని చర్చిల్ 1927లో ఓ సభలో మాట్లాడుతూ " నేను ఇటలీ దేశస్తుడనై వుంటే మీతోపాటు ఫాసిస్టుగా కచ్చితంగా వుండేవాడిని." లెనినిజం అనే మృగం ఆకలికి, కోరికలకి వ్యతిరేకంగా మీరు చేస్తున్న పోరాటంలో చివరివరకు మీతో వుండేవాడిని" అని ఫాసిజాన్ని ప్రశంసిం చడం మన గమనంలో వుండాలి. అంతేకాదు, యుద్ధం ప్రారంభమై ఫాసిస్టు హిట్లర్ దేశదేశాల్ని ఆక్రమిస్తూ ముందు కొస్తున్నాడు, కలిసిరండని రష్యన్ కమ్యూనిస్టు ప్రభుత్వం పదేపదే కోరినా అమెరికా, ఇంగ్లండ్‌లు స్పందించకుండా ఉండిపోయాయి. బీరాలు పల్కిన ఫ్రాన్స్ హిట్లర్ పాదాక్రాంతం అయిపోయింది. ఇంగ్లాండ్ ఇక తమదేశం బలికానున్నదని వణికిపోతున్న తరుణంలో హిట్లర్ ఉన్న పళంగా యుద్ధాన్ని రష్యా పైకి మళ్లించాడు. అప్పటికీ మిత్రదేశాలు స్పందించకపోగా సోషలిస్టు రష్యా నాశనం చేయబడితే తమ వర్గ ప్రత్యర్థి అంతం అయిపోతాడని కలలుకన్నారు. అమెరికా నాటి అధినేత (తర్వాత కాలంలో ఆ దేశ అధ్యక్షుడైన) హరీట్రూమన్ " యుద్ధంలో జర్మనీ గెలిచేటట్లు వుంటే రష్యాకు, రష్యా గెలిచేటట్లుంటే జర్మనీని బలపర్చుదాం. ముందు వాళ్లలో వాళ్లని కొట్టుకుని ఎంత మందిని చంపుకుంటారో చంపుకోనీ" అనడం బట్టి వారి అసలు ఉద్దేశం అర్థమవుతుంది.

ఏమైనా రష్యానే గెలిచింది

సామ్రాజ్యవాదులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, సోషలిస్టు రష్యా ఒంటిచేతి మీద ఫాసిస్టు జర్మనీని మట్టి కరిపించింది. రెండు కోట్ల మంది రష్యన్‌లు ఈ యుద్ధంలో సోషలిస్టు వ్యవస్థను కాపాడుకోవడానికి, ఫాసిజం నుండి ప్రపంచ మానవాళిని రక్షించడానికి ప్రాణతర్పణ చేసారు. అసమాన్యమైన యుద్ధ వ్యూహంతో, ప్రజాబలంతో, శక్తివంతమైన సోషలిస్టు సిద్ధాంత పటిమతో రష్యా, దాని అధినేత కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వాన జర్మనీ సైన్యాన్ని ఫాసిస్టు శక్తుల్ని మట్టి కరిపించగలిగారు. ఇక యుద్ధంలో రష్యా విజయం తథ్యమని తేలిపోవడంతో అమెరికా, ఇంగ్లండ్‌లు మల్లగుల్లాలు పడ్డాయి. 1945 ఏప్రిల్ 1న చర్చిల్ " రష్యాగెలిస్తే ప్రజల మనస్సులో రష్యా స్థానం బలంగా పెరుగుతుంది. ఇది మనకు నష్టం కదా! అందువలన ఇక మనం రంగంలోకి దిగాలి. ఇక లోపాయికారిగా జర్మనీ సైన్యం రష్యాను చుట్టముట్టడాన్ని చూసీచూడకుండా వదిలేయ కూడదు." అని సందేశం పంపాడు.

ఈ చరిత్ర ఏం చెబుతోంది!!

ఫాసిజం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలోనైనా దాన్ని అంతిమంగా ఓడించగలిగేది సోషలిస్టు శక్తులే. ఫాసిజం అనేది అనుకోని ఓ చారిత్రక ఘటన కాదు. పెట్టుబడి వ్యవస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుపోయే సందర్భంలో ఆ వర్గ పాలనే సంక్షోభంలోకి దిగిపోయేటప్పుడు వచ్చే రాజకీయ విధానం. ఈ క్రమంలో ఉదారవాద ప్రజాస్వామ్యం క్రమంగా బలహీనపడుతూ ఓగుణాత్మకమైన పరిణామంగా ఫాసిజం తెరపైకి వస్తుంది అంటారు ఫాస్టర్.

> ఉదారవాద ప్రజాస్వామ్యం క్రమంగా బలహీనపడుతూ ఓగుణాత్మకమైన పరిణామంగా ఫాసిజం తెరపైకి వస్తుంది అంటారు ఫాస్టర్. వలసకార్మికుల పైన (కాందిశీకుల పైన) మహిళలు, పర్యావరణ వాదులు, ట్రాన్స్‌జండర్‌ల పైన వారి హక్కుల పైన కార్మిక/ కర్షక ఉద్యమాల పైన విషం కక్కుతూ, భౌతిక దాడులు చేస్తూ ప్రారంభమైన ఫాసిజం జాతి ఉన్మాదాన్ని రెచ్చగొట్టి అందలం ఎక్కుతుంది. ప్రముఖ కమ్యూనిస్టు సిద్ధాంతకారుడు రజనీపామిదత్ తన గ్రంథం "ఫాసిజం- సాంఘిక విప్లవం"లో "బూర్జువా ప్రజాస్వామ్యంపై ఆధారపడి ఫాసిజాన్ని ఓడించలేము. కార్మిక వర్గం పీడిత వర్గాలను కలుపుకుని చేసే పోరాటాల ద్వారానే ఫాసిజాన్ని తుదముట్టించగలం" అన్న మాటలు గుర్తుంచుకుందాం.

వలసకార్మికుల పైన (కాందిశీకుల పైన) మహిళలు, పర్యావరణ వాదులు, ట్రాన్స్‌జండర్‌ల పైన వారి హక్కుల పైన కార్మిక/కర్షక ఉద్యమాల పైన విషం కక్కుతూ, భౌతిక దాడులు చేస్తూ ప్రారంభమైన ఫాసిజం జాతి ఉన్మాదాన్ని రెచ్చగొట్టి అందలం ఎక్కుతుంది. ప్రముఖ కమ్యూనిస్టు సిద్ధాంతకారుడు రజనీపామిదత్ తన గ్రంథం "ఫాసిజం- సాంఘిక విప్లవం"లో "బూర్జువా ప్రజాస్వామ్యంపై ఆధారపడి ఫాసిజాన్ని ఓడించలేము. కార్మిక వర్గం పీడిత వర్గాలను కలుపుకుని చేసే పోరాటాల ద్వారానే ఫాసిజాన్ని తుదముట్టించగలం" అన్న మాటలు గుర్తుంచుకుందాం. ■

మేడిగడ్డ వదిలేస్తే ఏమవుతుంది?



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

ప్రాణహిత-చెవేళ్ల పథకాన్ని రీ-డిజైన్ చేసి 02మే2016 జూన్ 19న కాళేశ్వరం పేరుతో సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో 13 జిల్లాలు, 7 లింక్‌లు, 56 ప్యాకేజీలు, 3 బ్యారేజీలు, 14 జలశయాలు, 31 లిఫ్టులు, 1832 కి.మీ కాల్వలతో పునర్ నిర్మాణం చేపట్టారు. 3 బ్యారేజీలలో గోదావరి నదిపై ఎల్లంపెల్లికి 108 కి.మీ దిగువన, ప్రాణిహిత నది గోదావరిలో కలిసిన తరువాత మేడిగడ్డ వద్ద 16.17 టిఎంసీలతో బ్యారేజీ నిర్మాణం చేపట్టారు. దానికి ఎగువన 46 కి.మీ దూరంలో అన్నారం బ్యారేజ్ 10.87 టిఎంసీలతోనూ, అన్నారం బ్యారేజ్‌కి ఎగువన 31.5 కి.మీ దూరంలో సుందిల్ల ప్రాజెక్టు 8.56 టిఎంసీలతో చేపట్టారు. సుందిల్ల నుండి 31 కి.మీ దూరంలో ఉన్న ఎల్లంపెల్లి ప్రాజెక్టులోకి పంపిణీ చేయాలి. 195 టిఎంసీలకు మేడిగడ్డ నుండి గోదావరి ఎగువకు అనగా అన్నారం, సుందిల్ల, ఎల్లంపెల్లి ప్రాజెక్టుకు లిఫ్ట్ చేయాలి. ఇదిగాక 20 టిఎంసీలు గోదావరిలో లభ్యత ఉంటుంది. 25 టిఎంసీల భూగర్భ జలాలతో కలిపి 240 టిఎంసీల లభ్యత ఉంటుందని ప్రాజెక్టు సర్వే చేసిన ఢిల్లీ ప్రభుత్వ సంస్థ వ్యాప్‌కోస్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ప్రకారం మేడిగడ్డ బ్యారేజ్, పంపుహౌజ్, అన్నారం బ్యారేజ్, పంపుహౌజ్, సుందిల్ల బ్యారేజ్ పంపుహౌజ్ నిర్మాణం చేపట్టారు. మార్చి 2022 నాటికి 3 బ్యారేజీలకు, 3 పంపుహౌజ్‌లకు కలిపి రూ.17,941.75 కోట్లు వ్యయం చేశారు. ఈ మూడు బ్యారేజీలకు 2,623.68 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం.

ఏడాదిలో 90 రోజులు ఈ లిఫ్టులు పని చేస్తాయి. మేడిగడ్డ నీటిని 17 పంపులతో కన్నెపెల్లి పంపుహౌజ్ నుండి అన్నారానికి లిఫ్ట చేయాలి. విద్యుత్ చార్జీ యూనిట్ రూ.6.30 చొప్పున నిర్ణయించారు. రోజుకు 203.02 మిలియన్ యూనిట్లు అవసరం కాగా, విద్యుత్ చార్జీలకు ఏటా రూ.10,374.56 కోట్లు కావాలి. నిర్వహణ వ్యయం రూ.10,647.26 కోట్లు అవసరమని కాగ్ నివేదిక వెల్లడించింది. ఈ ప్రాజెక్టును ఎల్లంపెల్లి నుండి మల్లన్నసాగర్ ద్వారా కొండపోచమ్మ వైపు ఒక లైను, మల్లన్న సాగర్ నుంచి చిట్యాల (గంధమల్ల, బస్వాపురం రిజర్వాయర్‌లు) వరకు ఒక లైను ద్వారా 14 జలాశయాలను నిర్మించాలి.

కాగ్ నివేదిక ఏం చెప్పింది?

ఈ ప్రాజెక్టు ద్వారా 169 టిఎంసీలు సాగుకు, 16 టిఎంసీలు పారిశ్రామిక అవసరాలకు, 30 టిఎంసీలు హైదరాబాద్ పట్టణానికి, 10 టిఎంసీలు దారి పొడువున ఉన్న గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలి. మార్చి 2022 నాటికి రూ.86,788.06 కోట్లు వ్యయం చేశారు. ఇందులో రూ.55,807.86 కోట్లు వివిధ సంస్థల ద్వారా అప్పులు తెచ్చారు. ఈ అప్పులకు 7.8 శాతం నుండి 10.9 శాతం వడ్డీ చెల్లించాలి. 2035-36 నాటికి అసలు రూ.87,369.89 కోట్లు, రూ.54,174.70 కోట్లు వడ్డీకింద మొత్తం రూ.1,41,544.59 కోట్లు 14 ఏండ్లలో చెల్లించాలి. ఈ మొత్తం నిర్వహణ వ్యయం లెక్కవేసినప్పుడు ఎకరానికి ఒక పంటకు రూ.40వేల ఖర్చు అవుతుంది. ప్రభుత్వం మొదటి 3 బ్యారేజీలకు పెట్టిన పెట్టుబడిలో 70 శాతం రుణాలు తెచ్చి పెట్టారు. అందువల్ల ఏటా రైతులపై ప్రభుత్వం చెల్లించాల్సిన రుణాలకు అదనపు భారాలు వేయాల్సి వస్తున్నది. ఇంత భారాన్ని తెలంగాణ ప్రజలు, రైతులు భరించగలరా? ఇంత వ్యయం చేసి



> ఈ లోపాలపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ శాఖతో విచారణ చేపట్టింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో జూడీషియల్ విచారణకు కమిషన్ వేసింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ డ్యాం సెఫ్టీ ఆథారిటీ ద్వారా విచారణ జరిపించింది. పై మూడు కమిషన్లు జరిపిన విచారణలో మేడిగడ్డ నుండి సుందిల్ల వరకు గల ఎత్తిపోతల పథకాలు పనికి రావని నిర్ధారణకు వచ్చాయి. కానీ, జస్టిస్ చంద్రఘోష్ ఏప్రిల్ 28న "మేడిగడ్డను అట్లా వదిలేస్తే ఎట్లా ? అని" ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. ఇంత డబ్బు వ్యయం చేసి చేసిన నిర్మాణాన్ని వదిలివేస్తే జరిగే నష్టానికి బాధ్యులెవరు? అన్న ఆలోచనతో జస్టిస్ ఆ ప్రకటన చేసి ఉండవచ్చు. కానీ ప్రాజెక్టు జీవిత పర్యంతం ప్రతియేట ఎకరాకు రూ.40వేలు వ్యయం చేయడం ప్రభుత్వానికి సాధ్యమవుతుందా అన్న విషయాన్ని ఆలోచించలేదు. పైగా గోదావరి నది ఇసుక తిన్నెలపై నిర్మాణం చేసిన బ్యారేజీల జీవిత కాలం ఎంత కాలం ఉంటుంది. శాస్త్రీయంగా విచారించాల్సిన అవసరం ఉంటుంది.

నిర్మాణం చేసినప్పటికీ మేడిగడ్డ బ్యారేజీలో 7వ బ్లాకులోని 18, 19, 20, 21 పియర్స్ 4 ఫీట్ల లోతుకు కుంగిపోయాయి. అంతేగాక అన్నారం బ్యారేజీకి బుంగ పడి నీరు దిగువకు వస్తున్నది. అన్నారం బ్యారేజీ ముందుగల నిర్మాణాలు బుంగ ద్వారా దిగువకు కొట్టుకు వచ్చాయి. సుందిల్ల బ్యారేజీ కూడా నిర్మాణ లోపాలు ఉన్నట్లు గుర్తించారు.

ఈ లోపాలపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ శాఖతో విచారణ చేపట్టింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో జూడీషియల్ విచారణకు కమిషన్ వేసింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ డ్యాం సెఫ్టీ ఆథారిటీ ద్వారా విచారణ జరిపించింది. పై మూడు కమిషన్లు జరిపిన విచారణలో మేడిగడ్డ నుండి సుందిల్ల వరకు గల ఎత్తిపోతల పథకాలు పనికి రావని నిర్ధారణకు వచ్చాయి. కానీ, జస్టిస్ చంద్రఘోష్ ఏప్రిల్ 28న "మేడిగడ్డను అట్లా వదిలేస్తే ఎట్లా ? అని" ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. ఇంత డబ్బు వ్యయం చేసి చేసిన నిర్మాణాన్ని వదిలివేస్తే జరిగే నష్టానికి బాధ్యులెవరు? అన్న ఆలోచనతో జస్టిస్ ఆ ప్రకటన చేసి ఉండవచ్చు. కానీ ప్రాజెక్టు జీవిత పర్యంతం ప్రతియేట ఎకరాకు రూ.40వేలు వ్యయం చేయడం ప్రభుత్వానికి సాధ్యమవుతుందా అన్న విషయాన్ని ఆలోచించ లేదు. పైగా గోదావరి నది ఇసుక తిన్నెలపై నిర్మాణం చేసిన బ్యారేజీల జీవిత కాలం ఎంత కాలం ఉంటుంది. శాస్త్రీయంగా విచారించాల్సిన అవసరం ఉంటుంది.

మేడిగడ్డకు ప్రత్యామ్నాయం ఉందా?

2008లో నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత నుండి కాళేశ్వరం వరకు గల 116 కి.మీ కాలువ ద్వారా 165.38 టిఎంసీల నీటిని లిఫ్టు చేయాలని పథకం రూపొందించి 2014 నాటికి రూ.8వేల కోట్లు వ్యయం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 అడుగుల ఎత్తుతో బ్యారేజీ నిర్మించాలని మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. కానీ వెంటనే ప్రారంభించకపోవడం వల్ల మహారాష్ట్రలో ప్రభుత్వం మారడం, తుమ్మిడిహెట్టి వల్ల ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి ప్రాజెక్టుకు అనుమతించకపోవడం జరిగింది. కానీ, 148 అడుగుల ఎత్తు నిర్మాణం చేపట్టడానికి అంగీకారం తెలిపారు. 148 మీటర్ల ఎత్తులో మహారాష్ట్రలో 3,990 ఎకరాలు తెలంగాణలో 434 ఎకరాలు ముంపునకు గురవుతాయి. అందుకు పరిహారం చెల్లించాలి. 116 కి.మీ కాలువ (తుమ్మిడి హెట్టి - ఎల్లంపెల్లి)లో మైలారం వద్ద లిఫ్టు ఏర్పాటు చేయాలి. దానికి 332.64 మిలియన్ యూనిట్లు మాత్రమే కావాలి. యూనిట్ చార్జి రూ.6.30లు అయినప్పటికీ ఏటా వ్యయం 212.89 కోట్లు ఖర్చు అవుతుంది. 1 టిఎంసీకి రూ.1.33 కోట్లు వ్యయం చేయాలి. మేడిగడ్డ లిఫ్టు ద్వారా 1 టిఎంసీకి రూ.8.61 కోట్లు వ్యయం చేయాలి. మొత్తం తుమ్మిడిహెట్టి నుండి ఎల్లంపెల్లి వరకు గల కాలువ, తుమ్మిడి హెట్టి బ్యారేజీ కలిపి 8,603 కోట్లు మాత్రమే వ్యయం జరుగుతాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ తూర్పు ప్రాంతంలోని 1.56 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించవచ్చు. అంతేగాక ఎల్లంపెల్లి నుండి శామీర్‌పేట వరకు (శామీర్‌పేట నుండి చెవేళ్ల వరకు గల డిజైన్‌నే ప్రస్తుత డిజైన్‌గా మార్చారు. ఎల్లంపెల్లిని మినహాయించి శామీర్‌పేటతో ముగింపు చేశారు. తుమ్మిడిహెట్టి నుండి ఎల్లంపెల్లి వరకు అతి తక్కువ నిల్వతో 165 టిఎంసీల నీటిని వినియోగించవచ్చు. ఎల్లంపెల్లి తరువాత గల మిడ్ మానేర్ మినహా మిగిలిన అనంతరగిరి, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ, బస్వాపురం రిజర్వాయర్‌లను 1 నుండి 3 టిఎంసీల వరకు నీటి నిల్వకు గత కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ రూపొందించింది. ఆ డిజైన్‌ను మార్చి 50 టిఎంసీలతో మల్లన్న సాగర్ చేపట్టారు. 20 గ్రామాలను నిర్వాసితులు చేసి నిర్మించిన మల్లన్న సాగర్ దిగువన భూమి నిలువుగా చీలి ఉన్నదని ఎప్పుడైనా భూకంపాలు వచ్చే అవకాశం ఉన్నదని భూగర్భ శాఖ నివేదికలు చెప్తున్నాయి. ఇంత భారీ ప్రాజెక్టు నిర్మాణం చేసినప్పుడు అన్ని శాఖల సర్వేలను గమనంలోకి తీసుకోవాలి. గత ప్రభుత్వం డిజైన్ ప్రకారం నిర్మాణం చేసినచో ప్రభుత్వం పైనేగాక సాగు నిర్వహణ వ్యయం చాలా వరకు తగ్గుతుంది.

ఏం చేయాలి?

ప్రస్తుత మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలను వినియోగించడం వల్ల కలిగే భారాల కన్న తుమ్మిడి హెట్టి నుండి కర్జెల్లి, సురగపెల్లి, మైలారం ద్వారా ఎల్లంపెల్లికి నీటిని తేవడం తక్కువ వ్యయంతో కూడుకున్నది. ఏటా నిర్వహణ వ్యయం కూడ చాల తక్కువ. అంతేగానీ, నిర్మాణం జరిగిన ప్రాజెక్టులను వదిలివేయడం, కొంత భారమైన ప్రాజెక్టు జీవిత పర్యంతం ఆ భారాన్ని మోయడం సాధ్యం కాదు. 2015లోనే అనంతరాములు, మరి నలుగురు ఇంజనీర్లు రీ-డిజైన్‌ను వ్యతిరేకిస్తూ నోటు ఇచ్చారు. అంతేగాక కేంద్ర ఇరిగేషన్ శాఖ సలహాదారు ఎదిరే శ్రీరాం కూడా తుమ్మిడి హెట్టి వద్ద 160 టిఎంసీల నికర జలాల లభ్యత ఉన్నట్లు నివేదిక ఇచ్చారు.

ఇవన్ని శాస్త్రీ యంగా పరిశీలించ కుండా టీ(బీ)ఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు ను ప్రారంభించి నిధుల దుర్వినియోగానికి పాల్పడిం ది. ఇప్పటికైన తుమ్మిడిహెట్టి నుండి ఎల్లంపెల్లికి గల పాత డిజైన్‌లోని ఐదవ ప్యాకేజీని అనగా 71 కి.మీ నుండి 116వ కి.మీ వద్ద గల ఎల్లంపెల్లికి నిర్మాణం పూర్తి చేయాలి. అలాగే తుమ్మిడి హెట్టి వద్ద 150 అడుగుల ఎత్తుతో బ్యారేజీ నిర్మించాలి. ఈ పనులు పూర్తి చేయడానికి ప్రస్తుతం చేయ తలపెట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల రిపేర్లకన్న తక్కువ వ్యయమవుతుంది. ఇంజనీర్ల నివేదికలను పరిశీలించి తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును చేపట్టడం లాభదాయకంగా ఉంటుంది. ■

మతోన్మాదుల్ని ఓడించండి

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎర్రా శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఖమ్మం

అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న మతోన్మాద శక్తులని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎర్రా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలోని 29, 30 డివిజన్‌లలో మతోన్మాదుల్ని ఈ ఎన్నికలలో ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులని గెలిపించాలని అందులో భాగంగా సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరుస్తున్న ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ డివిజన్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులందరినీ గెలిపించి భారతదేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్, సిపిఎం ఖమ్మం 3 టౌన్ నాయకులు రంగు హనుమంతా చారి, సారంగి పాపారావు, సిపిఎం సీనియర్ శాఖ కార్యదర్శి పెద్దోజు ఉపేంద్ర చారి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎర్ర నగేష్, సిఐటియు నాయకులు హెచ్ వెంకటేశ్వర్లు, నూకల నాగేశ్వరరావు, పంది స్వామి, మాగి భద్రయ్య, రామకృష్ణ, హెచ్.పేరయ్య, మహిళా సంఘం నాయకురాలు రంగు పుష్పావతి, భూక్య సుభద్ర, ఊడుగల పద్మ, వనమాల కృష్ణ, ఊడుగల రవీందర్, చామంతి రాము, రాంబాబు, లోకేష్, కాంపాటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయవాది సూర్యదేవర బాలకృష్ణకు సన్మానం

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం గండగలపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులైన హైకోర్టు న్యాయవాది సూర్యదేవర బాలకృష్ణను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఘనంగా సన్మానించారు. గత రెండు దశాబ్దాలుగా హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న సూర్యదేవర బాలకృష్ణను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా నియమించారు. లీగల్ వైస్ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ స్వగ్రామం గండగలపాడు గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బాలకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్న బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సేవలందించారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాంపూడి రోశయ్య, శీలం వెంకట నర్సిరెడ్డి, నాగ సీతారాములు, పట్టణ అధ్యక్షులు సీతారాములు, పొదిలి హరినాథ్, మట్టూరి కృష్ణారావు, జానీ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు మృతి

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం పూసలపాడు గ్రామంలో సిపిఐ(ఎం) సానుభూతిపరురాలు ఇండ్లూరి వెంకటరత్నం అనారోగ్యంతో మృతి చెందారు. వీరి భర్త ఇండ్లూరి సుబ్బయ్య స్వాతంత్ర్య సమరయోధులు. వీరికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు నాటి నుండి నేటి వరకు సిపిఎం కుటుంబంగానే ఉన్నారు. వీరి కుమారులలో ఒకరైన ఇండ్లూరి రాధా పూసలపాడు సిపిఎం శాఖ మొట్ట మొదటి కార్యదర్శిగా పని చేశారు. ఇప్పుడు పార్టీ శాఖలో సభ్యుడిగా ఉన్నారు. మరణ సమాచారం తెలియగానే సిపిఐ(ఎం) వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు గాలి అరుణ, ద్రోణాదుల నాగేశ్వరరావు, సిరిపురం శాఖ కార్యదర్శి నల్లమల కోటేశ్వరావులు ఇండ్లూరి వెంకటరత్నం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వీరితోపాటు రైతు సంఘం నాయకులు వై.రామకృష్ణ, పార్టీ నాయకులు చింతనిప్పు రామచంద్రరావు, గాలి సాంబశివయ్య, పూసలపాడు సహకార సంఘం చైర్మన్ గాలి శ్రీనివాసరావు, సిరిపురం, పూసలపాడు వివిధ రాజకీయ పార్టీ నాయకులు కడియాల సతీష్, పూర్ణయ్య, గాలి రాజారావు, సిరిపురం మాజీ సర్పంచులు మచ్చా నరసింహారావు, మట్టూరి నాగేశ్వరరావు, పరుచూరి రామారావు, నంబూరి ప్రసాదరావు, గుంటుపల్లి రమేష్, ముఖేష్, చర్చి ఫాదర్ గరిడేపల్లి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, నివాళులు అర్పించారు.

రఘురాంరెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ

ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కందిమల్ల తిరుపతి, కోడె నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి మాదారపు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సింగు వేణు, సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ నాయకులు యడ్లపల్లి నరసింహారావు, మాదారపు సత్యనారాయణ, అబ్బూరి ప్రసాద్, పెంట్యాల నాగేశ్వరరావు, మన్నెం వెంకటేశ్వర్లు, లంకెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కామేపల్లి

తాళ్లగూడెం గ్రామంలో సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం పార్టీ బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, తాళ్ల గూడెం మాజీ సర్పంచ్ లకావత్ సునీత, మాజీ పాలవర్గ సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు పుచ్చకాయల అప్పారావు కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల ప్రభాకర్ బొంగాని అనంత రాములు తుపాకుల రమేష్ నల్లమోతు వెంకటేశ్వర్లు, బాల బోయిన పెద్ద బిచ్చం, బాలబోయిన వేలాద్రి, సింగం వెంకన్న పుచ్చకాయల గోపాలరావు, కంపసాటి కృష్ణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సామేలుకు నివాళి

నవ తెలంగాణ - బోనకల్

కలకోట గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి ఎంగల ఆనందరావు, టిఆర్ఎస్ నాయకుడు యంగల కనకయ్య తండ్రి యంగల సామేలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కలకోటలోనే ఆనందరావు, కనకయ్య స్వగృహంలోని సామేలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానే వాళ్ళ అర్పించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చావా హనుమంతరావు, ఇటికాల శ్రీనివాసరావు ఆనంద్ రావు, కనకయ్య పాల్గొన్నారు.



మోడీది అరాచక పాలన

- బీజేపీకి ఓటేస్తే మన పిల్లలకు భవిష్యత్తు ఉండదు
- ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి
- ఆర్ఆర్ఆర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-ఖమ్మం

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న మోదీ అరాచక పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి విమర్శించారు. బుధవారం నగరంలోని శ్రీశ్రీ హోటల్‌లో ఏఎస్ఆర్ వృక్షం ఇన్రా డెవలపర్స్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, రేణుకాచౌదరి మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ వస్తే.. హిందువుల తాళిబొట్లు తీసి ముస్లింలకు ఇస్తారని దిగజారిన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేవలం మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే.. పరిపాలన దిక్సూచిగా నిలిచే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బీజేపీ చేస్తోందని, సామాన్యుడు బతకలేని దుస్థితిని తీసుకురాబోతోందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని, ఇక్కడ మన రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసేలా విస్తృత ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొడ్డ నగేష్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, వడ్డే బోయిన నరసింహారావు, ఏఎస్ఆర్ వృక్షం ఇన్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, నాయకులు ఎండీ.ముస్తఫా పాల్గొన్నారు.

రఘురామిరెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు

సీపీఐ(ఎం), సీపీఐ బలపరిచిన ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం కల్లూరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పసుమర్తి చంద్రావు, అంకిరెడ్డి సత్య నారాయణరెడ్డి, పెద్దబోయిన శ్రీనివాస్ రావు, తురావలి యాకుబ్ అలీ నోటి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతానికి గుర్రై గేదె మృతి

నవతెలంగాణ-బోనకల్

కలకోట గ్రామానికి చెందిన పెరుమాలపల్లి బాబు గేదెను మేత కోసం బుధవారం పొలం వద్దకు తోలుకెళ్లాడు. అయితే పొలంలో 11కెవి విద్యుత్ వైర్‌కి తగిలి పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే గేదె మృతి చెందిందని, తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరాడు.

రైతులకు ఎలాంటి కష్టమూ రానివ్వం

- జిల్లా భూములను గోదావరి జలాలతో తడుపుతాం
- రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ..కిసాన్ కాంగ్రెస్ సమ్మేళనంలో మంత్రి తుమ్మల
- ప్రజా సేవ చేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వండి
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం



రాష్ట్రంలోని రైతులెవరికీ కష్టం రానివ్వబోమని, అందుకు తగ్గట్టుగా కాంగ్రెస్ పాలన ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందరోజుల పాలనలో ఎంతో చేశామని, ఎన్నికల అనంతరం అభివృద్ధిని నిర్విరామంగా కొనసాగిస్తామని అన్నారు. రైతు దిగాలుగా ఉండకూడదని బీమా సదుపాయం కల్పించామని, తడిసిన ధాన్యాన్ని కొని అండగా నిలుస్తామని చెప్పారు. బడ్జెట్ సమావేశాల తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చి..అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందజేస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా లోపాలు జరగకుండా పర్యవేక్షిస్తామని తెలిపారు. పామాయిల్ పంటను ప్రోత్సహించి.. అధిక లాభాలు పొందేలా చూస్తామన్నారు. వైరా, లంకా సాగర్ ప్రాజెక్టులను గోదావరి జలాలతో నింపుదామని, జిల్లా సాగుభూములు అన్నింటిని తడుపుతామని అన్నారు. సమయం తక్కువగా ఉంది మిత్రులారా.. అంతా గ్రామ గ్రామాన ముమ్మర ప్రచారం చేసి, రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘురాంరెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ కోసమే వచ్చానని, జిల్లా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఎంపీగా పోటీ చేస్తున్నానని, అందరూ ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, రాజ్యసభ సభ్యురాలి పర్యవేక్షణలో పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్న విత్తనం మహావృక్షమైంది..

- వందలాదిమంది చిన్నారులకు సంకల్ప నీడనిస్తోంది
- ఈ సేవలు మరింత విస్తృతం కావాలి
- ప్రభుత్వ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ కిరణ్, ఆర్టీసీ వైద్యాధికారి ఎ.వి.గిరిసింహారావు
- సంకల్ప ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం



నవతెలంగాణ-ఖమ్మం

పదిహేనేళ్ల క్రితం నలుగురు ఐదుగురు చిన్నారుల కోసం సేవా కార్యక్రమాలు ప్రారంభించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వేసిన చిన్న విత్తనం నేడు మహావృక్షమైందని ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ రుడావత్ కిరణ్, ఆర్టీసీ సీనియర్ వైద్యాధికారి ఎ.వి.గిరిసింహారావు అన్నారు. బుధవారం ఖమ్మంలోని గుప్త కోణార్క్ హోటల్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మంజిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో తలసేమియాతో బాధపడుతున్న వందలాదిమంది చిన్నారులకు వైద్యసేవలు అందించడం గొప్ప విషయమన్నారు. వైద్యుల సహకారం, సంస్థ బాధ్యుల చేయూతతో తలసేమియా చిన్నారులు నిశ్చింతగా జీవిస్తున్నారని అన్నారు. డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ తలసేమియాపై విస్తృత ప్రచారం చేయాలని, వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సంకల్ప సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఐఎంఏ తరుపున చిన్నారులకు సేవా కార్యక్రమాలకు నిర్వహిస్తామని, చిన్నారులకు, సంస్థకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. సంస్థ బాధ్యులు పి.అనిత మాట్లాడుతూ సంకల్ప ఆధ్వర్యంలో 250 మంది పిల్లలకు ఉచిత మెడిసిన్, రక్తం అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 11 మంది చిన్నారులకు బోన్‌మ్యారో చికిత్స చేయించామని, ఎనిమిది మంది చిన్నారులకు తలసేమియా ఫ్రీ అయ్యారని తెలిపారు. అంతకు ముందు తలసేమియా వ్యాధితో మరణించిన చిన్నారులకు నివాళులు అర్పించారు. తలసేమియా ప్రపంచ దినోత్సవ వేడుకల్లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. మ్యాజిక్‌షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల్లో గెలిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు డి.నారాయణమూర్తి, డాక్టర్ సాయి భార్గవ్, డాక్టర్ లక్ష్మీదీప, లలిత, రజిత, పి.పావని, అనురాధ, పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరీటి, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



పువ్వాడ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- ఖమ్మం

బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఖమ్మం నగరం 23వ డివిజన్ ముస్తఫా నగర్‌లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి కరపత్రం ఇస్తూ..బ్యాలెట్ నమూనాను చూపుతూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరితమైన హామీలు అమలు చేయకపోవడం పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మేడలు వంచి అమలు చేయాలంటే కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మక్బూల్, కర్నాటి కృష్ణ, ఇలియాస్, సలీం, జామల్, లాలా, రఘూన్సీ, శ్రీను, తోహేర, కరిముల్లా, మునాఫ్, అజ్జు, శ్రావణిపాల్గొన్నారు.



అయ్యప్పస్వామి దేవాయలంలో 'నామ' పూజలు

నవతెలంగాణ-ఖమ్మం

బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఉదయం ఖమ్మం నగరంలోని అయ్యప్ప స్వామి టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో నామకి స్వాగతం పలికి, పూజా కార్యక్రమాలు నిర్వహించి, నామని ఆశీర్వదించి, దీవించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ చిల్లంచర్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాయపూడి వెంకట రమణ (వెంకట్ బీ), కోశాధికారి పసుమర్తి రంగారావు, ఉపాధ్యక్షులు మేళ్ళచెర్వు వెంకటేశ్వరరావు, అర్వపల్లి అశోక్ కుమార్, కటకం రఘు, పార్టీ రఘునాధపాలెం మండల అధ్యక్షుడు వీరూనాయక్, నామ సీతయ్య, మోరంపూడి ప్రసాద్, జి.వీరభద్రం, చీకటి రాంబాబు, ఆలయ పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు వినూత్న ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని బురహాన్‌పురంలో కాలినడకన ఎన్నికల ప్రచారం చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తనకు ఎదురుగా కనిపించిన ఇస్త్రీ షాపును సందర్శించారు. షాపు యజమాని రాచకొండ వెంకన్నను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న కరెంట్ కష్టాలు, కోతల గురించి వాపోయారు. ఎంపీ వద్దిరాజు కొద్దిసేపు బట్టలు ఇస్త్రీ చేసి కేసీఆర్ నాయకత్వానికి సంపూర్ణ మద్దతునివ్వాలని కోరగా వెంకన్న సానుకూలంగా స్పందిస్తూ...కారు గుర్తుకే ఓటేస్తానని, తన కుటుంబ సభ్యుల ఓట్లు కూడా కారుకే వేయిస్తానని మాటిచ్చారు.

బారుగూడెం యువకుడికి గుండె మార్పిడి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



గుండెజబ్బుతో బాధపడుతున్న మండల పరిధిలోని బారుగూడెం గ్రామానికి చెందిన కాలంగి భాస్కర్‌కు హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రి వైద్యులు ఇటీవల శస్త్రచికిత్స చేసి గుండెమార్పిడి చేశారు. భాస్కర్(40) దివ్యాంగుడు, శారీరక శ్రమ చేయలేక టైలరింగ్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భాస్కర్‌కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. సుమారు మూడేళ్లుగా భాస్కర్ గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. ఇటీవల కాలంలో గుండె జబ్బు ఎక్కువైంది. గుండెకు ఉన్న నాలుగు వాల్వులలో మూడు మూసుకుపోయి, గుండె కిందకు జారింది. అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారు. భాస్కర్ గుండె పనితీరులో కూడా మార్పు రావడంతో చివరకు గుండె మార్పిడి చేయాలని వైద్యులు సూచించారు. ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆ వైద్యుని సూచనమేరకు హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు.కామినేని వైద్యులకు బ్రెయిన్ డెడ్ అయిన ఓ వ్యక్తి గుండెను మార్చేందుకు అ వ్యక్తి కుటుంబ సభ్యులు అంగీకరించడంతో వెంటనే ఆసుపత్రి వైద్యులు భాస్కర్‌కు ఇటీవల సమాచారం అందజేశారు. భాస్కర్‌కు అన్ని వైద్య పరీక్షలు చేసి ఎనిమిదిమంది వైద్యుల బృందం దాదాపుగా ఎనిమిది గంటలు శ్రమించి భాస్కం కు గుండెమార్పిడి చేశారు. భాస్కర్‌కు గుండెమార్పిడి చికిత్స జరిగి దాదాపుగా 13 రోజులు అవుతుంది. ప్రస్తుతం భాస్కర్ ఆరోగ్యంగానే ఉన్నాడు. భాస్కర్‌కు బుధవారం డిశ్చార్జ్ చేశారు. అయితే ఆసుపత్రి పరిసరాలకు సమీపంలోనే ఉండాలని ప్రతి రెండు రోజులకోసారి భాస్కర్‌ను పరీక్షించాలని వైద్యులు సూచించారు. భాస్కర్ వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి సమీపంలోని ఉన్నారు. గుండెమార్పిడి చేసిన వైద్యులే తమకు దేవుళ్లని వారి వల్లనే భాస్కర్ జీవించి ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గుండె వితరణ చేసిన వ్యక్తి వివరాలు మాత్రం వైద్యులు భాస్కర్ కుటుంబ సభ్యులకు తెలపలేదు.

అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

- తప్పు జరిగిపోయిందనే భావనలో ప్రజలున్నారు
- బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు
- మార్పు మొదలైంది: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియాలి: సండ్ర
- పట్టణం, రూరల్ మండలంలో నామ విస్తృత పర్యటన

నవతెలంగాణ-సత్తుపల్లి



అబద్దపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చిందని, అది తెలుసుకున్న ప్రజలు తప్పు జరిగిపోయిందనే భావనలో ఉన్నారని ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులతో రూరల్ మండలంలోని రామానగరం, సిద్దారం, కొత్తూరు, రేజర్ల గ్రామాల్లో నామ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణ, రూరల్ మండల నాయకులతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చీరాగానే ముందుగా బీసీలను అణగదొక్కే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం డీసీసీబీ చైర్మెన్ కూరాకుల నాగభూషణంపై అవిశ్వాసం పెట్టి పదవిని లాగేసుకున్నారని విమర్శించారు. మరికొందరిపై కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పోలింగ్‌కు ఇంకా ఎంతో సమయం లేదన్నారు. నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పాలన తీరును అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై అప్పుడే వ్యతిరేకత మొదలైందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కేసీఆర్‌ను విస్మరించామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. కారుగుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు. కచ్చితంగా ఇంకా మూడు రోజులు మాత్రమే ప్రచార సమయం ఉందని, ఈ మూడు రోజులు రేయింబవళ్లు కష్టపడి నామ గెలుపు కోసం కృషి చేయాలని వద్దిరాజు గులాబీ శ్రేణులను కోరారు.

మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఈ ఆరు నెలల కాలంలోనే పాలనలో పూర్తిగా వైఫల్యం చెందిందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును, వైఫల్యాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని సండ్ర బీఆర్ఎస్ శ్రేణులను కోరారు. ఈ మూడు రోజులు రేయింబవళ్లు కష్టపడి పార్లమెంట్‌కు నామ నాగేశ్వరరావును పంపించడానికి మనమంతా అవిరళ కృషి జరపాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణిని వినిపించే సత్తా ఒక్క నామకే ఉందన్నారు. జిల్లావాసి, అందరికి సుపరిచితుడని, నామను గెలిపించుకోవడం ద్వారానే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

దస్తాగిర్ మృతి పట్ల పువ్వాడ సంతాపం

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం ఖిల్లాకు చెందిన ఎండి దస్తాగిర్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఖిల్లాలోని వారి నివాసంలో వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. వారి ఆత్మకు శాంతి కలగాలని అల్లా ను ప్రార్ధించారు. సంతాపం తెలిపిన వారిలో నజీముద్దిన్, న్యాయవాదులు తౌసిఫ్, బుచ్చాల తిరుమల రావు, అజీజ్, తాజ్ఉద్దీన్, రియసత్, ఫిరోజ్, ఇజార్, మొహిసిన్ తదితరులు ఉన్నారు.

సతీష్ ను పరామర్శించిన పువ్వాడ

ఖమ్మంలో 40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ భర్త దాదే సతీష్ ఇటీవలే అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స అనంతరం కోలుకుని ఇంటికి చేరుకోగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్ర జ్వరం, ప్లేట్లెట్స్ తగ్గడం వల్ల ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిందని, సకాలంలో వైద్య చికిత్స అందించడంతో ఆరోగ్యం కుదుటపడిందని భార్య అమృతమ్మ వివరించారు. ఆరోగ్యంపై తగు జాగ్రత్త వహించాలని, వైద్యుల సూచనల మేరకు మెడిసిన్ వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, మక్బూల్, డివిజన్ నాయకులు తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ కు నేత్రదానం

నవతెలంగాణ-పెనుబల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం బంజరు క్లబ్ సభ్యుడు లయన్ పెరుమాళ్ళ రామారావు మాతృమూర్తి మహాలక్ష్మి బుధవారం మృతి చెందారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం బంజరు ఆమె నేత్రాలను సేకరించి ఖమ్మం నేత్రనిధి కి పంపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మెన్ లయన్ ఎస్‌కె అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ నాళ్ళ జయరాం, వైస్ ప్రెసిడెంట్ లయన్ ఎస్ అనంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ రావికంపాడులో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపును కాంక్షిస్తూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలుపల్గొన్నారు.

మతోన్మాద ఫాసిస్టు బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలి

నవతెలంగాణ-ఖమ్మం

మతోన్మాద ఫాసిస్టు బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామయ్య పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ఇండస్ట్రియల్ ఏరియా ఎంఆర్ఎఫ్ టైర్లు ఫ్యాక్టరీ సురేష్ టైల్స్ ఫ్యాక్టరీ, సుగుణ కోల్డ్ స్టోరేజీ, శ్రీ లక్ష్మీప్రసన్న రైస్ మిల్లు ఏరియాలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల వద్ద కరపత్రాలు ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే శ్రీనివాసు, ఏరియా నాయకులు బొమ్మకంటి రమేష్, స్థానిక నాయకులు కృష్ణ, శ్రీను, మల్లయ్య, వెంకన్న, సిల్వా రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

- జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోందు బొందయ్య

నవతెలంగాణ -కూసుమంచి

తెలంగాణలోని మాదిగలు అందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోందు బొందయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ సెల్ నియోజకవర్గ స్థాయి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం కోర్టు పరిధిలో ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, పలు సందర్భంలో స్పష్టం చేసిన విషయం గుర్తు చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన దళిత డిక్లరేషన్‌లో కూడా వర్గీకరణ అంశం ఉందని తెలిపారు. మాదిగలు కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, జిల్లా ఎస్సీ నాయకులు ఎంపీటీసీ మదాసు ఉపేందర్ రావు, మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు చాట్ల సత్యనారాయణ, కనకం మైసయ్య, కొమ్ము ప్రసాద్, కొండ మహిపాల్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షుడు జిల్లపల్లి నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఓటర్లను పోలింగ్ కేంద్రానికి తరలించేందుకు ఉచిత ఆటోలు

- ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ -కూసుమంచి

ఈనెల 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా వయోజన వృద్ధులకు ఇంటి నుంచి పోలింగ్ స్టేషన్‌కి, పోలింగ్ స్టేషన్ నుంచి ఇంటికి రవాణా చేయుటకు మండలంలో మొత్తం 58 ఆటోలు ఎన్నికల సంఘం తరఫున కేటాయించబడినవి.

ఉచిత రవాణా పోస్టర్లు విడుదల చేసిన ఎంపీడీవో ఎం చంద్రమౌళి.

తల్లాడ : ఎన్నికల సందర్భంగా ఉచిత రవాణా చేసే వాహనాల పోస్టర్‌ను ఎంపీడీవో చంద్రమౌళి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఎన్నికల్లో ఓటు వేయడానికి వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో వారికి పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లేందుకు ఉచితంగా ఆటో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కే.శ్రీదేవి, మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, మండల విద్యాశాఖ అధికారి ఎస్.దామోదర్ ప్రసాద్, ఏపీఓ సిహెచ్.కోటయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు తేల్లూరి కృష్ణ మృతికి నివాళి

- కుటుంబాన్ని ఆదుకుంటాం : మట్టా దయానంద్

నవతెలంగాణ-కల్లూరు

పట్టణంలోని శాంతినగర్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు తెల్లూరి కృష్ణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయ్ కుమార్ అన్నారు. టీ.కృష్ణ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో భౌతికకాయాన్ని సందర్శించి బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. భౌతికకానికి దగ్గరుండి పోస్టుమార్టం నిర్వహించి అనంతరం కల్లూరు పంపించారు. భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో పసుమర్తి చంద్రరావు, ఏనుగు సత్యం బాబు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

కృష్ణకు ఘన నివాళి

సంభాని చంద్రశేఖర్ అనుచరుడు కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు తేళ్ళూరి కృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి పార్థివదేహానికి కాంగ్రెస్ జెండాను పెద్దబోయిన దుర్గాప్రసాద్ కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంపిటిసి సభ్యులు కొండూరి కిరణ్, లక్ష్మణ్ రావు, మాజీ ఎంపీపీ జొనలగడ్డ గోపాలస్వామి ఉన్నారు.



నాణ్యమైన విద్యుత్ కోసం ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-ఎర్రుపాలెం

ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించాలనే ఉద్దేశంతో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని మధిర విద్యుత్ శాఖ ఏడిఈ అనురాధ పేర్కొన్నారు. ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన కరెంటును ఉత్పత్తి చేసేందుకు 100 కేవీ సామర్థ్యం గల నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను బుధవారం ఏర్పాటు చేశారు. నూతన ట్రాన్స్ ఫార్మర్‌ని ఏడిఈ అనురాధ, స్థానిక విద్యుత్ ఏఈ జి.అనూష లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్‌లు చీనా, లావణ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ మౌలాలి, జెఎల్‌ఎంలు వంశీ, కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

- అఖండ మెజార్టీతో కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

నవతెలంగాణ-కారేపల్లి

మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీని వీడి భారీగా కాంగ్రెస్‌లోకి వలసలు వెళ్ళుతున్నారు. గాదెపాడు, కారేపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీఎస్పీ నాయకులు బుధవారం ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సంజీవరెడ్డి భవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాదెపాడు సర్పంచ్ కేలోత్ స్వప్నసూర్యకుమార్, ఉపసర్పంచ్ జబ్బ కోటమ్మతో వారు వార్డు సభ్యులు, గ్రామ నాయకులు ఖమ్మం తరలి వెళ్ళి డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు గాసి డానియల్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్డీ హుస్సేన్ సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఖమ్మంలోని వైరా ఎమ్మెల్యే కార్యాలయంలో కారేపల్లికి చెందిన బీఎస్పీ మండల అధ్యక్షులు కాంపాటి రవి, ఉపాధ్యక్షులు గణితి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ చేరారు. వారిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గాదెపాడు మత్స్యసహకార సంఘం అధ్యక్షులు కేలోత్ పంతులు, భూక్యా కాళియా, మద్దెబోయిన సత్యనారాయణ, దాసోజ్ రాజేంద్రప్రసాద్, ఎండీ.అన్వర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను పార్లమెంటుకు పంపాలి



- బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి
- వద్దిరాజు రవిచంద్ర, నామ, సండ్ర, పిలుపు

నవతెలంగాణ-కల్లూరు

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తానని చెప్పి ప్రజల్ని మోసం చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రతిపక్షంపై నోరు పారేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రజలను కోరారు. బుధవారం స్థానిక లక్కినేని రఘు గృహ వద్ద ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలన్నీ మోసాలేనని, వంద రోజులు దాటిన అమలు కానీ 6 గ్యారంటీ మాటేమిటంటే వారు ప్రశ్నించారు. బస్సు, గ్యాస్, విద్యుత్తు ఇస్తే ఇచ్చిన హామీలన్నీ పూర్తయినట్లేనా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల్లో 13 అంశాలు ఉన్నాయని వాటి పరిస్థితి ఏమిటి అంటూ నిలదీశారు. రైతుబంధు వేస్తున్నట్లు ప్రకటించి కుంటి సాకుతో ఎలక్షన్ కమిషనర్ వద్దన్నారని ఆపటం ఇది రేవంత్ పని కాదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అమలు కాని హామీల గురించి కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో ప్రజలకు వివరించాలన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించి బీఆర్ఎస్ అభ్యర్థిని నామ నాగేశ్వరావు గెలిపించాలంటే కారు గుర్తుకే ఓటేయాలని ప్రజలను కోరాలని కార్యకర్తలు కోరారు. పక్క లోకల్ అని నిత్యం ప్రజల మధ్యనే ఉంటాడని ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తారని అలాంటి ప్రశ్నించే గొంతుకు పార్లమెంటుకు పంపాలంటే సమిష్టిగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఖమ్మంలో నామ ని గెలిపించి కేసీఆర్ కి కానుక ఇద్దామని అందుకు మీ అందరి సహకారం అవసరమని ఇక మిగిలింది నాలుగు రోజులైనా ఈ నాలుగు రోజులు సమిష్టిగా ప్రచార కార్యక్రమంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయమని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, స్థానిక నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలంటూ అమలుగాని హామీలతో మోసం



కారేపల్లి : ఆరుగ్యారంటీలు అంటూ అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు లు విమర్శించారు. మంగళవారం రాత్రి కారేపల్లిలో జరగాల్సి రోడ్ షో వర్షంతో రద్దు అయింది. రోడ్ షోకు వచ్చిన టీడీపీ శ్రేణులు చెల్లచెదురైనారు. అయినా నామా రోడ్ షో కోసం కార్యకర్తలు తడుస్తూనే కారేపల్లిలో వేచి ఉన్నారు. కారేపల్లిలోని అంబేద్కర్ సెంటర్ లో కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసిఆర్ కుందన్నారు. ధాన్యాగారంగా బాసిల్లిన తెలంగాణను కరువురాష్ట్రంగా మారుస్తున్నారన్నారు. రైతుల ధాన్యానికి రూ.500 బోనస్ బోగస్‌గా మార్చారన్నారు. కళ్యాణలక్ష్మిలో తులం బంగారం, యువతులకు స్కూటీలు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వీ 420 హామీలు తప్ప ప్రజలకు ఇచ్చేవి కావన్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతోందని దానిలో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించనుందన్నారు. స్థానికుడిని గెలిపించుకోని అభివృద్ధికి బాటలు వేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకులు ఆర్‌జెసి.కష్ణ, వైరా నియోజకవర్గ ఇంచార్జ్ బానోతు మదన్‌లాల్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎంపీపీ మాలోత్ శకుంతలకిశోర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, నాయకులు హన్మకొండ రమేష్, గౌసుద్దీన్, డొంకెన రవీందర్, అడపా పుల్లారావు, జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

పోరిక బలరాం నాయక్‌ని గెలిపించాలి

నవతెలంగాణ-కామేపల్లి

పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, హస్తం గుర్తుపై ఓటు వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్, సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో జాస్తిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని వద్దకు వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీని ఓడించాలని కమ్యూనిస్టులు బలపరిచిన కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు కంకణం కట్టుకొని కార్యకర్తలు ఓటర్లు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వింజం నాగభూషణం, గుండా వెంకటరెడ్డి, కాటినేని కృష్ణమూర్తి, అడప ఉపేందర్, బాదావతు.శ్రీనివాస్, ఉప్పతల వెంకన్న, కాంగ్రెస్ పార్టి మండల యువజన నాయకులు దేవేండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాళోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కామేపల్లి

బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాళోతు. కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆంతోటి అచ్చయ్య, మల్లంపాటి శ్రీనివాసరావు, సామ. మోహన్ రెడ్డి, ఒడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్ అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఉపాధిహామీ కూలీల పని ప్రదేశానికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు

నవతెలంగాణ-మధిర

మండలంలోని వెంకటాపురంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి. గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా.. స్పందించిన అధికారులు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ పుల్లయ్య, లైన్మెన్ వాసు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఓటుతో సమర్థ ప్రభుత్వాన్ని ఎన్నుకుందాం

- నోటుకు ఓటేస్తే జీవితాన్ని తాకట్టుపెట్టినట్లే
- డాక్టర్ పరికపండ్ల అశోక్

నవతెలంగాణ-కారేపల్లి

ఓటు సామాన్యుడి ఆయుధమని దానితో సమర్థ ప్రభుత్వాన్ని ఎన్నుకుందామని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికపండ్ల అశోక్ అన్నారు. బుధవారం కొత్తకమలాపురంలో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య సదస్సు జరిగింది. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ మాట్లాడుతూ సమాజంపై అవగాహన, సామాజిక స్పృహ కల్గిన, ప్రజా సేవకు చేసే వ్యక్తులకు ఓటు వేయటం ద్వారా దానికి సార్థకత వస్తుందన్నారు. మెరుగైన పాలకులను ఎన్నుకునే శక్తి మనచేతిలో ఉందని దానిని వినియోగించుకోవాలన్నారు. నోటుకు ఓటు వేస్తే జీవితాన్నితాకట్టు పెట్టుకున్నట్లే అని అన్నారు. అనంతరం ఓటు హక్కు ప్రాధాన్యతపై ముద్రించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, రణధీర్, రాకేష్, ఎల్లమ్మ లక్ష్మయ్య, ఆశా వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జీ.సురేందర్ తెలిపారు. ఎంపీపీ మాలోత్ శకుంతల అధ్యక్షతన జరిగే సాధారణ సర్వసభ్య సమావేశంలో మండలంలో వివిధ శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించటం జరుగుతుందన్నారు. అధికారులు తమ శాఖ ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

నేడు సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమాశం : మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి

నవతెలంగాణ -కూసుమంచి

మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో గురువారం జరిగే సీపీఐ(ఎం) జనరల్ బాడీ విస్తృత స్థాయి సమావేశం ఉదయం 10 గంటలకు జరుగుతుందని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జీ బుగ్గవీటి సరళ పాల్గొంటారని మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి తెలిపారు. కావున గ్రామశాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, సమయపాలన పాటించి, సభ్యులందరూ సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలియజేశారు.

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఈ సురేందర్

నవతెలంగాణ-తల్లాడ



విద్యుత్ శాఖ భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం తల్లాడ సబ్ డివిజన్ ఆఫీసులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఈ సురేందర్ మాట్లాడుతూ ఇళ్లల్లో బట్టలు ఆరవేసేందుకు జీఏ వైర్లు వాడొద్దన్నారు. ప్లాస్టిక్ తాడును బట్టలు ఆరేసుకోవడానికి వినియోగించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించిన వెంటనే సమీపంలోని విద్యుత్ కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. రైతులు వినియోగదారులు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద సొంతంగా ఎటువంటి మరమ్మతులు చేయవద్దన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది లైన్మెన్, జూనియర్ లైన్మెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని ఆదేశించారు. ప్రతి లైన్మెన్ తప్పనిసరిగా ఇండక్షన్ టెస్టర్లు, ఎర్త్ రాడ్లు హెల్మెట్లను లైన్లో పనిచేస్తున్నప్పుడు విధిగా ధరించాలని తెలిపారు. ప్రమాదాలు జరగకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందితో విద్యుత్ ప్రమాద రహిత సబ్ డివిజన్‌గా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో డివిజనల్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ హీరోలాల్, తల్లాడ ఏడిఈ ఖాదర్ బాబా, పెనుబల్లి ఏడీఈ యాదగిరి, పెనుబల్లి తల్లాడ సబ్ డివిజన్ ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

రాయపట్నం గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మధిర

మధిర మండలం రాయపట్నం గ్రామంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ, రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్లు వెంకటేష్, కన్నె పోగు వెంకటేశ్వర్లు బుధవారం ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటు హక్కు భావితరాల భవిష్యత్తును మారుస్తుందని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో యువత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికార దాహంతో మతవిద్వేషాలు

- కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి - సీపీఐ

నవతెలంగాణ-కారేపల్లి

అధికార దాహంతో దేశంలో బీజేపీ మతవిద్వేషాలు సృష్టిస్తుందని సీపీఐ వైరా నియోజవర్గ ఇన్‌చార్జీ యర్ర బాబు విమర్శించారు. బుధవారం కారేపల్లిలో మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో యర్ర బాబు మాట్లాడుతూ ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ తన కార్పొరేట్ మిత్రులకు రాయితీలు ఇస్తుందన్నారు. సంపద ప్రజలకు పంచాల్సిన ప్రభుత్వం, తన అనుగులైన ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు కంకణబద్దులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు చెరుకూరి నర్సయ్య, రెడ్డిబోయిన రవి, నాగవెల్లి సుధాకర్, చింతల హనుమంతు పాల్గొన్నారు.

రేగా.. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు తగవు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి

నవతెలంగాణ-చర్ల

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ అన్నారు. బుధవారం భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం రైస్‌పేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై రేగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రేగా కాంతారావుని ఒకసారి వెనకకు తిరిగి గతాన్ని చూసుకోమని కాంగ్రెస్ పార్టీనే మీకు రాజకీయ భిక్ష పెట్టిందని, అదే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మీకు ఓట్లు వేసి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు వేసిన ఓట్లతో గెలిచి మీ స్వలాభం కోసం పార్టీలు మారే మీకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదని తెలిపారు. మీరు నమ్ముకున్న బీఆర్ఎస్ పార్టీ మిమ్మల్ని ఏనాడు ఎమ్మెల్యేగా గెలిపించలేదని గుర్తు చేశారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి వీరభద్రం, గుండె చీమకుర్తి సాయిచరణ్, చర్ల మాజీ ఉపసర్పంచ్ శివపురపు శివ, తోటమల్ల వరప్రసాద్, తాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బూర్గంపాడు

మతోన్మాద బీజేపీని ప్రజలందరూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలం సారపాకలో గల సుందరయ్య నగరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ దేశానికి బువ్వపెట్టే రైతుపై కాల్పులు జరిపిన చరిత్ర బీజేపీ ప్రభుత్వానికి ఉందని చెప్పారు. ఢిల్లీలో రైతుకి కనీసం మద్దతు ధర ఇవ్వాలని, మూడు నల్ల చట్టాలు చేపట్టాలని రద్దు చేయాలని, 13 నెలలు చారిత్రత్మక పోరాటంలో 750 మంది రైతులు తమ ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్కే అభిదా, కౌవులూరి నాగమణి, గుండం గట్టు అప్పారావు, శ్రీను, కాంగ్రెస్ నాయకులు మళ్లీ కృష్ణ, సీమలపాటి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని గెలిపించండి

నవతెలంగాణ-పినపాక

ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని భూపాలపట్నం చెరువులో ఉపాధిహామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో రైతుల ప్రయోజనాలు కాపాడుకోవడం కోసం, సాగునీరు, తాగునీరు కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, బూర రమేష్, మాజీ సర్పంచ్ కోరం రజిని, యక్కంటి అంకిరెడ్డి, కంది సుధాకర్‌రెడ్డి, వాగుబోయిన వసంత, చిన కాంతమ్మ, మడకం యశోద, మండారి సారమ్మ, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-పినపాక

ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న కోరారు. బుధవారం మండలం పరిధిలోని విప్పాల గుంపు, చింతలపాడు వలస ఆదివాసీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలపైన పోరాడే నాయకులను గెలిపించాలని కోరారు. మే 13 న సీపీఐ(ఎం) బలపరుస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్‌ను చేతి గుర్తుపైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయన విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం విధానాలపైన మండిపడ్డారు. రైతు చట్టాలను, కార్మికుల హక్కులను దుర్వినియోగం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు దుబ్బా గోవర్ధన్, మడివి రమేష్, కబ్బాకు రమేష్, నట్టి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువలన ఎటువంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదని సాకుతో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని అధికారులు మమ అనిపించారు. బుధవారం ఎంపీపీ రేసు లక్ష్మి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి మొత్తం 20 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు హాజరు కావలసి ఉండగా 10 శాఖలకు చెందిన అధికారులు మాత్రమే హాజరయ్యారు. హాజరైన వారిలో సైతం పూర్తిస్థాయి అవగాహన లేని ఆయా శాఖలకు చెందిన క్రింది స్థాయి అధికారులు హాజరై మూడు నెలల ప్రగతి నివేదికలను వెల్లడించారు. ఈ సదర్భంగా సీతారాంపురం ఎంపీటీసీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ మాట్లాడారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ఉధృతం...

- పాల్గొన్న కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ శ్రేణులు

నవతెలంగాణ-అశ్వారావుపేట

పోలింగ్ గడువు దగ్గర పడటంతో పార్టీలు ప్రచారం ఉధృతం చేసాయి. పోలింగ్ బూత్‌ల వారీగా కమిటీలు, బృందాలు ప్రచారం చేస్తున్నారు.బుధవారం కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ నాయకుల సమన్వయ సభ్యులు మండలంలోని పంచాయితీలలో ప్రచారం నిర్వహించారు. బూత్‌ల వారీగా ఎన్నికల ప్రచార సామాగ్రి అందజేసారు. కాంగ్రెస్‌ను బలపర్చాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవ రావు, జూపల్లి ప్రమోద్, తుమ్మ రాంబాబు, జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి, ఎస్‌కే.పాషా, సీపీఐ(యం) నాయకులు చిరంజీవి, గంగరాజు, జగన్నాధం, సీపీఐ నాయకులు రామక్రిష్ణ, శోభన్‌బాబు పాల్గొన్నారు.

ఉద్యోగాలు స్థానిక అభ్యర్థులతోనే భర్తీ చేయాలి

నవతెలంగాణ-టేకులపల్లి

డీఎస్సీ ప్రకటనలో ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని, జీవో నెంబర్ 3 పై మరో ఉద్యమానికి సిద్ధం కావాలని సేవాలాల్ సేన ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మాలోతు శివనాయక్ డిమాండ్ చేశారు. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో జిల్లా నాయకులు జర్పుల సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగుల భవిష్యత్తు అనే నినాదంతో అన్ని సంఘాలు సంఘటితమై తాసిల్దార్, ఆర్డీఓ, ఐటిడిఏ, కలెక్టరేట్, మంత్రులు, ఎమ్మెల్యేల, ఇంటి ఎదుట ఆందోళన, నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టకపోతే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగ యువత కు మరింత అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు భీముడు నాయక్, వంశీ నాయక్ రాజు నాయక్ సంతోష్ నాయక్, కుమార్ నాయక్, శ్రీను నాయక్, గాంధీ నాయక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫీవర్ సర్వే

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి

జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు వర్షాకాలంలో వచ్చు మలేరియాను ముందుగా గుర్తించుటకుగాను అసింటోమేటిక్ ఫీవర్ సర్వే బుధవారం మండల పరిధి రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి స్వప్న ఆధ్వర్యంలో బంగారుచలక ఉప ఆరోగ్య కేంద్రం గొల్లగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంను జిల్లా మలేరియా నివారణ అధికారి స్పందన సందర్శించి గ్రామంలో అందరికి రక్త పూతలు సేకరించి వాటిని పీహెచ్‌సీలో గల ల్యాబ్‌కు పంపి మైక్రో స్కోపి ద్వారా పరీక్షలు నిర్వహించి ఎవరికైనా మలేరియా వచ్చినట్లు అయితే వెంటనే మలేరియా చికిత్స అందించవలెనని సూచించారు. అకాల వర్షాల వలన ఏదైనా గ్రామలలో జ్వరాలు ఎక్కువగా ఉంటే ఆయా గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్స్ కాలనీలో దొంగల బీభత్సం

- జెన్కో ఏడీ ఇంట్లో తాళం పగలగొట్టి చోరీ
- 14 తులాల బంగారం, నగదు అపహరణ

నవతెలంగాణ-పాల్వంచ

పాల్వంచ కాంట్రాక్టర్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కాంట్రాక్టర్స్ కాలనీలో ఉదయ్ కుమార్ ఆమె భార్య కేటీపీఎస్ ఏడిగా పనిచేస్తున్నారు. వారు వ్యక్తిగత పనుల వల్ల ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు తాళాలు వేసి ఉన్న ఇంట్లో మెయిన్ డోర్ పగలగొట్టి మరి దొంగతనానికి పాల్పడ్డారు. బుధవారం ఉదయం ఇంటి మెయిన్ డోర్ తాళాలు పగులు తొట్టి కనిపించడంతో గమనించిన స్థానికులు వెంటనే విషయాన్ని ఇంటి యజమానికి తెలియపరచారు. వారు వచ్చి చూడగా ఇంట్లో భద్రపరిచిన 14 తులాల్ బంగారము, నగదు ఎత్తుకెళ్లినట్టుగా గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి ప్లూ టీం రంగంలో దిగి దర్యాప్తు చేస్తున్నారు. ఇదే తరహాలో అదే రోజు అర్ధరాత్రి బోర్వెల్ వెంకటేశ్వర్ ఇంట్లో కూడా దొంగతనం జరిగినట్టు స్థానికులు తెలిపారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

నవతెలంగాణ-ములకలపల్లి



మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. బుధవారం ములకలపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆకయన పాల్గొని మాట్లాడారు. అనేక వాగ్దానాలు చేసి గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలో అధికారంలోఉన్న బీజేపీ ప్రజాసమస్యలు గాలికి వదిలేసి సంపన్న వర్గాల జపం చేస్తూ ఈ దేశంలో పేదరికాన్ని పెంచి పోషించిందన్నారు. సగటు పేదవాడి ఆర్థిక పరిస్థితి మనుపెన్నడూలేనంతగా దిగజారి పోయిందని, ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంటే భారత్ వెలిగి పోతుందని బీజేపీ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉండటంకోసం పెట్టుబ డిదారులకు రాయితీలు కల్పిస్తూ వారు ఎన్నికల బాండ్ల రూపంలో ఇచ్చే లక్షల కోట్ల రూపాయలు తీసుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలోకి వెళ ్తుందన్నారు. కాబట్టి దేశంలో లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా అమలు జరగాలంటే ఇండియా కూటమి నుండి ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో పార్టీ శ్రేణులు అగ్రభాగంలో ఉండి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.పుల్లయ్య, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు పొడియం వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరరావు, వీ.రవికుమార్, రావుజా, వీరస్వామి, ఆదినారాయణ, రాంమూర్తి సారయ్య, లక్ష్మినర్సయ్య తిరుపతమ్మ, వెంకటేశ్వర్లు, వెంకట నర్సమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కొరత లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ



రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలో రాబోయే వర్షాకాలం సీజన్‌కు సంబంధించిన విత్తనాలు, ఎరువుల ఏర్పాటు ప్రణాళిక సమాయక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా కావాల్సిన పత్తి, మొక్కజొన్న మరియు మిర్చి విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాల కొరత లేకుండా చూడాలని, పత్తి విత్తనాలను గరిష్ఠ అమ్మకం ధర 864 /- ప్యాకెట్ చొప్పున మాత్రమే అమ్మాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలను అమ్మినట్లు తెలిస్తే సంబంధిత డీలర్లపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులు నాణ్యమైన విత్తనాలను రైతులు సాగు చేసేలా రైతు వేదికలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే వాన కాలంలో సాధారణ వర్షపాతం నమోదయ అవకాశాలు ఉన్నాయని, కావున సాగు విస్తీర్ణం పెరుగుతుందని దానికి అనుగుణంగా విత్తనాలను ప్రణాళికాబద్ధంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ, డీలర్లను ఆదేశించారు.

జిల్లాలో పత్తి 2,16,625 ఎకరాలలో, మొక్కజొన్న 60 వేల రెండు వందల ఎకరాల్లో మరియు మిరప 32 వేల 168 ఎకరాల్లో సాగు ప్రణాళిక ఉందని, దానికి అనుగుణంగా విత్తనాలతో పాటు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. డీలర్లు విత్తనాలను అమ్మేటప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. రైతులు లూజుగా విత్తనాలను, గు డ్డ సంచుల్లో విత్తనాలను కొనుగోలు చేయరాదని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాల నమూనాలను సేకరించి విశ్లేషణ ప్రకారం విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో చెరువులలో పుడుక తీసిన మట్టిని పంటచేయులకు వాడుకునే లాగా రైతులను అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా డివిజన్ స్థాయి వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, మరియు విత్తనాలు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

'రఘురాంరెడ్డి గెలుపుకోసం సీపీఐ ప్రచారం'

నవతెలంగాణ-కొత్తగూడెం

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి సిపిఐ మద్దతుతో పోటీ చేస్తున్న రామసాయం రఘురాం రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలో బుధవారం పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రచార కరపత్రాలు, కాంగ్రెస్ హామీల గ్యారంటీ కార్డులు, గుర్తులు పంపిణీ చేస్తూ రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా మాట్లాడుతూ మతోన్మాదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీ గెలుపును అడ్డుకొని తీరుతామని. పదేళ్ల బీజేపీ పాలనలో పేద, మధ్యతరగతి వర్గాలకు ఒరిగిందేమి లేదని, కేవలం అదానీ, అంబానీ, కార్పొరేట్ పెట్టుబడిదారులకు మాత్రమే మోడీ ఊడిగం చేశాడని విమర్శించారు.కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించే బాధ్యతను సిపిఐ మోస్తుందని, లక్షకుపైగా మెజార్టీని అందిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడ నగేష్, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీనివాస్, యూసఫ్, గడ్డం ప్రభాకర్, పల్నాటి ప్రశాంత్, గౌని సురేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, కిలారు ప్రసాద్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ నాటికి కేంద్రాలు సిద్ధం చేయాలి

- డీఎల్పీఓ రాజీవ్ కుమార్

నవతెలంగాణ-అశ్వారావుపేట

పోలింగ్ నాటికి కేంద్రాలు సౌకర్యాలతో సిద్ధంగా ఉంచాలని డీఎల్పీఓ రాజీవ్ కుమార్ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలోని అచ్యుతాపురం, పేరాయిగూడెం, అశ్వారావుపేట పంచాయితీలు పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసారు. పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ర్యాంప్‌లు, వీల్ చైర్‌లు సిద్ధంగా ఉంచాలన్నారు. ఆయన వెంట అశ్వారావుపేట ఈఓ గజవెళ్ళి హరిక్రిష్ణ, అచ్యుతాపురం, పేరాయిగూడెం కార్యదర్శులు దారబోయిన వెంకటరమణ, కోటమర్తి శ్రీరామమూర్తి ఉన్నారు.

ప్రతీ ఓటర్‌కు పోల్ స్లిప్ చేరాలి

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఓటు ఉన్న ప్రతీ ఒక్కరికి పోల్ స్లిప్‌లు అందాలని మండల ఎన్నికల అధికారి, తహసీల్దార్ క్రిష్ణ ప్రసాద్ బీఎల్‌ఓలను ఆదేశించారు. బుధవారం పోల్ స్లిప్ పంపిణీని ఆయన సమీక్షించారు. ఏ ఏ పోలింగ్ కేంద్రాల్లో ఎంతమందికి స్లిప్ పంపిణీ చేసారు అనే విషయాన్ని ఆరా తీసారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు మహేందర్, సోమాని ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడిద్దాం...ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం

నవతెలంగాణ-బూర్గంపాడు

బీజేపీని ఓడిద్దాం...ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. తాళ్లగొమ్మూరు ఉపాధి పని ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మే 13న కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలో ఇండియా కూటమి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి నాయకులు పేరాల శ్రీను, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎస్‌కే.అబీద, కనకం వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీష్, గడ్డం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ రామారావు, వాసు, బేబీ, సీపీఐ నాయకులు ఎస్‌కే.జహీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టాలి

- పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి
- ఎస్పీ రోహిత్ రాజు

నవతెలంగాణ-ఇల్లందు



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు, మద్యం రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలని, పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులను బుధవారం తనిఖీ చేశారు. బొమ్మనపల్లి క్రాస్ రోడ్డు వద్ద,ఇల్లందు లలితాపురం చెక్ పోస్టులను తనిఖీ చేసి సింగరేణి ఎయిడెడ్ హై స్కూల్ నందు స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనంతరం ఇల్లందు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు, రూట్ మ్యాప్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, సీఐ కరుణాకర్, ఎస్సై ఇన్స్‌పెక్టర్ నాగరాజు, ఎస్సై సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

'మోసపూరిత మాటలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది'

నవతెలంగాణ-చంద్రుగొండ

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ ఆరోపించారు. బుధవారం తిప్పనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మెడల్ వంచి అమలు అయ్యే విధంగా కొట్లాడాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, మండల నాయకులు గాదె లింగయ్య, సూర వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, కళ్లెం వెంకటేశ్వర్లు, రామిశెట్టి సరళ, సయ్యద్ గఫారు, అంచ శీను, లింగమూర్తి, అఫ్జల్ పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో...అలనాటి ఉద్యమ జ్ఞాపకాల యాదిలో...

- రంపచోడవరం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకై కదిలిన తెలంగాణ బృందం
- ముంపు మండలాలలో సీపీఐ(ఎం) తెలంగాణ నేతల ఎన్నికల ప్రచారం


నవతెలంగాణ-భద్రాచలం రూరల్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్టుల కంచుకోటగా పిలవబడిన పూర్వపు భద్రాచలం డివిజన్‌లో ఆనాటి ఉద్యమాల జ్ఞాపకాలని నెమరు వేసుకుంటూ రంపచోడవరం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి లోత రామారావు గెలుపుని కాంక్షిస్తూ పూర్వపు భద్రాచలం డివిజన్ ఉద్యమ నాయకులు ముంపు మండలాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. 2019లో జరిగిన శాసనసభ ఎన్నికలలో సీపీఐ(ఎం) నుండి మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఈ నియోజకవర్గం నుండి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈనెల 13న జరగనున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇండియా బ్లాక్ బలపరుస్తున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి లోత రామారావు, సీపీఐ(ఎం) అరకు పార్లమెంటు అభ్యర్థి పాచిపట్ల అప్పలనర్సుల గెలుపుని కాంక్షిస్తూ మన్నెంలో ఉద్యమ ఓనమాలు నేర్చుకున్న పూర్వపు భద్రాచలం డివిజన్ నాయకులు ప్రస్తుత సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు ఎంబీ. నర్సారెడ్డి బండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకట రామారావు, నాదెండ్ల లీలావతి, డీ.సీతాలక్ష్మిలతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు మండలపు జ్యోతి, కే.సత్యాలు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని చింతూరు వీఆర్ పురం కూనవరం ఎట్టపాక మండలాలలో భద్రాచలం డివిజన్ నాయకులకు విడదీయలేని ఉద్యమ అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. తునికాకు పోరాటాలైన పోలవరం వ్యతిరేక ఉద్యమాలైన ఆదివాసి హక్కుల సాధనాలైనా ఈ ప్రాంత ఉద్యమ సరళిని అణువణువునా తెలిసిన బండారు రవికుమార్ కూనవరం వీఆర్ పురం చింతూరు మండలాలలో పాతతరం నాయకుల చరిత్రలను తెలియజేస్తూ ఈ ప్రాంత ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన బండారు చందర్‌రావు, భీష్మారావు, శ్యామల, వెంకటరెడ్డి, టివిఆర్ చంద్రం, పులి రామయ్య, మడివి ముకయ్యలతోపాటు మచ్చలేని ప్రజాప్రతినిధులైన కుంజా బుజ్జి సున్నం రాజయ్య చరిత్రను ఈ నేటితరం యువతకు తెలియపరుస్తూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టేలాగా ఎన్నికల ప్రచారాన్ని ముందుండి నడిపిస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం డివిజన్ నుండి పార్టీ పట్టుకొమ్మలుగా ఉన్న నాలుగు మండలాలు ఆంధ్రలోకి వెళ్లినప్పటికీ ఆ ప్రాంత ప్రజలతో ఆ ప్రాంత నాయకులతో వీరుకున్న అనుబంధాన్ని సంబంధాన్ని నెమరేసుకుంటూ ఎన్నికల కథనరంగంలో రంపచోడవరం నియోజక వర్గంలో ఎర్రజెండాను ఎగిరేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. అధికారంలో ఉన్న వైసీపీ వైఫల్యాలతో పాటు ఈ ప్రాంతానికి ఎన్డీఏ కూటమి చేసిన అన్యాయ ఫలితంగా సీపీఐ(ఎం)కి అంతకంతకు ప్రజల నుండి మద్దతు పెరుగుతున్న నేపథ్యంలో రంపచోడవరం నియోజకవర్గంలో ఈ ఎన్నికలలో ఎర్రజెండా రెపరెపలాడటం ఖాయమని స్పష్టమవుతుంది. సీపీఐ(ఎం) నిలబెట్టిన లోత రామారావు సైతం ప్రజా ఉద్యమాలలో రంపచోడవరం పరిధిలో ప్రత్యేక స్థానం కలిగిన వ్యక్తి కావడంతో ఎన్నికలలో సీపీఐ(ఎం) గెలుపు ఖాయమని తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ ప్రాంతాలుగా విడిపోయిన ఉన్న ఉద్యమ సంబంధాలతో ఆదివాసి గిరిజన ప్రజల చెంతకు ఎర్రజెండాను తీసుకువెళ్లడం కోసం రాష్ట్ర సరిహద్దును దాటి సీపీఐ(ఎం) తెలంగాణ నేతలు చేస్తున్న కృషిని అభ్యుదయ వాదులు అభినందిస్తున్నారు.

ప్రాంతాలుగా వేరైనా ఉద్యమ బంధాలు విడిపోవు..

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్



రాష్ట్ర విభజన అనంతరం పోలవరం ముంపు పేరుతో భద్రాచలం డివిజన్‌ని ముక్కలుగా విభజించి సీపీఐ(ఎం)కి ఉద్యమాల పట్టుకొమ్మగా ఉండే చింతూరు వీఆర్ పురం, కూనవరం, ఎట్టపాక మండలాలను భద్రాచలం డివిజన్‌తో విడదీసి నాటి తెలుగుదేశం, బీజేపీలు ఆంధ్రాలో కలిపినప్పటికీ ఈ ప్రాంత ప్రజలతో ఉన్న ఉద్యమ బంధాలను ఎప్పటికీ విడదీయలేరు. పూర్తి స్థాయిలో ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు కలిగిన నాలుగు మండలాల ఆదివాసి ప్రజల కోసం బండారు చందర్‌రావు, భక్తుల భీష్మారావు, శ్యామల వెంకటరెడ్డి, పులి రామయ్య మడివి నూకయ్య వంటి సీపీఐ(ఎం) ఉద్యమ నిర్మాతలు, నక్సలైట్లతో పోరాడి తమ ప్రాణాలర్పించిన చరిత్ర సీపీఐ(ఎం)కే ఉంది. పోరాటాలతో పాటు ఈ ప్రాంత సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులు నిస్వార్థ పాలన ఫలితంగానే నాలుగు మండలాల అభివృద్ధి అన్న విషయం ఈ ప్రాంత ప్రజలకు తెలియంది కాదు. సీపీఐ(ఎం) త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 13 న జరిగే ఎన్నికల ప్రచారం ఉద్యమ పందాలు కొనసాగుతుంది. ప్రజల్లో రోజురోజుకీ పెరుగుతున్న ఆదరణను చూస్తే కచ్చితంగా మరోసారి మన్యంలో ఎర్రజెండా రెపరెపలాడటం ఖాయమని స్పష్టమవుతుంది.

ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి

- మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీని ఓడించండి
- రోడ్ షోలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సాదినేని, మధు



నవతెలంగాణ-ఇల్లందు

నల్లధనాన్ని బయటకు తీసి పేద ప్రజలను ధనవంతులను చేస్తానని ప్రగల్భాలు పలికారని, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీని బీజేపీ ప్రధాని మోడీ మోసం చేశారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, టి. శ్రీనివాస్, కే.గోవర్ధన్ విమర్శించారు. పట్టణంలో మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరుతూ బుధవారం పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్ నుండి జగదాంబ సెంటర్, ఆమ్ బజార్, బుగ్గవాగు బ్రిడ్జి, మెయిన్ బజార్,కొత్త బస్టాండ్, గోవింద్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్, న్యూబస్టాండ్ సెంటర్లో జరిగిన మీటింగులో వారు మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గానికి సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీల అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ల మురళి కృష్ణ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రోడ్ షోలో అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణ ప్రచార వాహనం పై ప్రజలకు అభివాదం చేసారు. పట్టణ ప్రజలను అరుణోదయ కళాప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఎన్నికల ఏజెంట్ గౌని ఐలయ్య, కన్వీనర్ జడ సీతారామయ్య, కో-కన్వీనర్ బండారి ఐలయ్య నాయకులు కొక్కు సారంగ పాణి, యాకన్న, పొడుగు నరసింహారావు,గౌని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల పనిప్రదేశంలో బీఆర్ఎస్ ప్రచారం

- బిర్రం నేతృత్వంలో ఎన్నికల పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-అశ్వారావుపేట

సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన అభిమాని బిర్రం వెంకటేశ్వరావు నేతృత్వంలో బుధవారం వినాయకపురంలోని ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. గతంలో రెండు దఫాలు పార్లమెంటరీ నాయకుడుగా సమర్ధవంతంగా నామ తెలంగాణ గళాన్ని పెద్దల్లో సభలో వినిపించి, తెలంగాణ హక్కుల కొరకు, విభజన హామీల కొరకు కృషి చేసిన నాయకుడు అని గుర్తు చేసారు. తన పోరాట పటిమను వివరిస్తూ, ప్రత్యర్థి పక్షాలను 420 హామీలతో తెలంగాణ ప్రజానీకాన్ని ఏ విధంగా మోసం చేశారో గుర్తు తెచ్చుకోవాలని, మరోసారి చేతకాని హామీలకు మోసపోవద్దని వివరించారు. ఈనెల 13 న జరిగే పార్లమెంట్ పోలింగ్‌లో మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిర్రం ఎంపీటీసీ మారుతి లలిత, మాజీ సర్పంచ్ పొట్ట రాజులు, గాలి రాంబాబు, గద్దం చిట్టిబాబు, పెంబుల ప్రసాద్, పలువురు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా ప్రతినిధులు నన్ను మన్నించండి : చీకటి కార్తీక్

నవతెలంగాణ-కొత్తగూడెంటౌన్

ఖమ్మం ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో సినీ హీరో వెంకటేష్ పాల్గొన్న క్రమంలో జరిగిన విషయం పొరపాటును మన్నించి మీడియా ప్రతినిధులు తనను పెద్దమనసుతో క్షమించాలని చీకటి కార్తీక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వెంకటేష్ క్రేజ్ దృష్ట్యా ఎక్కువ మంది సమావేశానికి వస్తే వారిని కట్టడి చేయడం కష్టం అనే ఉద్దేశంతో వెంకటేష్ కార్యక్రమాన్ని ప్రచారాన్ని చేయలేదని, ఎన్నికల కోడ్ దృష్ట్యా సెక్యూరిటీ ఇబ్బంది అన్న ఉద్దేశంతో మీడియాకు సమాచారం ఇవ్వలేకపోయినట్టు తెలిపారు. కానీ ఈ విషయాన్ని తాము మీడియాను సరైన రీతిలో సంప్రదించలేకపోయామని, అదే క్రమంలో సమావేశ ప్రారంభానికి ముందు కొద్ది మంది మీడియా మిత్రులు రావడం జరిగిందని, తాను ఆ సందర్భంలో ఈ విషయాన్ని వారికి తెలియచేసి తాను వారిని సముదాయించడంలో విఫలమయ్యానన్నారు. తర్వాత మీడియా మిత్రులను కలిసి క్షమాపణ సైతం చెప్పడం జరిగిందని, తాను తెలంగాణ ఉద్యమంలో అనేక కేసులను ఎదుర్కొన్న సందర్భంలో మీడియా తన వెన్నంటే ఉందని, తనకు మీడియాపై నమ్మకంతో పాటు, గౌరవం, బాధ్యత ఉందని తన వల్ల జరిగిన ఈ పొరపాటును మీడియా మిత్రులు పెద్ద మనసుతో మన్నించమని బహిరంగంగా కోరుతున్నానని కోరారు.

బలరాం నాయక్ గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-బూర్గంపాడు

మండలంలోని మోతే గ్రామపంచాయతీలో పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఐ, సీపీఐ(ఎం), టీడీపీ, కాంగ్రెస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అమూల్యమైన ఓటు హస్తం గుర్తుకు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నెల్లూరు నాగేశ్వరావు, టీడీపీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి చలపతిరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తాళ్లూరి చక్రవర్తి, టీడీపీ మండల అధ్యక్షులు తాళ్లూరు జగదీష్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, టీఎస్టీయూసీ అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, మాదినేని నాగేశ్వర రావు, ఏఐటీయూసీ అధ్యక్షులు ఎండీ.సాజిదుయూత్, కాంగ్రెస్ పోతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు పేరాల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ యూత్ నాయకులు జెహిరు, టీడీపీ నాయకులు కాకర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో ఉత్తుత్తి సేవలు

- రోగుల పట్ల కానరాని కారుణ్యం
- యాజమాన్య ప్రకటనలు ప్రగల్బాలకే పరిమితం
- ఉత్పత్తి మీద ఉన్న దృష్టి సంక్షేమం పట్ల చూపని యాజమాన్యం : ఏఐటీయూసీ

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో రోగుల సేవలు రోజు రోజుకు క్షీణిస్తున్నాయని, యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసామని ప్రకటనలు గుప్పిస్తుందే తప్ప ఎక్కడ కనిపించడం లేవని ఏఐటీయూసీ నాయకులు ఘాటుగా విమర్శించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) నాయకత్వం బుధవారం సింగరేణి ప్రాధాన ఆసుపత్రిని సందర్శించారు. వారి దృష్టికి కొన్ని సమస్యలు రావడం జరిగిందని తెలిపారు. కార్మికుల పట్ల, రోగులపట్ల కారుణ్యం కనిపించడం లేదని ఆరోపించారు. కార్మికుడు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి సాధ్యం అనేది తెలుసుకోవాల్సిన అవసరం యాజమాన్యానికి ఎంతైనా ఉంది. సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం, సౌకర్యాలు అందక నానయాతన పడుతున్నారని తెలిపారు. సరైన సంఖ్యలో ఆరోగ్య సిబ్బంది, ఫార్మసిస్టులు లేక క్యూలో రోగులు నిల్చోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆసుపత్రిలో కోతులు, కుక్కల స్వైరవిహారం చేస్తున్నాయని మండి పడ్డారు. పర్మనెంట్ డాక్టర్ల స్థానంలో కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారని, వారు రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని వంగా వెంకట్ ఆరోపించారు. వేలకోట్ల రూపాయలు లాభాలు కూడపెడుతున్న కార్మికులకు ఆసుపత్రిలో సరైన వైద్యం అందించాలని, పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సేవలను మెరుగుపరచకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సెక్రటరీ వి.మల్లికార్జునరావు, శ్రీనివాస్, క్రిస్టఫర్, తోటరాజు, లక్ష్మీనారాయణ, రత్నం, శాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

బలరాం నాయక్ గెలుపుకై ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఇల్లందు

హస్తం గుర్తుకు ఓటేయాలని బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్స్ కౌన్సిలర్ సుదర్శన్ కోరి ఆధ్వర్యంలో బుధవారం 15వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీలను చిత్తూ చిత్తగా ఓడించాలని ఇందిరమ్మ రాజ్యం తేవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుమిత్ కోరి ఘని సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



నవతెలంగాణ-పాల్వంచరూరల్

భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ నేపథ్యంలో ఓ వ్యక్తి ఇంటి నుండి బయటికి వెళ్లి 24 గంటలు అయినా తిరిగి ఇంటికి చేరుకోక పోవడంతో కుటుంబ సభ్యులు గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధి జగన్నాథపురంకు చెందిన ధరావత్ బాబురావు (34) వృత్తిరీత్యా లారీ డ్రైవర్. మంగళవారం మధ్యాహ్నం బాబురావుకు భార్య శాంతితో గొడవ జరిగింది. ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తమకు తెలిసిన బంధువులు, స్నేహితుల ఇళ్లలో గాలించారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో బుధవారం గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శాంతి ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా



నవతెలంగాణ-పాల్వంచ

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా అధికారులకు సూచించారు. బుధవారం జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఎంపీ ఓలు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ, పోలింగ్ కేంద్రాలు నిర్వహించుచున్న గ్రామ సెక్రెటరీలతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల వద్ద టెంటు, మంచినీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ సౌకర్యం విధిగా ఏర్పాటు చేయాలని అందరూ ఎంపీడీవోలను ఆదేశించారు.

కొన్ని గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ఇంకా పురోగతిలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పూర్తి చేసి ఓటర్లు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, పనులను పూర్తి చేసి రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో రిపేర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో చేపట్టాలని, తాత్కాలిక మరమ్మత్తులు చేయరాదని హెచ్చరించారు.

ఎన్ఆర్ఈజీఎస్ వర్క్స్ జరుగుతున్న చోట చెరువుల నుండి సారవంతమైన మట్టిని రైతుల పొలాలలో ఉపయోగించుకొనుటకు వారి సొంత ఖర్చులపై మట్టి తీసుకువెళ్లలని అట్టి రవాణాకు గ్రామ కార్యదర్శి ఎక్కడ నుంచి మట్టి తీసి వెళుతున్నారు, ఎక్కడికి తీసుకెళ్తున్నారు అనే విషయం రసీదు ద్వారా తెలియజేస్తూ పంపాలని ఆదేశించారు. ఒకవేళ ఎక్కడైనా ట్రాక్టరు మట్టి రవాణా అక్రమ మార్గం ద్వారా జరుగుతున్నది అని పట్టుపడితే దానికి పంచాయితీ కార్యదర్శి పూర్తి బాధ్యతలు వహించవలసి ఉంటుందని, అతనిపైచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉపాధి హామీ పథకం పనులు జరిగే చోట ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని, ప్రచారం చేయడానికి వచ్చిన పార్టీ కార్యకర్తలను అనుమతించరాదని పనులు పూర్తయ్యాక సాయంత్రం సమయంలో ప్రచారం నిర్వహించవలసిందిగా వారిని కోరాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది అందరూ విధిగా ఎన్నికల నియామవళి ఆచరించి విధులు చేయాలని పోలింగ్ అనంతరం జూన్ 5 వరకు ఎన్నికల నియమావళి ఉన్నందున అందరూ జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడలో మహిళలు మూల స్తంభాలు

ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడలో మహిళలు మూల స్తంభాలు అని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. బుధవారం ఐ డిఓసి కార్యాలయంలో డిఆర్డిఓ, డిడబ్ల్యుఓ, మెప్మా వారి సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం లిస్వీప్‌లి ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళల అందరితో ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, దీనిని గమనించి అర్హులైన మహిళలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. డబ్బు, ఇతర ప్రలోభాలకు లొంగకుండా, మెరుగైన భవిష్యత్తు కోసం సమర్థవంతమైన నాయకులకు ఓటు వేయాలని ఆమె సూచించారు. అందుకే పోలింగ్ రోజైన మే 13ను సెలవుదినంగా ప్రకటించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా100 మంది మహిళలతో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, మెప్మా మహిళలు, ఐసిడిఎస్, ఐడిఓ సి లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న అభ్యర్థులను కలెక్టర్ అభినందించారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమముకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూయ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ విద్యాచందన, టిడబ్ల్యూఓ విజేత, పరిపాలన అధికారి గన్యా, మెప్మా పిడి రాజేష్, డిఆర్డిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేము ఓటు వేయము... వెలసిన ఫ్లెక్సీలు

- సమస్యలు తీర్చకుంటే ఓటు వేసేది లేదంటున్న గిరిజనులు



నవతెలంగాణ-కొత్తగూడెం

మా సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాలకు మేమెందుకు ఓటు వేయాలి....? అని ఏజెన్సీ గిరిజనులు అంటున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మేము పాల్గొనమని, పవిత్రమైన మా ఓటు వేయమని స్పష్టం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, గరిమెలపాడు చెందిన గిరిజనులు తమ ఓటు హక్కు వినియోగించుకోమని, మేము ఓటు వేయమని స్పష్టం చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో ఇది చర్చనీయాంశంగా మారింది. జిల్లా అధికార యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గరిమెళ్ళ పాడు ప్రజల సమస్యలు తెలుసుకుందామని ప్రయత్నం చేసింది. కానీ గత ప్రభుత్వాలు అన్యాయం చేశాయని.... ఎన్నిసార్లు విన్నవించుకున్నా పరిష్కారం చేయలేదని గిరిజనులు వాపోతున్నారు. వారు నివాసం ఉండడానికి కనీసం ఇంటి స్థలం కూడా కేటాయించని ప్రభుత్వాలకు మేమెందుకు ఓటు వేయాలని వారు మండిపడుతున్నారు. గత ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చాయని, పరిష్కరించకుండానే నిర్లక్ష్యం చేశాయని ఆరోపిస్తున్నారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఏజెన్సీ జిల్లాలో... ఏజెన్సీ మండలంలో... ఏజెన్సీ వాసులమైన మమ్మల్ని అధికారులు ప్రతిసారి మోసం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాజకీయ నాయకులు అన్యాయం చేస్తున్నారని గరిమెళ్ళ పాడు ఆదివాసి గిరిజనులు ఈసారి ఓటు వేయమంటూ నిరసన బాట పట్టారు. గరిమెలపాడులో ఐటీడీఏ ఏర్పాటు చేసిన నర్సరీ భూములు ఆదివాసి గిరిజనలు నుండే తీసుకున్నారని, ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాల్సిన పరిహారాలు నేటికీ చెల్లించకపోవడం, వారికి ఉపాధి కల్పిస్తామని చెప్పి ఉపాధి ఇవ్వడం లేదని అంటున్నారు. కనీసం నివాసాలు ఉండడానికి కూడా ఏజెన్సీ భూముల్లో గుడిసెలు వేసుకుంటే పీకి వేస్తున్నారని, భూమి హక్కులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల సమస్యలు తెలుసుకోవడానికి జిల్లా యంత్రాంగం, అధికారులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గరిమెళ్ళపాడు ఆదివాసి గ్రామాన్ని గురువారం సందర్శించనున్నారు. గతంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఇదే విధంగా ఓటు వేయమని నిరసన వ్యక్తం చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆనాటి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు గ్రామాన్ని సందర్శించి వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వాపోతున్నారు. ఇప్పటి వరకు ఎన్నోసార్లు గరిమెళ్ళ పాడు ఆదివాసి గిరిజనుల మొరపెట్టుకున్న పరిష్కారం లేకుండా పోయిందని అంటున్నారు. ఐదేళ్ల తర్వాత మరోసారి సమస్యల పరిష్కారం కోసం ఓటును బహిష్కరించి నిరసన బాట పట్టిన గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని మేధావులు, ప్రజలు, పలు రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

సింగరేణి వ్యాప్తంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి వ్యాప్తంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కార్మికుల సమస్యలపై బుధవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జీ.ఎం (ఐఆర్ అండ్ పిఎం) హనుమంతరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మణుగూరు ఏరియాలో ఎం.వి.డ్రైవర్స్, ఈ.పి.ఆపరేటర్స్‌గా తాత్కాలికంగా కార్మికులను వాడుకోవడాన్ని, ఎటువంటి గ్రేడ్ ఇవ్వకుండా సింగరేణి కంపెనీ జారీ చేసిన సర్క్యూలర్‌ని వెనక్కి తీసుకొని, నోటిఫికేషన్ ద్వారా మాత్రమే ఎంవి.డ్రైవర్స్, ఈపి.ఆపరేటర్స్ రిక్రూట్మెంట్ చేసుకోవాలన్నారు. కొన్ని ఏరియాలలో డంపర్లకు టైర్లు, కొత్త టైర్లు, డోజర్లు, గ్రేడర్లు సరిచేయించాలని లేదా కొత్త ఎక్విప్మెంట్ తెప్పించాలని పేర్కొన్నారు. సింగరేణి హాస్పిటల్స్‌లో కార్మికులకు సరైన వైద్యం అందక కార్పొరేట్ హాస్పిటల్స్‌లో రిఫర్ చేసినప్పుడు డబ్బులు కడితే తప్ప వైద్యం చేసే పరిస్థితి లేదని, హాస్పటల్ వైద్యంపై తగిన సిబ్బందిని ఏర్పాటు చేసి పర్మినెంట్ డాక్టర్ల నియమించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ డ్యూటీకి వెళ్లిన వారికి కోల్ ఇండియాలో మాదిరిగా ఓడి క్రింద పరిగణించి ట్రాన్స్‌పోర్టు అలవెన్సు అండ్ డియర్నెస్ అలవెన్సులతోపాటు ఓవర్ టైం కూడా చెల్లించాలని, పోలింగ్ తరువాత రోజు 14వ తేదీన కూడా ఓడి చెల్లించాలని కోరారు. కోల్ పిల్లర్స్‌గా 8 గంటల డ్యూటీ సమయానికి కనీసం 7 గంటల నుండి 7:30 గంటలు యంత్రాలు నడుపుతున్నటువంటి ఇపీ ఆపరేటర్స్ మొదటగా నడిపే భారీ యంత్రం(బేసిక్ ఎక్విప్మెంట్) 60 టన్ డంపర్ " ఏ" గ్రేడ్ మిషనరీ కావున " ఏ" గ్రేడ్ వచ్చే వరకు ఈ.పి. ఆపరేటర్స్‌కు టైం బాండ్ ప్రకారంగా గ్రేడ్ ఇచ్చి ఉత్సాహంగా పనిచేసే విధంగా సహకరించాలన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా డి-గ్రేడ్ నుండి సి-గ్రేడ్, సి-గ్రేడ్ నుండి బి-గ్రేడ్ రాక సీనియార్టీ పరంగా, ఆర్థికంగా నష్టపోతున్న వారికి న్యాయం చేసి బ్యాక్ డేట్ తో గ్రేడ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-2 అధ్యక్ష, కార్యదర్శులు వినయ్, కుంట ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, శివ కుమార్, వక్కీల్ పల్లి మైన్ ఫిట్ కార్యదర్శి శ్రావణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంటే భరోసా, సంక్షేమం

- జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత



నవతెలంగాణ-బూర్గంపాడు

బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని భారీ మెజారిటీతో గెలిపించాలని, బీఆర్ఎస్ అంటేనే భరోసా అని, సంక్షేమ అపర భగీరథుడు మాజీ సీఎం కేసీఆర్ అని జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. బుధవారం బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామపంచాయతీలో ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించాలని కోరుతూ జెడ్పీటీసీ శ్రీలత ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే భ్రష్టు పట్టించిందన్నారు. తెలంగాణ హక్కులను కాపాడే పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి మహబూబాబాద్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం కావడంతో ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మోరంపల్లి బంజర గ్రామ శాఖ అధ్యక్షులు కైపు ఖగేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు చేతుల పెద్ద వీర్రాజు, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, బత్తుల రామ కొండారెడ్డి, కామసాని వెంకటేశ్వర్లు, బండారు సోమయ్య, మాజీ వార్డ్ నెంబర్‌లు కామిరెడ్డి పద్మ మేడం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి..ఇండియా కూటమిని గెలిపించండి..



నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి

బీజేపీని ఓడించండి..ఇండియా కూటమిని గెలిపించండి అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య పిలుపునిచ్చారు. బుధవారం బావోజీతండా గ్రామ పరిధిలో వాంకుడోత్ అమర్ సింగ్ అధ్యక్షతన సీపీఐ(ఎం) లక్ష్మీదేవిపల్లి మండలం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బీజేపీని ఓడించి, ఇండియా కూటమిని బలపరచాలని కేంద్రంలో వున్న బీజేపీ ప్రభుత్వం రైతులను అణిచి వేయాలని కఠినంగా అనేక నల్ల చట్టాలను తీసుకుని వస్తే ఆ చట్టాలను రద్దు అయ్యేలా మన రైతు సంఘం ద్వారా పోరాటం చేసి సాధించుకున్నాం అని తెలిపారు. భవిష్యత్ కాలంలో మన బతుకులు మారాలంటే బీజేపీని ఓడించాలని, అందుకే మనం ఇండియా కూటమిని బలపరచాలని అందుకే మనం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, పార్టీ మండల కార్యదర్శి నాగేశ్వరరావు, మండల కమిటీ నాయకులు కోబల్, ధరావత్ వెంకన్న, తేజ వెంకన్న కరణం వీరభద్రం, వెంకటేశ్వర్లు, లాకావత్ కుమార్, విజయ్, రామ్ కోటి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

'నామ గెలుపుతోనే అభివృద్ధి'

నవతెలంగాణ-జూలూరుపాడు

నామ గెలుపుతోనే జిల్లాలో అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. జూలూరుపాడు మండలంలోని పలు గ్రామపంచాయతీలో ఆయన బుధవారం ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపు ఆకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొని లోక్‌సభ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు యదళ్ళపల్లి వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకటరామారావు, భూక్యా సేవా, చింతలతండా మాజీ సర్పంచ్ భూక్యా రాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సమస్యలు ఉండొద్దు

- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్, ఎంపీడీవో

నవతెలంగాణ-బూర్గంపాడు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి సమస్యలు ఉండొద్దని బూర్గంపాడు తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం సారపాకలోని మదర్ థెరిస్సా, బిపిఎల్ స్కూల్లో ఏర్పాటుచేసిన196, 197, 198, 199, 200, 201, 202, 203, 204, 205, 206, 201 ,పోలింగ్ కేంద్రాలను వారు ఆకస్మికంగా సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, మంచినీటి వసతి, బాత్రూం తదితర సౌకర్యాలు కల్పించాలని, ఓటువేసేందుకు వచ్చిన ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయొద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీల్ శర్మ, ఆర్ఐలు ముత్తయ్య, నర్సింహారావు, ఈవో కంది మహేష్, జూనియర్ అసిస్టెంట్ అరుణ, బీఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించండి'

నవతెలంగాణ-పాల్వంచ

ప్రజాస్వామ్యం సెక్యులరిజం పరిరక్షణకు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కోరారు. సీపీఐ బలపరచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయం కాంక్షిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం పలు వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథం దేశంలో మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి భారీ మెజార్టీ సాధిస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మిత్ర పక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, వీ పద్మజ, శనగారపు శ్రీనివాసరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్ కుమార్, పాషా, వై వెంకట్రామయ్య, కోరే కృష్ణ, గాలి పద్మ, లక్ష్మి, జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని నేత కిరణ్



నవతెలంగాణ-పాల్వంచ

విద్యుత్ రంగంలో కార్మికుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేసిన నేత ఎన్.కిరణని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకిరెడ్డి నరసింహారావు అన్నారు. స్థానిక కేటీపీఎస్ సిఐటియు యూనియన్ కార్యాలయంలో వర్ధంతి సందర్భంగా ఆ చిత్రపటానికి పూలమాలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో కార్మికుల సంక్షేమం కోసం వారి సమస్యల పట్ల నిరంతర పోరాట నిర్వహించారని కార్మిక సంఘాలను ఐక్యం చేసి సమస్యల పట్ల పోరాటాలు నిర్వహించి విజయం సాధించిన ఘనత ఆయనదని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు సాంబశివరావు, దొడ్డ రవికుమార్, సత్య శేషయ్య, ముసలయ్య, పత్యం వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, రాజు, సంజీవరావు, నాగరాజు, త్రినాథ్, సత్యం, వెంకటేశ్వర్లు, పూర్ణ, కన్నయ్య, సాయికిరణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ను గెలిపించుకుందాం

నవతెలంగాణ-టేకులపల్లి

పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటుకు వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్‌లు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ(ఎం) మండలస్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ గెలుపు కోసం సీపీఐ(ఎం) కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న,పూనెం స్వామి,కుంజ రమేష్, దినసరి వీరాస్వామి, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సావిత్రి, గుమ్మడి ఎర్రయ్య, దనసరి సుదర్శన్, జోగ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
9
గురువారం | మే 09, 2024 | www.navatelangana.com



టీబీజీకేఎస్ మాజీ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మణుగూరు

టీబీజీకేఎస్ బ్రాంచ్ మాజీ ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర్ రావుతోపాటు 40 మంది వివిధ హోదాలకు చెందిన టీబీజీకేఎస్ బొగ్గు గని కార్మిక సంఘ సోదరులతో బుధవారం ఖమ్మం పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు ఆకర్షితుడై పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రాహూఫ్, డి వీరభద్రం, ఎస్‌విఎస్ఎన్ వర్మ, సిహెచ్‌వి రెడ్డి, బి.శివాజీ, ఎస్.రామారావు, ఎం.వి శ్రీను, ఇంతియాజ్ పాషా, విద్యాసాగర్, ఏరవి, టీఎస్ ప్రసాద్, కె.వీరమణ, జె లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-మణుగూరు

ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని బుధవారం మణుగూరులో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు సారెడ్డి పుల్లారెడ్డి, తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాలోత్ కవితను గెలిపించండి

నవతెలంగాణ- చర్ల

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న మాలోత్ కవితను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోయం రాజారావు, పోలిన లంక రాజు కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చర్ల సీఆర్ కాలనీ, కోడిపెగుంపు, సాలె బజార్, రాఘు థియేటర్ రోడ్డు, పోలీస్ స్టేషన్ ఏరియాలో మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీద కోదండరామయ్య, దొడ్డి తాతారావు, చింతా నాగబాబు, ఎస్‌డి అజీజ్, ఇరస వడ్ల రాము, దొడ్డి సూరిబాబు పాల్గొన్నారు.

సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి

- డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్

నవతెలంగాణ-మణుగూరు

సంక్షేమ విభాగ విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని సింగరేణి డీజీఎం పర్సనల్ మేనేజర్ ఎస్.రమేష్ అన్నారు. బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరం నందు డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్ అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన సంక్షేమ అధికారులు, పి.ఓ.ఏ లు, ఆయా డిపార్ట్మెంట్ల మినిస్టియల్ స్టాఫ్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యత కలదని అన్నారు. కావున, ఉద్యోగుల జీతభత్యాలు చెల్లింపు ప్రక్రియలో సంబంధిత సమస్యల పరిష్కరించడంలో సమస్యలు పరిష్కరించాలన్నారు. అర్హత గల ఉద్యోగుల ప్రమోషన్ పాలసీల అమలుకు పాటించవలసిన నియమ నిబంధనలు తెలియజేయాలన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో ఉద్యోగులకు సంబంధించిన టైమ్ బెండ్ అండ్ క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ పాలసీలు, పద్ధతులు గురించి సమీక్షించి పై ఆక్టివిటీల్లో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డివైపిఎం అవినాష్, ఎస్. శ్రీనివాస్, వి.రామేశ్వర రావు, మధు గురు ప్రసాద్, ఇతర మినిస్టియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ని గెలిపించండి

- నల్లపు దుర్గాప్రసాద్

నవతెలంగాణ-చర్ల



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్ చీమలమర్రి మురళీకృష్ణ కోరారు. బుధవారం మండుటెండలో సైతం చర్ల పట్టణ పరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు భద్రాచలం నియోజకవర్గం పార్లమెంట్ కో ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో చర్ల మండల పరిధిలోని పలు వార్డుల్లో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా గడప గడపకూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల మర్రి మురళి, తాటి రామకృష్ణ, శివ, తోట మల్ల వరప్రసాద్, ఈశ్వర్, బండి వేణు, సతీష్, రమేష్, శ్రీరామ్, సాగర్, పూర్ణ, మణికంత, రాకేష్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో వైరా నియోజకవర్గ సింగరేణి మండలం గాదేపాడు నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలోకి ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కేతు స్వప్నసూర్యకుమార్, ఉప సర్పంచ్ జబ్బ కోటమ్మతో పాటు మిగతా వార్డు మెంబర్లు , గ్రామస్తులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దాసరి దానియల్, జిల్లా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యస్.డి. హుస్సేన్, భూక్యా కళియా, దాసోజు రాజేంద్రప్రసాద్, యం.డి. అన్వర్ పాషా, ఎస్. భూషయ్య మత్స్యశాఖ అధ్యక్షులు కేళోతు పంతులు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినెట్టి పరశురాం కాంగ్రెస్ చేరిక

57వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తమ్మినెట్టి పరశురాం బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సమక్షంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి శీనన్న అభిమానులు తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోదీ

రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు షేక్ జానిమియ పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ, సీపీఐ(ఎం) బలపరిచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మార్కెట్, బస్ డిపో, బైపాస్ రోడ్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సీపీఐ జిల్లా సమితి సభ్యులు యానాల. సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

రేణుక చౌదరిని కలిసిన రామసహాయం



నవతెలంగాణ-ఖమ్మం

కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి బుధవారం నగరంలో విస్తృత ప్రచారం చేశారు. అందులో భాగంగా రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి నివాసానికి వెళ్లి.. మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రచార సరళిపై చర్చించారు.

విశ్రాంత ఉద్యోగి ఇంట అల్పాహారం..

రాధాకృష్ణ నగర్ లో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రాందాస్ కృష్ణమూర్తి నివాసానికి రఘురాం రెడ్డి వెళ్లి.. ఆప్యాయంగా పలకరించారు. ఉదయం వారి ఇంట అల్పాహారం స్వీకరించారు. అనంతరం పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో..ఖమ్మం పౌర సమితి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా రామ సహాయం రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మాట్లాడుతూ సంఘం కార్యకలాపాలకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎర్నేని రామారావు, పౌరసమితి ఆహ్వాన సంఘం బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.





మన్నెంలో ఊపందుకున్న ప్రచారం

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీ

- ప్రచారంలో కనిపించని కమలదళం...

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

మండే వేసవిలో అకాల వర్షంతో వాతావరణం చల్లపడ్డ ఓట్లు సమీపిస్తుండడంతో ఎన్నికల వాతావరణం మాత్రం ఒక్కసారిగా వేడెక్కుతోంది. మానుకోట పార్లమెంటు పరిధిలో బరిలో నిలిచిన ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేస్తే కమలం పార్టీ మాత్రం కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఓట్ల పండగకు మరొక నాలుగు రోజులే మిగిలి ఉండడంతో ఇటు అభ్యర్థులతో పాటు పార్టీల ముఖ్యనాయకత్వం కార్యకర్తల సమీకరించి బలాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇండియా బ్లాక్ మద్దతుతో పాటు బలమైన సీపీఐ(ఎం) మద్దతు చేకూరడంతో రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల క్యాంపియన్‌ను నిర్వహిస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐలు ఉమ్మడిగా గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించడంతోపాటు బూతు స్థాయిలో కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రచారంలో కాస్త ఎనుకబడినప్పటికీ బీఆర్ఎస్ సైతం తనదైన శైలిలో అభ్యర్థి మాలోత్ కవితతో పట్టణంలో రోడ్ షోతో పాటు వేకువ జామున వాకర్లను కలిసి ఓట్లను అభ్యర్థించే పనిలో నిమగ్నమైనారు. బీఆర్ఎస్‌లో ప్రధాన నాయకత్వం మొత్తం కాంగ్రెస్ గూటికి చేరడంతో ఎన్నికల ప్రచార భారం మొత్తం రావులపల్లి రాంప్రసాద్ పైనే పడిన నేపథ్యంలో గత అసెంబ్లీలో కారు పార్టీకి పోలైన ఓట్లు పార్లమెంటులో సైతం నిలబెట్టుకేందుకు సర్వశక్తులు అడ్డుతున్నారు.

కాంగ్రెస్‌కి ప్రధాన ప్రచార హస్త్రంగా ఐదు పంచాయతీలు

ఈ పార్లమెంట్ ఎన్నికలలో గెలిస్తే ఆంధ్రలో కలిసిన ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలుపుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరచడంతో ఆ పార్టీకి ఒక్కసారిగా సానుకూల వాతావరణం ఏర్పడింది. గత పది ఏళు _గా సీపీఐ(ఎం) సైతం పోరాడుతున్న సమస్య కావడంతో ఆ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఐదు పంచాయతీలను సాధించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నట్టుగా స్పష్టమవుతుంది. ఈ ప్రాంత ప్రజలు ప్రధానంగా కోరుకున్న ఐదు పంచాయతీల సమస్యను ఇటు బీఆర్ఎస్ గాని కమలం పార్టీ గానీ మేనిఫెస్టోలో తీర్చకపోవడంతో ఆ పార్టీ అభ్యర్థులలో కొంత నైరశ్యం నెలకొన్నది. దానికి తోడు గత అసెంబ్లీ ఎన్నికలలో తాత మధు నేతృత్వంలో కార్యకర్తలకు విచ్చలవిడిగా డబ్బులు పంచారనే ఆరోపణల నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికలలో ఏర్పడ్డ నిధుల కొరత ప్రభావం బీఆర్ఎస్ ప్రచారంపై స్పష్టంగా కనబడుతుంది. ఈ ప్రాంతంలో కనీస ప్రాధాన్యత కూడా కమలం పార్టీకి లేకపోవటంతో పాటు డివిజన్ ఈ ముక్కలుగా చేసిన పాపం కమలం పార్టీని వెంటాడటంతో ప్రచారాన్ని సైతం నిర్వహించడం లేదు. ఎన్నికల ఘడియలు దగ్గర పడుతున్న తరుణంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నువ్వా నేనా అన్నట్టు ప్రచారాన్ని నిర్వహిస్తున్నప్పటికీ అంతిమంగా వామపక్షాల మద్దతుతో మానుకోట హస్తగతం అవటం ఖాయమని తెలుస్తుంది.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పరిధిలోని రేమిడిచర్ల, కొత్తపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి బుధ వారం చేరారు. గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తం రాజు, ఎంపీటీసీ వెంకయ్య, కొత్త పాలెం గ్రామానికి చెందిన రామదండు తదితరుల కు కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, నాయకులు శీలం శ్రీనివాసరెడ్డి, బండారు నరసింహరావు, అనుమోలు కృష్ణారావు, సామినేని చెన్నకేశ్వరావు, మాజీ జడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ పాల్గొన్నారు.

ఖమ్మం కోర్టు టైపిస్ట్ దస్తగిర్ మృతి

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

ఖమ్మం కోర్టు ఆవరణలో టైపిస్ట్ గా పనిచేస్తున్న దస్తగిరి బుధవారం మరణించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఐలు రాష్ట్ర కార్యదర్శి, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, ఐఎల్ అధ్యక్షుడు షేక్ లతిఫ్, కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు, టీడీపీ లీగల్ సెల్ నాయకులు మువ్వా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ లీగల్ సెల్ బిచ్చాల తిరుమల రావు, కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు జమ్ముల శరత్ కుమార్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు వారి మరణం న్యాయవాదులకు తీరని లోటని, ఒక మంచి మిత్రుడుని కోల్పోయమని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

నవతెలంగాణ -బూర్గంపాడు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రతో కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని, కేసీఆర్ దెబ్బకు ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ చేస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బుధవారం మండలంలోని మోరంపల్లి బంజర్ సీనియర్ నాయకులు మేడం లక్ష్మీనారాయణరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవితలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ అమలుకాని హామీలను ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు గుణ పాఠం చెప్పేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రను చేపట్టి కాంగ్రెస్ కుయుక్తులను బయట పెట్టగా బెంబేలెత్తిన ప్రభుత్వం వెంటనే రైతు బంధు జమచేసిందన్నారు. ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక నివేదికలు తెప్పించుకున్న ప్రభుత్వానికి రైతులు, ప్రజలు కోపంతో రగిలిపోతున్నారని తెలుసుకుని కాంగ్రెస్ నాయకులు ఒక్కసారిగా అయోమయంలో పడ్డారని ఆయన అన్నారు. తాము చేసిన మోసం ఎంతోకాలం నిలవదని కాంగ్రెస్ నాయకులు గ్రహిం చారన్నారు. కాంగ్రెస్పై కోపంతో ఉన్న రైతులు, ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ ఇచ్చేలా ముందుకు -సాగుతున్నా రన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూ బాబాద్, ఖమ్మం ఎంపీ అభ్యర్థులు మాలోతు కవిత, నామా నాగేశ్వరరావు గెలుపు ఖాయమైందని ఆయన పేర్కొన్నారు

సమస్యలపై ప్రశ్నించే కవితను మరోమారు గెలిపించండి : మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

ప్రజాసమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో గొంతెత్తి ప్రశ్నించే ఎంపీ అభ్యర్థి మాలోతు కవితను మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. పార్లమెంట్లో ప్రజాసమస్యల పరిష్కారం కోసం కవిత కృషిచేస్తుందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో పినపాక నియోజకవర్గానికి అధిక నిధులు మంజూరు చేశామని, ప్రధానంగా పోడు సమస్యలతో బాధపడుతున్న పోడురైతులకు బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ పోడు పట్టాలివ్వగా అత్యధికం గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోడు రైతులకే వీటిని ఇవ్వడం జరిగిందన్నారు.

బీఆర్ఎస్ అభివృద్ధే తనను గెలిపిస్తుంది : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసు కువచ్చి అభివృద్ధి చేశానని, మరోమారు తనను గెలిపించినట్లయితే మరిన్ని నిధులు తీసుకువచ్చి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత అన్నారు. ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పార్లమెంట్లో వినిపించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, కార్యకర్తలు, నేతలు తన గెలుపు కోసం కృషిచేసి మరోమారు ఆశీర్వదించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ అధ్యక్షుడు బిక్కసాని శ్రీనివాసరావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ తోటమళ్ల సరిత, గ్రామశాఖ అధ్యక్షుడు ఖగేంద్రరెడ్డి, మండల నాయకులు పొడియం నరేందర్ పాల్గొన్నారు.





పోరిక బలరాం నాయక్‌దే గెలుపు

- మిగతా ఇద్దరికి ఘోరపరాజయం తప్పదు
- గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం పట్టణం పురవీధుల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టీజేఎస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొని జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బోగాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హామీలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్ల కాలంలో ఇక్కడి ప్రాంతానికి ఎంపీలుగా ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు సీతారాం నాయక్, మాలోత్ కవిత ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఆలోచన చేయలేకపోగా కేసీఆర్ ఇచ్చిన అబద్ధపు హామీలకు భజన చేస్తూ కాలాన్ని వెళ్లబుచ్చి భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేశారని అన్నారు. అలాంటి చేతగాని నాయకులు మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు అవసరం లేదని ఆయన అన్నారు. అభివృద్ధికి కేంద్ర బిందువు అయినటువంటి మాజీ కేంద్ర మంత్రివర్యులు బలరాం నాయక్‌ను భద్రాచల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు గుర్తున్నాయని ఆయన కేంద్ర మంత్రిగా ఉన్న టైంలోనే అభివృద్ధి అనేది పరుగులు పెట్టిందని, మరలా ఇప్పుడు ఎంపీ అభ్యర్థిగా బలరాం నాయక్ గెలుపుతోనే సాధ్యమవుతుందని ప్రజలందరూ కోరుకుంటున్నారని ఆయన అన్నారు.



ఈ ఎన్నికల ప్రచారంలో టిజెఎసి నాయకులు తిప్పన సిద్దులు, తాండ్ర నరసింహారావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, షాబీర్ పాషా, అన్నెం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులు పరిశీలించిన డీఆర్‌డీఓ

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

ఉపాధి హామి పనికి వచ్చే కూలీలు ఎండలు తీవ్రత దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలని ఉపాధి హామి అడిషనల్ డి.ఆర్.డి.ఓ రవి అన్నారు. మండల పరిధిలోని నర్సాపురం పంచాయతీలో గల పెద్దమ్మ చెరువులో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతున్న సందర్భంగా ఉదయం 6 గంటలకు పని ప్రదేశానికి వచ్చి 10 గంటలకు పని ముగించుకోవాలని అని అన్నారు. ఎవరైనా ఆరోగ్య పరంగా సమస్యలు ఉంటే పనికి రావద్దు అని వాతావరణం చల్లబడిన తరువాత పని దినాల పూర్తి చేసుకోవచ్చు అని ఎండల్లో పని చేస్తే ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని అన్నారు. పని ప్రదేశంలో టెంట్,మంచినీళ్ళు కూలీలకు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూసించారు .ప్రతి రోజూ 300 రూపాయలకు పని తగ్గకుండా కూలీలు పని చేసుకోవాలని చూసించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రమిళ, ఇసి వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ పద్మ పంచాయతీ కార్యదర్శి పాషా, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట భిక్షం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నామా గెలుపు కోసం నేతల ప్రచారం



ములకలపల్లి : ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ మండల పరిధిలోని తాళ్లపాయ పంచాయతీ రింగిరెడ్డిపల్లిలో కొండ్రు ముత్తేలు చెరువు, పొగళ్లపల్లి పంచాయతీ రాజుపేటలో ఎర్రచెరువుల్లో జడ్పీటీసీ సున్నం నాగమణి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావులు కలిసి ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ను ఓడించాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నామాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైటి రాజేష్, బైటి రాము, సూరం పుల్లారావు, పొక్కిలి రాజు, పూరేటి నర్సింహారావు, గూడపాటి సురేష్, గందూరి అనిల్, పొక్కిలి దానియేలు, ప్రమోద్, రావుల కృష్ణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి రెడ్డి
- రఘురామిరెడ్డి విజయం ఖాయం వైరా నియోజకవర్గ ఇన్‌చార్జీ విజయబాయి

నవతెలంగాణ-బోనకల్



ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి రెడ్డి మహిళలను కోరారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల, బోనకల్ గ్రామాలలో బుధవారం వైరా నియోజకవర్గ ఇన్చార్జి విజయభాయితో కలిసి మాధురి రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రఘురామరెడ్డికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మహిళలతో ప్రత్యేక నిర్వహించిన సమావేశాలలో మాధురి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ విజయం సాధించబోతుందని, ఖమ్మం అభ్యర్థి రఘురామరెడ్డి మెజార్టీ ఎంత అనేది తేలవలసి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసిందన్నారు. ప్రతి మహిళ ఆలోచించి రఘురామిరెడ్డికే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారా మహిళా శక్తిని నిరూపించాలని కోరారు.

రఘురామిరెడ్డి విజయం ఖాయం: విజయబాయి

కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయం ఖాయమని విజయబాయి అన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది అన్నారు. రఘురామిరెడ్డి విజయంతోనే జిల్లా అభివద్ధి జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ను ఓడించడానికి బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందాలు చేసుకున్నాయని విమర్శించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు కోటా రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, కాంగ్రెస్ నాయకులు భూక్య సైదా నాయక్, బండి వెంకటేశ్వర్లు, పిల్లలు మర్రి నాగేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, చిట్టా సత్యనారాయణ రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, దొప్ప కొరివి వీరభద్రం, కందికొండ శ్రీనివాసరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, షేక్ నజీర్, భూక్య జాలు, ఉప్పెర శ్రీను, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రమేష్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మోడీ భజన తప్ప.. కరీంనగర్‌కు ఏంకావాలో సంజయ్ అడగలేదు..

- వారణాసికి రూ.వందకోట్లు ఇచ్చిన ప్రధాని
- వేములవాడకు నయాపైసా ఇవ్వలేదు.. : బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి వినోద్‌కుమార్ విమర్శ



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'వేములవాడ బీజేపీ ఎన్నికల ప్రచార సభలో ఆ పార్టీ అభ్యర్థి బండి సంజయ్ ప్రధాని మోడీ జపం చేస్తూ భజన చేశారే తప్ప.. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గానికి, రాష్ట్రానికి ఏం కావాలో అడగలేకపోయారు. అభివృద్ధి కాంక్ష కాసింత కూడా లేని సంజయ్ ఈ ఐదేండ్ల పదవీకాలంలో ఐదుకొత్తలు కూడా తేలేదు. ఇప్పుడు ఆయన గెలుపు కోసం వచ్చిన మోడీ సైతం వారణాసికి రూ.వందకోట్లు ఇచ్చినట్టుగా.. దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడకు నయాపైసా ప్రకటించలేదు' అని బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెయ్యేండ్ల చరిత్ర ఉన్న వేములవాడ ఆలయానికి ఏవైనా అభివృద్ధి నిధులు ఇస్తారని తాను ఆశించానని, కనీసం ఆలయ ప్రతిష్ట గురించి ప్రస్తావించకుండా వెళ్లిపోవడం దురదృష్టకరమని అన్నారు. దేవుడి పేరుతో రాజకీయం చేసే బండి సంజయ్ కూడా వేములవాడ గుడి కోసం నిధులు ఇవ్వాలని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే వేములవాడ ఆలయ అభివృద్ధి జరిగిందని, పక్కనే ఉన్న 32 ఎకరాల గుడి చెరువును పునరుద్ధరించి ఎంతో అభివృద్ధి చేశామని చెప్పారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కేంద్రం ప్రసాద్ స్కీమ్‌ను తీసుకొస్తే ఉమ్మడి జిల్లాలోని వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం ఆలయాలకు ఒక సర్క్యూట్ జారీ చేయాలని కొట్లాడానని తెలిపారు. ఇక్కడకు ప్రధాని వచ్చినా ఒక్క హామీ దక్కలేదని, రాష్ట్రానికి నవోదయ విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల జాతీయ హోదా, ఇలా ఒక్క జాతీయ ప్రాజెక్టునూ అడగలేకపోయిన సంజయ్‌ని ప్రజలు ఎందుకు గెలిపించాలని ప్రశ్నించారు. మరోవైపు దేశంలో బీజేపీ సర్కారు రాదనే అసహనం ప్రధాని మొహంలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు గుంజుకునే హక్కు ఎవరికీ లేదని, వీటిపై కాంగ్రెస్, బీజేపీ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీలు ఎల్.రమణ, భానుప్రసాద్ రావు, మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరి శంకర్, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ సర్దార్ రవిందర్ సింగ్ ఉన్నారు.



ప్రజల కోసం

పనిచేసే వారినే ఎన్నుకోవాలి

- భువనగిరి అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపించండి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య, మల్లు లక్ష్మి, సాగర్

నవతెలంగాణ-నకిరేకల్/ మద్దిరాల/ఆలేరు టౌన్

ప్రజా సమస్యలపై పోరాడుతూ.. వారి కోసం పనిచేసే నేతనే ఎన్నుకోవాలని, అలాంటి నాయకుడు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సభ్యులు జి.నాగయ్య, మల్లు లక్ష్మి, తీగల సాగర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఇంటింటికీ తిరిగి ఓటు ప్రాధాన్యత, జహంగీర్ గురించి వివరించారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నకిరేకల్ పట్టణంలోని 2, 3 వార్డులలో నాగయ్య ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. సమస్యలపై పోరాడలేని అసమర్థులకు ఓటు వేయొద్దని నాగయ్య అన్నారు. పోరాడే వారికి ఓటు అనే ఆయుధాన్ని ఇస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల, చౌల్లతండా గ్రామాల్లో మల్లు లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి ప్రజలపై అనేక భారాలు పడుతున్నా పార్లమెంట్‌లో ప్రశ్నించేవారి వారి సంఖ్య తగ్గుతోందని, మెజార్టీ సభ్యులు పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాల గురించి ఆలోచించేవారని చెప్పారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కొనసాగుతున్న మోడీ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు.

అవకాశవాద పార్టీలను ఓడించండి

అవకాశవాద పార్టీలను ఓడించండని తీగల సాగర్ పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలోని కొలనుపాక రోడ్డు, సంతోషిమాత గుడి ఆవరణలో ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. డబ్బులు, కులం, మతం అడ్డుపెట్టుకొని వచ్చే అవకాశవాద పార్టీలను చిత్తుగా ఓడించి.. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అకాల వర్షానికి కుదేలైన రైతు

- తడిసి మొలకెత్తిన వేరుశనగ
- దళారులకు ధాన్యం అమ్మకాలు



నవతెలంగాణ-అశ్వారావుపేట

వ్యయ ప్రయాసలకోర్చి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే తరుణంలో అకాల వర్షాలకు తడిసి ముద్దవడంతో రైతు పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో రబీ పంటగా వరి 1500 ఎకరాల్లో, వేరుశనగ 1000 ఎకరాల్లో సాగు చేశారు. వరి కోసి కల్లాల్లో ఉంచగా, వేరుశనగను యంత్రాలతో వొన్ను చేసుకుంటు న్నారు. మంగళవారం మధ్యాహ్నం అరగంట పాటు గాలులతో కూడిన భారీ వర్షానికి కల్లాల్లో ఉన్న వరి ధాన్యం, పొలంలో ఉన్న వేరుశనగ పంట పూర్తిగా తడిచిపోయింది. దాంతో తడిచిన ధాన్యాన్ని రైతులు దళారులకు ఎంతోకొంతకు అమ్మకానికి పెట్టారు. తడిచిన వేరుశనగ పంటను తిరగేసి ఆరబెడుతు న్నారు. వరి ధాన్యం కాంటాలైన లోడింగ్ కాకపోవడంతో తడిసింది.

అకాల వానలతో అపార నష్టం : సత్తెనపల్లి వెంకటేశ్వరరావు, రైతు

ఎనిమిది ఎకరాల్లో వేరుశనగ వేశా. ఎకరానికి కౌలుతో సహా రూ.80 వేలు పెట్టుబడితో సుమారు రూ.7 లక్షలు వ్యయమైంది. గత మూడు రోజులుగా వేరుశనగ తీసి యంత్రం ద్వారా పంటను వేరు చేస్తున్నాం. మంగళవారం వచ్చిన అకాల వర్షానికి తడిసి మొలకెత్తే పరిస్థితి ఏర్పడింది. అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు గానీ రైతుల వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు.

'కమలం'.. కలవరం

- గౌరవప్రద ఓట్ల కోసం టీడీపీతో 'బేరం'
- ఆంధ్రాలో పొత్తును సాకుగా చూపి ఖమ్మంలో మద్దతుకు యత్నాలు
- తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు
- ఎన్నికలకు వారముండగా ఇప్పుడీ మద్దతేంటని ప్రశ్న
- అసెంబ్లీ తరహాలోనే కాంగ్రెస్‌తోనే అంటున్న మెజార్టీ క్యాడర్



ఖమ్మంలో బుధవారం బీజేపీ, టీడీపీ నిర్వహించిన ర్యాలీలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు రామనాథం, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తదితరులు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో 'కమలం' శ్రేణుల్లో కలవరం నెలకొంది. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల కన్నా కమ్యూనిస్టు, కాంగ్రెస్ కోటగా చెప్పుకునే ఖమ్మంలో పాగా వేయాలని ఆ పార్టీ ఎత్తుగడ వేసింది. ఇందుకోసం సంపన్నుడైన తాండ్ర వినోద్‌రావును అభ్యర్థిగా ఎంచుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని ప్రకటించడం ఆలస్యమయ్యే సరికి.. రకరకాల అంచనాలతో ఉత్సాహంగా ప్రచారం నిర్వహించింది. ఒక దశలో ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న నామ నాగేశ్వరరావును తమవైపు తిప్పుకోవాలనే ప్రయత్నాలూ బీజేపీ నాయకత్వం చేసింది. ఎలాంటి పొత్తులు లేకుండానే ఒంటరిగా బరిలో ఉంటామన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. ఇప్పుడు ఖమ్మంలో టీడీపీతో జట్టు కట్టేందుకు నియోజకవర్గ నాయకత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుంది. గౌరవప్రదమైన ఓట్లు దక్కాలంటే ఏదో ఒక పార్టీతో జత కట్టక తప్పని స్థితిలో ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులను సాకుగా చూపి టీడీపీని తమ వైపు తిప్పుకునే యత్నాలు చేస్తోంది.

"రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సిద్ధాంతాన్ని నమ్మిన బీజేపీ లోక్‌సభ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ఏ పార్టీ మద్దతు లేకుండానే ఖమ్మంలో కాషాయ జెండా ఎగురవేస్తానని ప్రకటించారు. చివరకు గౌరవప్రద ఓట్లు దక్కితే చాలనే స్థాయికి వచ్చారు. ఒంటరిగా వెళ్తే కనీస ఓట్లూ రావని ఎన్నికలు వారం ఉండగా టీడీపీ ఆఫీస్ మెట్లెక్కారని తెలుగు తమ్ముళ్లు విమర్శిస్తున్నారు. ఆయనిచ్చే ఎంగిలి డబ్బులకు ఆశ పడేవాళ్లం కాదంటున్నారు ఆ పార్టీ నాయకులు. తమకూ రాజకీయాలు తెలుసని టీడీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు అంటున్నారు." ఈ అంశం తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలకు దారితీసింది.

ఎన్నికలకు సరిగ్గా వారం ఉండనగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయానికి మంగళవారం వెళ్లిన బీజేపీ నాయకత్వం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అధికారికంగా మద్దతు కోరింది. పనిలో పనిగా బుధవారం టీడీపీతో, బీజేపీ కలిసి ఖమ్మంలో ర్యాలీ తీసింది. దీనికి టీడీపీ మెజార్టీ నాయకత్వం, కేడర్ దూరంగానే ఉంది.

బీజేపీతో పొత్తుకు మెజార్టీ టీడీపీ క్యాడర్ విముఖత

బీజేపీతో పొత్తుకు మెజార్టీ టీడీపీ క్యాడర్ విముఖత వ్యక్తం చేస్తోంది. జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం గ్రూపు మినహా మిగిలిన వారు దీనిపై విముఖతతోనే ఉన్నట్టు తెలుస్తోంది. బీజేపీతో కలిసి టీడీపీ ఆఫీస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు సహా సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం ఇన్‌చార్జీలు దూరంగానే ఉన్నారు. మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి రామనాథంతో పాటు వైరా, పాలేరు ఇన్‌చార్జీలు చెరుకూరి చలపతిరావు, కొండబాల కరుణాకర్ మాత్రమే హాజరయ్యారు. బుధవారం ఖమ్మంలో నిర్వహించిన ర్యాలీలో రామనాథం మినహా మిగిలిన వారు కనిపించక పోవడం గమనార్హం. అశ్వారావుపేట ఇన్‌చార్జి స్వామి బీజేపీతో కలిసేది లేదని పత్రికాముఖంగా ప్రకటించారు. ఇంకా మెజార్టీ నాయకత్వం కూడా ఇదే అభిప్రాయంతో ఉంది. టీడీపీ జిల్లా వాట్సాప్ గ్రూప్‌లో వివిధ హెూదాలో ఉన్న అనేక మంది బీజేపీతో పొత్తును వ్యతిరేకిస్తున్నారు. వినోద్‌రావు ఇచ్చే డబ్బులకు ఆశపడి తమ పార్టీలో కొందరు ఎన్నికలు వారం ఉన్నాయనగా బీజేపీతో కలిసి వెళ్తున్నారని.. దీనికి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆదేశాలు ఉన్నట్టు 'మసిపూసి మారేడు కాయ' చందంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

కాంగ్రెస్ వైపే మెజార్టీ క్యాడర్ మొగ్గు..

ఖమ్మం లోక్‌సభ పరిధిలో టీడీపీకి 50వేలకు పైగా కచ్చితమైన ఓటు బ్యాంక్ ఉంది. వీరిలో 80శాతం మందికి పైగా కాంగ్రెస్‌తోనే కలిసి వెళ్లాలనే అభిప్రాయాన్ని వివిధ సందర్భాల్లో వెలిబుచ్చుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి వెళ్లిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థిత్వం ఖరారు అయిన వెంటనే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా టీడీపీ కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరారు. ఐదారు రోజుల క్రితం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సైతం టీడీపీ కార్యాలయాన్ని సందర్శించి తన రాజకీయ ప్రస్థానం ఇక్కడి నుంచే ప్రారంభమైందని.. తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. సీపీఐ(ఎం), సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి సపోర్టుగా నిలవాలనే అభిప్రాయంతో మెజార్టీ టీడీపీ కేడర్ ఉన్న విషయాన్ని పసిగట్టిన బీజేపీ నాయకత్వం ఎలాగైనా ఆ పార్టీ ఓట్లను తమ వైపు తిప్పుకోవాలనే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. రాష్ట్రంలో ఎక్కడా లేనిది బీజేపీ ఖమ్మంలోనే తమతో కలవాలని ఒత్తిడి చేస్తుండటాన్ని టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఆంధ్రా రాజకీయాలతో ముడిపెట్టి తమను లొంగదీసుకోవాలనే ప్రయత్నాలను మెజార్టీ నాయకత్వం, కేడర్ వ్యతిరేకిస్తోంది. మోడీ మార్కు రాజకీయాలు ఖమ్మంలో సాగవని, ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

రాజ్యాంగ సంస్థలే ఆయుధాలుగా రాజకీయాలు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో బీజేపీని ఓడించాలి : సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు



నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

దేశంలో రాజ్యాంగ సంస్థలనే ఆయుధాలుగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారని, రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర జరుగుతోందని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు అన్నారు. భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ చైతన్యవంతమైన ప్రాంతమని, ఎర్రజెండా నాయకత్వంలో దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిన గడ్డ అని అన్నారు. అదే స్ఫూర్తితో బీజేపీని గద్దెదించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేట్‌లోకి వదలడంతో సామాన్యుడి బతుకు భారమైందన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకొచ్చాక దళితులు, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. కార్మిక వర్గంపై బీజేపీ యుద్ధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల పాలనలో లక్ష మందికిపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, స్వామినాథన్ సిఫారసులు అమలుపై అడుగు కూడా ముందుకు వేయలేదని అన్నారు. తెలంగాణలో నల్లమలపై కేంద్రం కన్ను పడిందని చెప్పారు. అటవీ హక్కుల ప్రకారం గిరిజనులకు హక్కుపత్రాలు ఇవ్వలేదన్నారు. మణిపూర్‌లో గిరిజన మహిళలపై దారుణ ఘటనలు జరిగినా ప్రధాని మోడీ స్పందించలేదని విమర్శించారు. దేశంలో అత్యంత అవినీతి పార్టీగా బీజేపీ మారిందన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వాదులు, మేధావులు అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే మోడీ ప్రభుత్వం దేశద్రోహులుగా చూపుతూ వారిని జైళ్లలో పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే బడ్జెట్ కేటాయింపులపై కూడా చర్చ లేదని, అలాంటి బీజేపీ నాయకులను గెలిపించడం అంటే ప్రజాస్వామ్యాన్ని చేతులారా నియంతలకు అప్పజెప్పడమేనని అన్నారు. మతోన్మాద బీజేపీని ఓడించి ప్రజా గొంతుక.. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం పోచంపల్లి మండలానికి చెందిన సీపీఐ నాయకులు సీపీఐ(ఎం) ప్రజాసంఘాల్లో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, వెంకటేష్, కూరపాటి రమేశ్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, నాయకులు పగిళ్ల లింగారెడ్డి, కోడే బాలనర్సింహ, కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు కుంభం జనార్దన్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

12 ఎంపీ స్థానాలిస్తే మళ్లీ కేసీఆర్‌దే హవా..

- ఆరు నెలల్లో రాష్ట్రంలో పెను మార్పులు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ-కల్వకుర్తి/అచ్చంపేట

పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్రంలో 12 ఎంపీ స్థానాలలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే మళ్లీ కేసీఆర్‌దే హవా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా బుధవారం కల్వకుర్తి, అచ్చంపేటలో నిర్వహించిన రోడ్ షోల్లో కేటీఆర్ ప్రసంగించారు. ఆరు నెలల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించ బోతున్నాయని చెప్పారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ బడేభాయి, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చోటాభాయి మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కాలేదన్నారు. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం ఇవ్వకున్నా హామీలన్నీ అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. పచ్చి అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్‌ను ఎన్నికల్లో ఓడించాలని కోరారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ఇప్పటికీ దిక్కులేదని అన్నారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్టుగా రేవంత్ రెడ్డి తారీకు మారుస్తారని, రైతులకు రూ. [illegible] అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే పాను డబ్బా నడపడం కాదని ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి పోతాడని ఆరోపించారు.

ప్రవీణ్ కుమార్‌ను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి గౌరవం పెరుగుతుందని, అభివృద్ధిలో ముందుంటుందని అన్నారు. గురుకులాల కార్యదర్శిగా లక్షలాదిమంది విద్యార్థులకు సేవ చేసిన వ్యక్తి ప్రవీణ్ కుమార్ అని, అచ్చంపేట ప్రాంతంలో చదువుకున్న వ్యక్తికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకుండా తెలంగాణ సాధించిన కేసీఆర్ పక్కన నిలబడి మీ ముందుకు వచ్చాడన్నారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోతే మరిన్ని ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.

మోడీ పాలనలో దేశంలో 2 కోట్ల ఉద్యోగాలు రాలేదని, బీజేపీకి మత విద్వేషం తప్ప, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మతం పేరుతో విషం చిమ్ముతున్న బీజేపీకి ఓటు వేయొద్దని సూచించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పార్టీకి వెన్నుపోటు పొడిచి బీజేపీలో చేరారని, బీఆర్ఎస్ ఆయనకు ఏం తక్కువ చేసిందని పార్టీ వీడారో అచ్చంపేట ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దవుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రిజర్వేషన్లు కోల్పోతారని చెప్పారు. రిజర్వేషన్లు రద్దు చేస్తానన్న మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజు, మున్సిపల్ చైర్మెన్ నరసింహ గౌడ్, నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పచ్చి మాంసం తినే పులి

స్తోత్రాలు వల్లించినట్టుంది

- అబద్ధానికి, అవినీతికి అంగిలాగేస్తే సంజయ్.. కుర్తా వేస్తే మోడీ
- అవినీతి పరులంతా బీజేపీలో చేరగానే పునీతులవుతారు.. : రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

"ప్రధాని మోడీ వేములవాడ రాజన్న సాక్షిగా.. పచ్చిమాంసం తినే పులి స్తోత్రాలు వల్లించినట్టు గా కాంగ్రెస్‌పై అబద్ధాల ప్రచారం చేసి జారుకున్నారే తప్ప.. ఇక్కడి ప్రజల కోసం ఒక్క హామీ ఇవ్వలేదు.. కనీసం అభివృద్ధి సోయి లేని బీజేపీ అభ్యర్థి కూడా మోడీ భజనతోనే సరిపెట్టుకున్నారు. రక్షణ రంగంలో ఆయుధాలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని మాట్లాడిన మోడీ అబద్ధాలకు హద్దు లేదా? అబద్ధానికి, అవినీతికి అంగిలాగేస్తే బండి సంజయ్, కుర్తా పైజామా ఇస్తే నరేంద్ర మోడీ" అంటూ రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. వేములవాడలో బుధవారం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం మోడీపైనా, బండి సంజయ్‌పైనా విమర్శలు గుప్పించారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేశామన్న మోడీ అక్కడ శాంతి నెలకొందా? అనేది చెప్పాలని, నిజంగా అక్కడ శాంతి నెలకొంటే బీజేపీ ఎందుకు ఎన్నికల్లో పోటీ చేయలేదని ప్రశ్నించారు. కాశ్మీర్‌లో మూడు లోక్‌సభ సీట్లు ఉంటే.. ఒక్క సీటులోనూ అభ్యర్థిని పోటీలో పెట్టకుండా పారిపోయింది వాస్తవం కాదా? అని నిలదీశారు. రాజకీయాల కోసం రక్షణ బలగాలను వాడుకున్న ద్రోహ చరిత్ర మీదంటూ విమర్శించారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన విద్యుత్ కెపాసిటీ కేవలం 1300 మెగావాట్లని, దాన్ని 4 లక్షల మెగావాట్లకు పెంచింది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, కరెంటు, హరిత విప్లవం, రైతులకు బ్యాంకు లోన్లు, సబ్సిడీ, కనీస మద్దతు ధర వంటి ఏర్పాట్లు చేసి 40 కోట్ల ఎకరాలు సాగయ్యే స్థితికి దేశాన్ని తెచ్చామని తెలిపారు. తిండి గింజల దిగుమతి నుంచి అన్నపూర్ణ దేశంగా మార్చామని చెప్పారు. కానీ, అవినీతికి మారు పేరుగా ఉన్న బీజేపీ ఈడీ, సీబీఐ విచారణ జరుగుతున్న నేతలు తమ పార్టీలో చేరగానే పునీతులను చేస్తున్నారని విమర్శించారు. ఆదర్శ స్కాం ఆద్యుడు అశోక్ చవాన్‌కు రాజ్యసభ సీటు, కోల్ స్కాం కింగ్ పిన్ మధు కోడాకు, రూ.70 వేల కోట్ల ఇరిగేషన్ స్కాంలో ఉన్న అజీత్ పవార్ సతీమణికి, ఢిల్లీ లిక్కర్ కేసు అప్రూవర్ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి లోక్‌సభ సీటు ఇచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఆంధ్రా మాల్యాలుగా పేరున్న సీఎం రమేష్‌కు ఎంపీ టికెట్, సుజనా చౌదరికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని, ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోని అవినీతిపరులంతా బీజేపీలో చేరగానే కేసులు ఎత్తివేసిన చరిత్ర ప్రధాని మోడీదని అన్నారు. కరీంనగర్‌కు ఒక్క జాతీయ ప్రాజెక్టు, కంపెనీ ఇవ్వకున్నా.. తనకు టికెట్ వస్తే చాలన్నట్టు ఎప్పుడూ మోడీ జపం చేయడం తప్ప సంజయ్ ఏం చేశారని ప్రశ్నించారు. పరస్పర డబ్బా తప్ప.. ఆత్మస్తుతి, పరనిందలతో పూట గడుపుకుంటున్న మోడీకి, ఇక్కడ సంజయ్‌కి ఓటమి తప్పదని హెచ్చరించారు.

రైతులన్నా, రాష్ట్రమన్నా.. ప్రధానికి లెక్కలేదు

(మొదటిపేజీ తరువాయి)

చూస్తున్నారని, మరొక్కసారి చెప్తున్నా. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలని, బజార్ల దేవుడి ఫొటో పెట్టి ఓట్లు అడిగేవాడిని బిచ్చగాడు అంటారని ఎద్దేవా చేశారు. ధర్మాన్ని కాపాడుకోవాలన్నా, రైతుల సమస్యలు తీర్చుకోవాలన్నా, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

6వ తేదీనే రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు

రైతు భరోసా నిధులు వస్తలే అని కేసీఆర్ అంటున్నాడని, 9వ తేదీలోగా వేయకపోతే అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలని, వేస్తే తాను ముక్కురాస్తానని కేసీఆర్ సవాల్ విసిరారని, 9వ తేదీ కాదు.. 6వ తేదీనే రాష్ట్రంలో ఉన్న 69 మంది లక్షల రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు వేశామని తెలిపారు. సవాల్ విసురుడు కాదు.. సవాల్ మీద నిలబడాలని అన్నారు. రైతుభరోసా నిధులు వేసినం.. రైతుల ఖాతాల్లో చూడండి. మాట ఇస్తే.. తల తెగిపడ్డా వెనక్కు తీసుకోనని స్పష్టంచేశారు. ఎన్ని కేసులు పెట్టినా.. జైలుకు పంపినా నిటారుగా నిలబడి కొట్లాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చినట్టు తెలిపారు. హరీశ్‌రావు రైతు రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని, పంద్రాగస్టులోగా చేస్తానని మాట ఇచ్చినట్టు చెప్పారు. కానీ హరీశ్‌రావు చేయలేవని అంటున్నాడని, పంద్రాగస్టున దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టు రైతులకు నిధులు వేసి సిద్దిపేటకు పట్టిన శనీశ్వర్‌రావును వదిలిస్తానని స్పష్టం చేశారు. నాయకులు వచ్చి రైతు సమస్య పరిష్కరిస్తామని, కొట్లాడుతామని అంటున్నారని, జీవన్‌రెడ్డి స్వతహాగా రైతు అని, చీకటి పడితే ఎక్కడున్నా ఇంటికి వెళ్లి సాగు పనులు చూసుకుంటుండేవాడని తెలిపారు. ఆయనకు మించి రైతుల గురించి ఇంకా ఎవరికి ఎక్కువ తెలుసని ప్రశ్నించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు చేస్తే.. హర్యానా, పంజాబ్ నుంచి లక్షలాది మంది రైతులు మోడీ మెడలు వంచారని గుర్తుచేశారు. అలాంటి తెగువ నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంత రైతులకు ఉందని, ఆత్మగౌరవం కోసం ఆఖరి వరకు కొట్లాడుతారని అన్నారు. కాబట్టి రైతు పక్షపాతి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్నర్ మీటింగ్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్వర్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

- ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట మోడీ తప్పుడు ఆరోపణలు చేశారని వినతి
- కాళేశ్వరం కామెంట్లపైనా కంప్లైంట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని మోడీపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. బుధవారం కరీంనగర్‌లో జరిగిన సభలో ప్రధాని తప్పుడు ఆరోపణలు చేశారని ఆ పార్టీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మెన్ జి.నిరంజన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో నాణ్యతా లోపాలు, అవినీతిపై కాంగ్రెస్ ఎలాంటి చర్యలు తీసుకోలేదంటూ మోడీ చేసిన ఆరోపణలను ఖండించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి కాళేశ్వరానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. విజిలెన్స్, న్యాయ విచారణలు కొనసాగుతున్నాయనీ, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాస్తవాలు తెలుసుకోకుండా ప్రధాని నిరాధారమైన ఆరోపణలు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారని పరోక్షంగా రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ పై ప్రధాని వ్యక్తిగత దూషణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక ఆర్ ఇక్కడ వసూలు చేసి ఢిల్లీలోని మరో ఆర్‌కి పంపుతున్నారన్నారని కాంగ్రెస్ నాయకుల ప్రతిష్టను దెబ్బతీసేలా మోడీ విమర్శలు చేశారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రమాదం పొంచివుందనీ, ఆయా వర్గాలకు చెందిన రిజర్వేషన్లను ముస్లింలకు బదిలీ చేశారంటూ మోడీ తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ప్రధానీ చేసిన వ్యాఖ్యలను గమనించి, ఆయనపై తగిన చర్య తీసుకోవాలని ఈసీని కోరారు.

మోడీకి రాహుల్ గుబులు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, పేద కుటుంబాల్లో వృద్ధ మహిళలకు నగదు బదిలీ వంటి హామీలను కూడా కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో చేర్చింది. కాగా భాగస్వామ్యపక్షమైన జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ రాసలీలల వీడియోలపై ప్రధాని ఇప్పటి వరకూ పెదవి విప్పలేదు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు టిక్కెట్ ఇస్తే విమర్శలొస్తాయని... ఆయన కుమారుడిని బీజేపీ పోటీకి దింపింది. ఇలాంటప్పుడు బీజేపీ తన మ్యానిఫెస్టోలో మహిళలకు ఎలాంటి హామీలు ఇవ్వగలదని ఆశించగలం? దేశంలో కులగణనను, సామాజిక-ఆర్థిక సర్వేను చేపడతామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. మోడీ మాత్రం తాను ఓబీసీననే విషయాన్ని ప్రతిపక్షం గుర్తించడం లేదని వాపోతున్నారు.

బీజేపీ దృష్టంతా '400 ప్లస్' పైనే

బీజేపీ తన ఎన్నికల ప్రచారాన్ని ప్రతిపక్షాలపై దాడికే పరిమితం చేస్తోంది తప్ప ప్రజా సమస్యలను పట్టించు కోవడం లేదు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం డిమాండ్ చేస్తుంటే ఆ పార్టీ తన మ్యానిఫెస్టోలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి నిర్దిష్ట ప్రణాళికను వివరించలేదు. ధరల పెరుగుదలను కూడా బీజేపీ నేతలు పట్టించుకోవడం లేదు. ఆ పార్టీ నాయకుల మాటలన్నీ '400 ప్లస్' పైనే. కాంగ్రెస్ పార్టీ కనీసం 272 సీట్లకు కూడా పోటీ చేయడం లేదని, అలాంటప్పుడు ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందని మోడీ ప్రశ్నించారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ 320 స్థానాల్లో పోటీ చేస్తోంది. మిగిలిన స్థానాలను ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు వదిలేసింది. అదే ఇప్పుడు మోడీని భయపెడుతోంది.



మామిడితో యమ్మీ.. యమ్మీ..

తియ్యటి మామిడి పండ్లంటే ఇష్టపడని వారుండరు. వేసవిలో మాత్రమే లభించే వీటి కోసం ఏడాదంతా ఎదురుచూస్తుంటాం. వీటితో కేవలం రుచే కాదు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. మార్కెట్లో దొరికే మామిడిపండ్లలో స్వచ్ఛమైనవి ఏవో గుర్తించి కొనుక్కోవాలి. అప్పుడే ఆరోగ్యానికి మంచిది. వీటిని అతిగా కూడా తినకూడదు. మామిడి పండ్లను నేరుగా తీసుకోవటమే కాదు.. నోరూరించే చాలా వెరైటీలను చేసుకోవచ్చు. అవేంటో ఒకసారి చూద్దాం..

మ్యాంగో మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు : మామిడి పండ్లు - రెండు, పాలు - 350 మి.లీ, పంచదార - ముప్పావు కప్పు, మ్యాంగో ఎసెన్స్ - పావు టీస్పూన్, జీడిపప్పు - 3 టేబుల్ స్పూన్లు, ఐస్ క్యూబ్స్ - 20

తయారీ విధానం : ముందుగా మామిడిపండ్లను పైన తొక్క తీసి.. గుజ్జును ముక్కలుగా కోసి ఓ బౌల్‌లోకి తీసుకోవాలి. వాటిని ఫ్రిడ్జ్‌లో ఓ గంట ఉంచాలి. ఇప్పుడు పాలను కాచుకుని.. వేడి చల్లారిన తర్వాత ఫ్రిడ్జ్‌లో పెట్టుకోవాలి. అవి కూడా పూర్తిగా చల్లగా ఉండాలి. ఓ అరగంట నానపెట్టిన జీడిపప్పును తీసుకోవాలి. జీడిపప్పు కేవలం ఆప్షనే. కానీ రుచి కావాలనుకున్నప్పుడు దీనిని స్కిప్ చేయకపోవడమే మంచిది. ఈ లోపు చక్కెరను మిక్సీ జార్‌లోకి తీసుకోవాలి. అది మెత్తగా పొడి అయ్యేవరకు గ్రైండ్ చేసి పక్కన పెట్టుకోవాలి.



మామిడి పండ్ల ముక్కలను ఫ్రిజ్‌లో నుంచి తీసి.. వాటిని బ్లెండర్‌లో వేసుకోవాలి. దానిలో చల్లని పాలు, పంచదార, మ్యాంగో ఎసెన్స్, ఐస్ క్యూబ్స్ వేసుకోవాలి. మ్యాంగో ఎసెన్స్ వల్ల మిల్క్ షేక్ మరింత రుచిగా మారుతుంది. మంచి ఫ్లేవర్‌నిస్తుంది. వద్దనుకునేవారు దానిని స్కిప్ చేయవచ్చు. తాగినప్పుడు మంచి ఫ్లేవర్ కావాలనుకుంటే మాత్రం కచ్చితంగా వేసుకోండి.

ఇప్పుడు హై స్పీడ్‌లో మిల్క్‌షేక్‌ను బ్లెండ్ చేయాలి. మామిడి ముక్కలు పూర్తిగా బ్లెండ్ అయి.. పాలు పూర్తిగా కలిసిపోయేలా బ్లెండ్ చేసుకోవాలి. దానిని గ్లాసులో పోసుకుని సర్వ్ చేసుకోవటమే. నానబెట్టిన జీడిపప్పు, మామిడి ముక్కలతో దీనిని సర్వ్ చేసుకుంటే అద్భుతంగా ఉంటుంది.

మ్యాంగో లస్సీ

కావలసిన పదార్థాలు : మామిడిపండ్లు - రెండు, పెరుగు - రెండు కప్పులు, యాలకుల పొడి - చిటికెడు, పిస్తా తరుగు - ఒక స్పూన్లు, చక్కెర - రెండు స్పూను.

తయారీ విధానం : బాగా పండిన మామిడి పండును తీసుకోవాలి. తొక్కను తీసి గుజ్జునంతా ఒక గిన్నెలో వేసుకోవాలి. దాన్ని స్పూన్‌తో బాగా కలపాలి. లేదంటే బ్లెండర్లో వేసి ఒకసారి మెత్తని పేస్ట్‌లా చేసుకుని ఒక గిన్నెలో వేసుకోవాలి. అందులో పెరుగు, చక్కెర, యాలుకల పొడి వేసి బాగా కలపండి. కాసేపు ఫ్రిడ్జ్‌లో ఉంచి బయటకు



తీయండి. పైన పిస్తా తరుగును చల్లండి. ఒక గ్లాసులో వేసుకొని తాగితే మ్యాంగో లస్సీ అదిరిపోతుంది. ముఖ్యంగా పిల్లలకు ఇది బాగా నచ్చుతుంది.

ఇడ్లీలు

కావలసిన పదార్థాలు : మామిడి పండు గుజ్జు- రెండు కప్పులు, నెయ్యి - రెండు టేబుల్‌స్పూన్లు, ఇడ్లీ రవ్వ - రెండు కప్పులు, చక్కెర



పొడి - అర కప్పు, యాలకుల పొడి - అర టీస్పూను, మిరియాల పొడి - పావు టీస్పూను, పెరుగు - అర కప్పు, పాలు - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, జీడిపప్పు - గార్నిష్‌కి సరిపడా

తయారీ విధానం : బాండీలో రెండు స్పూన్ల నెయ్యి వేసి జీడిపప్పుని దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఆ నేతిలోనే ఇడ్లీ రవ్వను సన్నని మంట మీద వేయించుకోవాలి. ఒక పెద్ద బౌల్‌లో మామిడి పండు గుజ్జు, చక్కెర పొడి, ఉప్పు, పెరుగు, యాలకుల పొడి, మిరియాల పొడి, వేయించిన ఇడ్లీ రవ్వ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని రెండు గంటల పాటు నానబెట్టాలి. రెండు గంటల తర్వాత ఈ పిండిలో కొద్ది కొద్దిగా పాలు పోస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి. ఇడ్లీ పాత్రకు నెయ్యి రాసుకుని పిండి వేయాలి. దోరగా వేయించిన జీడిపప్పు పలుకులను ఇడ్లీ పిండి పైన గార్నిష్ చేసుకోవాలి. 20 నిమిషాల పాటు చిన్న మంటపై వాటిని ఉడకనిస్తే ఎంతో రుచిగా ఉండే మామిడి పండు ఇడ్లీ రెడీ..! ఐదు నిమిషాల తర్వాత సర్వ్ చేసుకుంటే సరిపోతుంది.

ఐస్ క్రీమ్

కావలసిన పదార్థాలు : రెండు పెద్ద పండిన మామిడి పండ్లు, 1/2 లీటర్ పాలు, 200 గ్రా క్రీమ్, 100 గ్రాముల చక్కెర, 2 టేబుల్ స్పూన్లు



మొక్కజొన్న పిండి

తయారీ విధానం : ముందుగా పావు కప్పు పాలను సపరేట్‌గా తీసుకోవాలి. మిగిలిన పాలను పాన్‌లో పోసుకుని వేడి చేసుకోవాలి. పాలు మరిగే లోపు.. మామిడిపండు తొక్క తీసి.. ముక్కలు ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇప్పుడు ఆ ముక్కలను, పంచదారను కలిపి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. పాలు మరిగిన తర్వాత... ముందుగా పక్కన పెట్టుకున్న పాలలో మొక్కజొన్న పిండిని కలుపుకోవాలి.

మరుగుతున్న పాలలో మొక్కజొన్న పిండి కలిపిన పాలు వేసి 5-6 నిమిషాలు ఉండలు కట్టకుండా కలుపుకోవాలి. కొద్దిగా చిక్కగా అయిన తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. అది చల్లారిన తర్వాత అందులో మామిడికాయ గుజ్జు, క్రీమ్ వేసి బీట్ చేయండి. గాలి చొరబడని కంటైనర్‌లో ఐస్‌క్రీం కోసం తయారు చేసిన పేస్ట్‌ను నింపి, దానికి సన్నగా తరిగిన మామిడికాయ ముక్కలను వేయండి. కంటైనర్‌ను 7-8 గంటలు ఫ్రిజ్‌లో ఉంచండి. రుచికరమైన మ్యాంగో ఐస్ క్రీమ్ రెడీ.

జామ్

కావలసినవి కావలసిన పదార్థాలు : రెండు పెద్ద గుజ్జు మామిడి పండ్లు, 1/2 కప్పు పంచదార, మీరు కావాలనుకుంటే 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం వేసుకోవచ్చు.



తయారీ విధానం :

మామిడి పండు గుజ్జును మిక్సీలో మెత్తగా చేసుకోవాలి. ఇప్పుడు ఆ గుజ్జును పాన్‌లో వేసి 2 నిమిషాలు వేడి చేయాలి. తర్వాత పంచదార వేసుకోవాలి. కొద్దిసేపు ఉడికించుకున్నాక మిశ్రమం గట్టిపడుతుంది. తరువాత స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. కొద్దిగా చల్లారాక నిమ్మరసం పిండి మిక్స్ చేయాలి. పూర్తిగా చల్లారిన తర్వాత... గాలి చొరబడని గాజు కంటైనర్‌లో పెట్టుకోవాలి. బయట ఉంచితే నెల రోజులు ఉంటుంది. ఫ్రిజ్‌లో పెడితే.. సంవత్సరమంతా జామ్‌ను ఎంజాయ్ చేయవచ్చు. ■

పల్లీలతో ప్రయోజనాలు...



పల్లీలు.. ఇవి చర్మ సౌందర్యాన్ని పెంచటంలో ఎంతో తోడ్పడతాయి. వీటిని రెగ్యులర్‌గా తినటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇవి బరువును సైతం నియంత్రిస్తాయి. మెదడు పనితీరును నిర్వహించడంలో ఇవి దోహదపడతాయి. తగు మోతాదులో పల్లీలను తినటంవల్ల డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. మెరుగైన జీర్ణ ఆరోగ్యం వీటితో లభిస్తుంది. పల్లీలను వేయించి, తేనెతో కలిపి తీసుకుంటే మొటిమల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. సోరియాసిస్, ఎగ్జిమా వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందాలంటే వీటిని క్రమం తప్పకుండా తింటుండాలి.

ఒత్తిడిని జయించాలంటే..

మారుతున్న జీవన విధానం, పని వేళల్లో మార్పులు, మారిన వర్క్ కల్చర్ కారణం ఏదైనా చాలా మంది ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారు. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకూ టెన్షన్‌తో కూడిన జీవితం కారణంగా చాలా మంది మానసిక సమస్యల బారిన పడుతున్నారు. దీంతో మానసిక ప్రశాంతతను కోల్పోతున్నారు. అయితే ఈ సమస్య నుంచి బయటపడడానికి కొన్ని రకాల చిట్కాలను పాటించాలని నిపుణులు చెబుతున్నారు. అవేంటో చూద్దాం...

- ఎక్కువ సేపు పని చేసి తర్వాత ఏర్పడే ఒత్తిడిని చిత్తు చేయడంలో ధ్యానం అద్భుతంగా పనిచేస్తుంది. ఉదయం లేదా సాయంత్రం, ఏకాంత ప్రదేశంలో కూర్చుని, కళ్లు మూసుకుని శ్వాసపై దృష్టి పెట్టాలి. ఇలా క్రమం తప్పకుండా ప్రతీ రోజూ చేస్తే మార్పు మీరే స్పష్టంగా గమనిస్తారని నిపుణులు చెబుతున్నారు.
- సంగీతం వినడం వల్ల మాననసిక స్థితితో పాటు భావోద్వేగాలను చాలా వరకు మెరుగుపరుస్తుంది. ఇది మనల్ని సంతోషంగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజులో కొంత సేపు సంగీతం వింటే ఒత్తిడి తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది.
- ఏదైనా పుస్తకాన్ని చదవడం వల్ల కూడా ఒత్తిడి దూరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజులో కొద్ది సేపు పుస్తకం చదవడం వల్ల మనస్సు టెన్షన్, ఒత్తిడి లేకుండా ఉంటుంది. మనస్సును రిలాక్స్‌గా ఉంచడానికి చదవడం సులభమైన మార్గం.
- మానసిక ఒత్తిడిని తగ్గించడంలో శారీరక వ్యాయామం కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రతీ రోజూ వాకింగ్, యోగా, రన్నింగ్ వంటి వాటితో మనసు ప్రశాంతంగా మారుతుంది.
- ఇక పనిలో ఎంత బిజీగా ఉన్న ప్రతీ రోజూ కొద్ది సేపైనా మీకు కావాల్సిన వారితో మాట్లాడాలని చెబుతున్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడపాలి. ఇలా చేయడం వల్ల ఒత్తిడి బలదూర్ అవుతుంది. ■

భువనగిరిలో సీపీఐ(ఎం)ను గెలిపించాలి

(మొదటిపేజీ తరువాయి)

అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో తమ్మినేని మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే మోడీ మళ్ళీ అధికారంలోకి రావొద్దన్నారు. కులమత తారతమ్యం లేకుండా జీవిస్తున్న లౌకిక రాజ్యాన్ని సమాధి చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. కార్పొరేట్ రాజ్యాన్ని తీసుకొచ్చి, మనువాద సిద్ధాంతాన్ని రాజ్యాంగంగా మార్చే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అందుకే దేశంలో బీజేపీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీని గద్దె దించాలన్న లక్ష్యంతోనే దేశంలోని 28 రాజకీయ పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయని చెప్పారు. భువనగిరిలో తాము పోటీ చేస్తున్నామని, సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మిగిలిన స్థానాల్లో బీజేపీని ఓడించేందుకు ఇండియా కూటమిలోని కాంగ్రెస్‌ను బలపరుస్తున్నామని చెప్పారు. బీసీ నినాదం అందుకున్న బీజేపీ గడిచిన పదేండ్లలో బీసీ గణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ గణన చేయాలని కోరుతున్నా ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ గడిచిన పదేండ్లలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను సైతం భర్తీ చేయలేదని తెలిపారు. ప్రయివేటు రంగాల్లో రిజర్వేషన్లు లేకుండా పోయాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తోందని, దాంతో నిరుద్యోగం పెరిగిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో నాలుగు నల్ల చట్టాలు తీసుకువచ్చి 750 మంది రైతులను పొట్టన పెట్టుకుందని విమర్శించారు. 2022 వరకు అందరికీ ఇల్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ప్రయత్నం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఎందుకు ఇంకా పేదలు ఇండ్ల స్థలాలు, ఇండ్ల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను జేబు సంస్థలుగా మలుచుకొని ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులపై సైతం కేసులు విధిస్తూ జైలుపాలు చేస్తున్నారని తెలిపారు. ఢిల్లీ, జార్ఖండ్ ముఖ్యమంత్రుల ఉదంతాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేవలం ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులపైనే ఎందుకు దాడులు జరుగుతున్నాయని, బీజేపీలోని నాయకులపై ఎందుకు ఆ సంస్థలు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. 2006లో వామపక్షాల ఉద్యమ ఫలితంగానే ఉపాధి హామీ చట్టం వచ్చిందని గుర్తు చేశారు. దాన్ని సైతం మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. ఈ తరుణంలో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అందుకనే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి, వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, యాదయ్య జగదీష్, కవిత, జిల్లా కమిటీ సభ్యులు జగన్, సీహెచ్ జంగయ్య, శ్యాంసుందర్, శ్రీనివాసరెడ్డి, అంజయ్య, ఏర్పుల నర్సింహ, దుబ్బాక రాంచందర్, అలంపల్లి నర్సింహ, ఆయా ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇక మూడ్రోజులే...

(మొదటిపేజీ తరువాయి)

కూడా కష్టంగా మారినట్టు తెలుస్తోంది. పార్లమెంటు ఎన్నికలు పూర్తిగా ముక్కోణపోటీలో జరుగుతున్నాయి. మెజారిటీ సీట్ల సాధనపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్ని నియోజకవర్గాల్లోనూ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. పలుచోట్ల అభ్యర్థుల గెలుపును ఆయా ఉమ్మడి జిల్లాల మంత్రులకు అప్పగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుమారుడు, మాజీ మంత్రి కేటీఆర్ కూడా అన్ని లోక్‌సభ స్థానాలను చుట్టివస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక బీజేపీ ఎన్నికల ప్రచారం పూర్తిగా ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఆపార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాల పర్యవేక్షణలో జరుగుతున్నది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కే లక్ష్మణ్ దాదాపు ప్రచారానికి దూరంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అడపాదడపా హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో మాత్రమే ఆయన తూతూ మంత్రంగా తిరుగుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి పోటీ చేస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోకే గతంలో లక్ష్మణ్ ప్రాతినిధ్యం వహించిన ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఉంది. కనీసం అక్కడ కూడా కిషన్‌రెడ్డి కోసం ప్రచారం చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర బీజేపీ నేతల మధ్య ఆధిపత్య పోరు ఈ ఎన్నికల్లో వెల్లడవుతున్నదని ఆపార్టీ శ్రేణులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ 12 నుంచి 14 ఎంపీ స్థానాల్లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీ కూడా అదే లక్ష్యాన్నిపైకి ప్రకటించినా, ఆపార్టీకి క్షేత్రస్థాయిలో నాయకత్వం, కార్యకర్తలు లేకపోవడంతో అవరోధంగా మారింది. ఇక బీఆర్ఎస్ కూడా ఇదే లక్ష్యాన్ని పెట్టుకొని ప్రచారం చేస్తుంది. అయితే త్రిముఖ పోటీలో బీఆర్ఎస్ మూడోస్థానానికి పడిపోయి, బీజేపీకి మేలు జరుగుతుందనే రాజకీయ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈనెల 11వ తేదీతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. మూడు ప్రధాన పార్టీలు ఈలోపు ఓటర్లను ఆకట్టుకొనేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే పోలింగ్‌కు ముందు రోజైన 12వ తేదీ కీలకంగా మారనుంది. ఆరోజే ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయపార్టీలు అందివచ్చిన అవకాశాలన్నింటినీ వాడుకోవాలని భావిస్తున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) స్వాధీనం చేసుకున్న సొమ్ము, ఉచితాలు, తాయిలాలతో పోలిస్తే, లోక్‌సభ ఎన్నికల్లో ఇవి చాలా తక్కువగా ఉన్నాయి.

వాటిలో కూడా ఎన్నికలతో సంబంధం లేని సాధారణ ప్రజల నుంచి తనిఖీల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సొమ్ము, ఆభరణాలే ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఓటర్లకు పంచేందుకు అవసరమైన సొమ్మును ప్రధాన రాజకీయపార్టీలు ముందుగానే బూత్ స్థాయిలో ఆయా బస్తీల్లోకి చేర్చేశాయనే ప్రచారం జరుగుతుంది. ఇవన్నీ ఈనెల 11వ తేదీ రాత్రి నుంచి ఓటర్లకు చేరే అవకాశాలు ఉన్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం మరింత పటిష్టమైన నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. మరోవైపు 13వ తేదీన జరిగే పోలింగ్‌కు ఈసీ అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసింది. కేంద్ర బలగాల పహారాల్లో ఎన్నికల ఫెలిసిటేషన్ సెంటర్లు ఉన్నాయి. ఈవీఎంల తనిఖీలు పూర్తయ్యాయి. ఈనెల 11వ తేదీ ఆయా రాజకీయపార్టీల ఏజెంట్ల సమక్షంలో మరోసారి ఈవీఎంలను పరిశీలించనున్నారు. రసవత్తరంగా సాగుతున్న ఈ పోరులో ఓటరు తీర్పు ఎలా ఉంటుందో వేచిచూడాల్సిందే!

బీజేపీ ఓటమి స్పష్టం



అమరావతి : దేశంలో మోడీ ఓటమి స్పష్టమైందని, అందుకనే ఆయన మిత్రులైన అదానీ, అంబానీలను తిట్టడం మొదలుపెట్టారని, మూడు దశలుగా జరిగిన పోలింగులో మోడీ ప్రభావం పూర్తిగా తగ్గిందనేది తేలిపోయిందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. కాంగ్రెస్, సీపీఐ, ఇండియా వేదిక పార్టీలు బలపరిచిన సీపీఐ(ఎం) మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంటు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, గన్నవరం సీపీఐ(ఎం) అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ బుధవారం గన్నవరం, తాడేపల్లిలో జరిగిన సభల్లో ఆయన పాల్గొన్నారు. తాడేపల్లిలో సీపీఐ(ఎం) గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, గన్నవరంలో కృష్ణా జిల్లా కార్యదర్శి వై నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. తొలుత 'నయవంచన' పుస్తకాన్ని ఆవిష్కరించారు. దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నా, లౌకిక ప్రజాతంత్ర పునాదులను కాపాడుకోవాలన్నా ఇండియా వేదికలోని పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. దేశాన్ని కాపాడుకోవాలంటే ఇండియా వేదిక తప్ప మరొకటి లేదని తెలిపారు. మూడు దశల్లో జరిగిన ఓటింగు సరళి మోడీ, బీజేపీపై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. అందుకనే అదానీ, అంబానీలను మోడీ తిడుతున్నారని, కాంగ్రెస్‌కు డబ్బులిచ్చారని విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. అతని అభద్రతాభావమే ఓటమి ఖాయమైందని తెలిసిపోతుందన్నారు. మోడీని గద్దె దించితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకనే గుంటూరు నుంచి పోటీచేస్తున్న సీపీఐ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి నుంచి పోటీచేస్తున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్‌ను గెలిపించాలని కోరారు. పోలింగు తగ్గడమంటే మోడీ హవా ఏమీ లేదని తెలిసిపోతుందన్నారు. మోడీ హవాలేదని తేలడంతో ప్రచారాన్ని మార్చి హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలు పెంచేవిధంగా మాట్లాడుతున్నారన్నారు. లవ్ జిహాద్, గోరక్షణ పేరుతో దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్య పునాదులైన నాలుగు స్తంభాలు దెబ్బతిన్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మోడీని గద్దె దించితేనే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోగలమ న్నారు. సహజ వనరులను లూటీ చేశారని, అటవీ ప్రాంతం నుంచి గిరిజనులను తరిమేసేలా చట్టాల్లో మార్పులు తెచ్చారని అన్నారు. దేశంలో ప్రతి గంటకూ మహిళలపై 46 దాడులు జరుగుతున్నాయని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత పెద్దయెత్తున దాడులు జరగడం ఇదే మొదటిసారని తెలిపారు. ఒకప్పుడు రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేసిందని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఏం న్యాయం చేసిందని బీజేపీతో కలిశారో సమాధానం చెప్పాలన్నారు. గతంలో వాజ్‌పేయి కాలంలోనూ ఇలాగే చేసి పదేళ్లపాటు అధికారానికి దూరమయ్యారని, ఇప్పుడూ అదే పరిస్థితి వస్తుందని, బీజేపీతో కలవడం టీడీపీకి నష్టమని హెచ్చరించారు.

సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఈసారి రాష్ట్రంలో పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలకు స్థానం లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేండ్లలో ప్రతిపక్షాలను కలవని ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, అతను అధికారంలో ఉండటానికి ఏ మాత్రమూ అర్హత లేదని తెలిపారు. ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బీజేపీతో కలిశారో ప్రజలకు చెప్పాలని కోరారు. మాజీ ఎంపీ పి మధు మాట్లాడుతూ.. దేశం బాగుపడాలంటే కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ అధికారంలోకి రాకూడదని అన్నారు. వీరంతా కలిసి దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని పేర్కొన్నారు.

ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలీ మాట్లాడుతూ.. మోడీ పాలనలో భారత జాతికి ప్రమాదం వచ్చిందని అన్నారు. చంద్రబాబు ఢిల్లీని మించిన రాజధాని నిర్మిస్తానని చెప్పినా కనీసం ఒక్క భవనం కూడా కట్టలేదని, జగన్ అయితే ఆనవాళ్లు లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుంటూరు పార్లమెంటు అభ్యర్థి జంగాల అజయ్, మంగళగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి జొన్నా శివశంకరరావు, తాడేపల్లి మాజీ సర్పంచ్ డి శ్రీనివాసకుమారి, ఆవాజ్ రాష్ట్ర నాయకులు చిస్తీ తదితరులు మాట్లాడారు. ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయలేదన్నారు. ఇండియా వేదిక అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. ఈ సభల్లో సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు వి సంజీవరెడ్డి, సీపీఐ ఏపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ అదే తీరు..

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం లక్ష్మీపురంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో బీజేపీ వరంగల్, మహబూబాబాద్, కరీంనగర్ అభ్యర్థులు ఆరూరి రమేష్, అజ్మీరా సీతారాంనాయక్, బండి సంజయ్ గెలుపునకు నిర్వహించిన బహిరంగసభల్లో మోడీ ప్రసంగించారు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వెలిగిపోతోందని, ఒకప్పుడు రక్షణ రంగంలో ఆయుధాలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసుకునే స్థాయికి ఎదిగామని తెలిపారు. కేంద్రంలో బీజేపీ సంస్కరణ వల్లే పేదవానికి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని, పదేండ్ల ఎన్డీయే పాలనలో వ్యవసాయాన్ని ఆధునీకీకరించి లాభసాటిగా మార్చామని, ఏకంగా డ్రోన్లను ప్రోత్సహించామని చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం అందిస్తూనే మరోవైపు చేనేతలకు టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మెజార్టీ స్థానాలు ఇవ్వాలని వేడుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. కాళేశ్వరంలో కేసీఆర్ లక్ష కోట్ల రూపాయల కుంభకోణం చేస్తే.. ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కారు ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజల సంపదను దోచుకుంటోందని ఆరోపించారు. మాజీ ప్రధాని పీవీ భౌతికకాయాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి అనుమతించకుండా కాంగ్రెస్ అవమానించిందన్నారు. తమ ప్రభుత్వం పీవీకి భారతరత్న ప్రకటించి గౌరవించిందని తెలిపారు. ఎస్సీలకు వ్యతిరేకంగా రిజర్వేషన్‌లన్నీ ముస్లింలకు చెందాలని కాంగ్రెస్ నేత అంటున్నారని, ఆ రిజర్వేషన్లకు ఎవరు వ్యతిరేకమో ప్రజలు గమనించాలని కోరారు. 'కుటుంబం వల్ల.. కుటుంబం చేత.. కుటుంబం కోసం..' ఈ నినాదంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పని చేస్తున్నాయని, ఆ రెండు పార్టీలూ నాణేనికి బొమ్మా బొరుసులాంటివి అని అన్నారు. ఓటుకు నోటు కేసుపై బీఆర్ఎస్ విచారణ చేయించకుండా, కాళేశ్వరం ప్రాజెక్టులో కాంగ్రెస్ విచారణకు ఆదేశించకుండా ఒకరినొకరు కాపాడుకుంటున్నారని, ఇది వారిద్దరి ఫెవికాల్ బంధానికి అద్దం పడుతోందన్నారు. కరీంనగర్, వరంగల్, మహబూబాబాద్‌ల్లో బీజేపీ గెలుపు ఖాయమైందని, కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరో ప్రజలకు తెల్వదని, బీఆర్ఎస్ ప్రభావం మచ్చుకైనా కనిపించడం లేదని అన్నారు.

దక్షిణకాశీకి కనీస హామీనివ్వని ప్రధాని.. కనీసం కోరని 'బండి'

ప్రచార సభకు హాజరయ్యే ముందే వేములవాడ రాజరాజేశ్వరస్వామిని ప్రధాని మోడీ దర్శించు కుని కోడె మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సభలో 'దక్షిణ కాశీ భగవానుడికి ప్రణామాలు..' అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన ఈ ఆలయ ప్రతిష్ఠ గురించిగానీ, ఇక్కడి అభివృద్ధి గురించిగానీ ఒక్క మాటా మాట్లాడలేదు. కనీసం వారణాసిలా వేములవాడను అభివృద్ధి చేస్తామని ప్రధాని చెబుతారని ఆశించిన బీజేపీ శ్రేణులకు ఒక్క హామీ ఇవ్వకుండా నిరాశే మిగిల్చారు. ఇదే సమయంలో మరోమారు ఎంపీగా పోటీ చేస్తున్న బండి సంజయ్ సైతం తన ప్రసంగంలో ఆసాంతం మోడీని పొగడ్తలతో ముంచెత్తారే తప్ప కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గానికి కావాల్సిన ఒక్క వినతినీ మోడీ ముందు పెట్టలేదు. ఆద్యంతం ఈ ప్రచార సభ మోడీ పొగడ్తలు, విపక్షాలపై విమర్శలతోనే సాగడం గమనార్హం.

మోడీ ప్రసంగంపై జనం విముఖత

వరంగల్ జిల్లా లక్ష్మీపురం మైదానంలో జరిగిన బీజేపీ 'ఓరుగల్లు జనజాతర' సభకు ప్రధాని మోడీ ఉదయం 11:30 గంటలకు రావాల్సి ఉండగా మధ్యాహ్నం 12:30 గంటలకు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. దాంతో ఎండ వేడికి తట్టుకోలేక.. ప్రసంగం ప్రారంభించే దశలోనే జనాలు వెను తిరగడం మొదలుపెట్టారు. భానుడి ఉగ్రరూపంతో పాటు పసలేని మోడీ ప్రసంగం వినలేక ప్రజలు వెళ్లిపోయారు. దాంతో నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహం చెందారు. అంతేకాదు, సభా ప్రాంగణంలో ప్రజల కోసం ఏర్పాటుచేసిన మజ్జిగ ప్యాకెట్లు, తాగునీటి ప్యాకెట్లు వారికి అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జనాన్ని సభాస్థలికి చేర్పించేంతవరకు బీజేపీ శ్రేణులు చూపెట్టిన ప్రత్యేక శ్రద్ధ, వారికి సదుపాయాలు కల్పించే విషయంలో పెట్టలేదని చర్చ సాగుతోంది.

బీజేపీ మళ్లీ వస్తే సార్వత్రిక ఎన్నికలుండవ్

- ఆ పార్టీ డబుల్ 'ఏ' కు దోచిపెడుతున్నది
- కేసీఆర్ గురించి మాట్లాడటం టైమ్ వేస్ట్
- కాంగ్రెస్‌కు 15 సీట్లు...బీఆర్ఎస్‌కు డిపాజిట్లు గల్లంతు
- జూన్ 5 తర్వాత కాంగ్రెస్‌లోకి 25మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- త్వరలో నియోజకవర్గాల డీలిమిటేషన్ : మీట్ ది ప్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే సార్వత్రిక ఎన్నికలనేవే ఉండవని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పదేండ్లలో చేసింది ఏమీ లేకపోవడంతో ఆ పార్టీ నేతలు దేవుడి పేరిట ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ట్రిబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారంటూ మోడీ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలే అయిందనీ, అప్పుడే ట్యాక్స్ ఎలా వసూలు చేస్తామని ప్రశ్నించారు. పదేండ్ల బీజేపీ హయాంలో దేశ సంపదను అదానీ(ఏ), అంబానీ (ఏ)లకు దోచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు పేదలుగానే ఉన్నారనీ, పెద్దలు మాత్రం లక్షల కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ నిర్వహించిన 'మీట్ ది మీడియా' లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే మరో ప్రమాదం కూడా ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చడంతోపాటు రిజర్వేషన్లను కూడా రద్దు చేస్తుందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. తమ పార్టీ అధికారం లోకి వస్తే దేశంలో కులగణన ఆధారంగా రిజర్వేషన్లను పెంచుతామన్నారు. తద్వారా దేశ సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇది బీజేపీకి ఇష్టం లేదన్నారు. అందుకే రాముడ్ని రాజకీయాల్లోకి తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. కులాలు, మతాల మధ్య వైషమ్యాలు పెంచేలా మోడీ మాట్లాడుతున్నా రని విమర్శించారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామంటూ చెప్పి హిందువుల ఓట్లు పొందాలని చూస్తున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తోందని విమర్శించారు. పేదలకు డబ్బులు పంచుతానంటూ అధికారంలోకి వచ్చిన బీజేపీ...ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు, బీజేపీకి మధ్యే పోటీ ఉంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 లేదా 15 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో నియోజకవర్గాల డీలిమిటేషన్ చేస్తామనీ, అందులో భాగంగా అసెంబ్లీ సీట్లు 154కు పెరగబోతున్నాయనీ, అందులో 120 కాంగ్రెస్ సాధించి మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కేసీఆర్ శకం ముగిసింది

రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ శకం ముగిసిందని మంత్రి కోమటిరెడ్డి ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ఆయన... ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. వారి కుటుంబమే బాగుపడింది తప్ప ప్రజలు బాగుపడలేదన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రానున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ రెండు నియోజకవర్గాల్లో డిపాజిట్ల కోసం సర్వశక్తులొడ్డుతున్నదన్నారు. కొన్ని చోట్ల బీజేపీకి లోపాయికారిగా మద్దతు ఇస్తున్నదని ఆరోపించారు. వరంగల్‌లో కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు చూస్తే నవ్వొస్తుందనీ, బ్రహ్మానందం జోకుల్లా కేసీఆర్ మాటలు ఉంటాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ దొంగ దీక్షలు చేశారని ఆరోపించారు. ఆయన దీక్ష సమయంలో నిమ్స్‌లో చేరిన తర్వాత ఏమేమీ మందులు వాడారో త్వరలో రికార్డులు బయట పెడతామన్నారు. తెలంగాణ కోసం తాను కూడా 10 రోజులు దీక్ష చేసినట్టు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని తాను ఉద్యమం చేశానన్నారు. సాగర హారం సందర్భంగా తనకు మూడు రబ్బర్ బుల్లెట్లు తగిలాయన్నారు. ప్రతిసారీ డ్రామాలాడే కేసీఆర్‌కు ఎంత పెద్ద శిక్ష వేసినా తప్పు లేదన్నారు. ఎంపీ సంతోష్‌రావు ఒక్క లైసెన్స్ పేరుతో పది బార్లు నడిపారని ఆరోపించారు. వాటి మీద వేల కోట్లు సంపాదించారని తెలిపారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు సాండ్, ల్యాండ్, లిక్కర్ మాఫియా నడిపారని విమర్శించారు.

పదేండ్లు రేవంతే... సీఎం

పదేండ్లపాటు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఆయన ప్రతి ఒక్కర్ని గౌరవిస్తారని తెలిపారు. ప్రజల కోసం ఏదో చేయాలనే తపన రేవంత్‌కు ఉందన్నారు. ఆయనలో వైఎస్ రాజశేఖరరెడ్డి కనిపిస్తున్నారని తెలిపారు. తనకు మంత్రి పదవి కావాలని కూడా అడగలేదన్నారు. తనకు ఇష్టమైన శాఖ ఇచ్చారని చెప్పారు. రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళన కోసం పట్టుబట్టి రూ. 50వేల కోట్లు తెచ్చారని తెలిపారు. ట్రిబుల్‌ఆర్‌ను పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తెలంగాణ ఇవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నష్ట పోయిందన్నారు. వందేండ్లైనా అక్కడ కాంగ్రెస్ ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా గెలవదని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఐకానిక్ టవర్స్ నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ నాయుడు, రవికాంత్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ ఓటమే కార్మికవర్గ తక్షణ కర్తవ్యం

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే కార్మికవర్గ తక్షణ కర్తవ్యమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని చర్లపల్లిలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా 'పార్లమెంట్ ఎన్నికలు- కార్మికవర్గ కర్తవ్యం' అనే అంశంపై బుధవారం సాయంత్రం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. 138 సంవత్సరాల కిందట కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న పని గంటల దినం మేడే అన్నారు. 1991 తర్వాత పీవీ నరసింహారావు ప్రభుత్వం నూతన సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టి పెట్టుబడిదారీ వర్గానికి లాభాలు చేకూర్చేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రస్తుతం రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చడానికి 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కార్మికుల ఉద్యోగ భద్రత, హక్కులు ప్రమాదంలో పడ్డాయన్నారు. అలాగే యూనియన్లు లేకుండా చేసి కార్మికులను దోచుకునే ప్రయత్నం జరుగుతోందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను అనేక రకాలుగా మార్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. ఈసారి మళ్లీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని అమలు చేస్తుందని, అందుకే కార్మికవర్గం ఆలోచించి కార్మిక వ్యతిరేకి బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్మికులకు, యువకులకు, రైతులకు, అందరికీ ద్రోహం చేసిన పార్టీని ఓడించాలన్నారు.

మే డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్మయాస్ చైర్మెన్ రోషిరెడ్డి, సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బివి.సత్యనారాయణ, జి.శ్రీనివాసులు, కోశాధికారి ఎం.శ్రీనివాసరావు, నాయకులు జె.వెంకటేష్, పి.శ్రీనివాస్, టి.నరసింహ, ఆదాం, పాషా, సంతోష్, గణేష్, ఆర్.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రాణం పోయినా.. సిద్దిపేట జిల్లాను రద్దు కానివ్వను

కుదేలవుతున్న రియల్ ఎస్టేట్ రంగం :మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాలన రివర్స్ గేర్‌లో నడుస్తోందని, జిల్లాలను రద్దు చేస్తామంటున్నారని, ప్రాణం పోయినా సరే సిద్దిపేట జిల్లాను రద్దు చేయించనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని శివానుభవ మండపంలో బీఆర్ఎస్‌కు మద్దతుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అనంతరం ఆర్ఎంపీ, పీఎంపీలు బుధవారం నిర్వహించిన సమావేశాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే, హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. అద్భుతమైన రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతోందని అన్నారు. రాష్ట్రంలో మార్పు వస్తుందని చెబుతున్నారని, కానీ కరెంట్ విషయంలో, కల్యాణ లక్ష్మి ప్రభుత్వ ఆస్పత్రుల్లో మార్పు వచ్చిందని ఆరోపించారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంకా రైతుబంధు రాలేదని, ఇదేనా మార్పు అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు, మతం పేరిట బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. నేడు టీవీ చూస్తే తిట్లు, దేవుడు మీద ఒట్లు కనబడుతున్నాయన్నారు. ఆరు గ్యారంటీలను ఎగబెట్టాలనే డ్రామాతో రాష్ట్రం దివాళా తీసిందని చెప్పడంతో పెట్టుబడులు రావడం లేదని, అందుకే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. అలాగే, రాష్ట్రంలో మొదటి ఆర్ఎంపీ, పీఎంపీ భవనం సిద్దిపేటలో నిర్మాణం చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.150 కోట్ల పనులు ఆపారని, వెటర్నరీ కళాశాల తరలించారని తెలిపారు. బీజేపీ అభ్యర్థి దుబ్బాకలో ఏమీ చేయలేదన్నారు. సిద్దిపేట అభివృద్ధి చూసి కాంగ్రెస్, బీజేపీలు ఓర్వలేదని, ఎన్నికల్లో ఈ పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. వెంకట్రామిరెడ్డి గెలుపు హరీశ్‌రావు గెలుపని, సిద్దిపేట అభివృద్ధి కోసం వెంకట్రామిరెడ్డి నిత్యం పని చేస్తాడన్నారు. తన ఊపిరి ఉన్నంత వరకు సిద్దిపేట కోసం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫారుక్ హుస్సేన్, రవీందర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజలింగం, దరిపల్లి శ్రీను, రమేష్, ఆర్ఎంపీల సంఘం నాయకులు ముదిగొండ శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

స్నేహం, జీవితానికి ప్రతిబింబం


సత్యదేవ్

హీరో సత్యదేవ్ నటించిన చిత్రం 'కృష్ణమ్మ'. దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మల పాటి ఈ మూవీని నిర్మించారు. వి.వి.గోపాలకృష్ణ దర్శకత్వం వహించారు. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ సినిమాను ఈనెల 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నాయి. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ మీడియాతో ముచ్చటించారు.

'విజయవాడ అంటే పాలిటిక్స్, రౌడీయిజం అని చెప్తారు. కానీ అది కాదు అని చెప్పే కథే ఈ కృష్ణమ్మ. ఇది ముఖ్యంగా ముగ్గురు స్నేహితుల కథ. వాళ్ళ చిన్న జీవితాలు, వాళ్ళకి ఒక మంచి ఫ్యామిలీ ఉండాలి అనుకునే ముగ్గురు ఫ్రెండ్స్. కానీ అలాంటి డ్రీమ్ చెడగొడితే వీళ్ళు ఏం చేశారు అనేదే ఈ సినిమా. దీంట్లో రౌడీయిజం, పాలిటిక్స్ ఏం ఉండవు. కథ మెయిన్ లైఫ్ గురించే ఉంటుంది. అయితే సందర్భానికి తగ్గట్టు హీరో బాధ నుంచి వచ్చే రివేంజ్‌లో యాక్షన్ సీక్వెన్స్ వస్తాయి. వించిపేట భద్ర క్యారెక్టర్ కోసం, విజయవాడ స్లాంగ్ కోసం, ఆ బాడీ లాంగ్వేజ్ కోసం, కథలో కొన్నేళ్ల తర్వాత 40 ఏళ్ళ వ్యక్తిగా, పొగరు, పగ.. ఇలాంటివి అన్ని చూపించాలి. దీంతో ఈ పాత్ర నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇప్పటివరకు చేసిన పాత్రలకు ఇది డిఫరెంట్. ఇక ఇది రియల్‌గా జరిగిన కొన్ని సంఘటనల నుంచి తీసుకుని, ఫిక్షనల్‌గా రాసిన పాత్ర, కథ. డబ్బులు తీసుకుని శిక్షలు మీద వేసుకోవడంలాంటి వాటితో గతంలో సినిమాలు వచ్చినా అవి సినిమాలో ఒక సీన్‌లా ఉండేవి. కానీ ఇది కథ మొత్తం అదే పాయింట్ మీదే తిరుగుతుంది. అలాగే ఈ సినిమాలో ఫ్రెండ్షిప్, జీవితం గురించి ఒక మంచి ఎమోషన్ ఉంటుంది. ఈ సినిమా నుంచి బయటకి రాగానే ఫస్ట్ మాట్లాడేది కాల భైరవ గురించే మాట్లాడతారు. చాలా ఇంటెన్స్ ఉన్న సంగీతం ఇచ్చాడు. పాటలు కూడా చాలా బాగా ఇచ్చాడు. నిర్మాత కృష్ణ సినిమా మీద ప్యాషన్‌తో చేశారు. నాయగన్, ఆపద్బాంధవుడు లాంటి సినిమాలు చేయాలని ఉంది' అని సత్యదేవ్ అన్నారు.

ఏకధాటిగా.. 10 గంటలు



అమెరికాలోని డల్లాస్‌లో సుస్వర మ్యూజిక్ అకాడమీని విజయవంతంగా నిర్వహిస్తున్నారు డాక్టర్ మీనాక్షి అనిపిండి. ఈ అకాడమీ 21వ వార్షికోత్సవాన్ని ఇటీవల ఘనంగా నిర్వహించారు. గ్రాండ్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన ఈ సంబరాల్లో తానా ప్రపంచ సాహిత్య వేదిక చైర్మన్ ప్రసాద్ తోటకూర, డల్లాస్‌లో ఇండో అమెరికన్ కౌన్సిల్ సభ్యులు గోపాల్ పోనంగి, వ్యాపారవేత్త కిషోర్ కంచర్ల, శారద సింగిరెడ్డి, ప్రకాష్ రావు అతిథులుగా హాజరయ్యారు. సినీ గేయ రచయిత చంద్రబోస్, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, డైరెక్టర్ వీఎన్ ఆదిత్యతో సహా పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సందడి చేశారు.

సుస్వర మ్యూజిక్ అకాడమీ 21వ వార్షిక సంబరాల్లో మీనాక్షి అనిపిండి తన శిష్య బృందంతో 7 సిగ్మెంట్లలో దాదాపు 30కి పైగా సంప్రదాయ సంగీత కీర్తనలకు ప్రదర్శన ఇచ్చారు. 10 గంటల పాటు నిర్విరామంగా సాగిన ఈ సాంస్కృతిక గాన ప్రదర్శన ప్రేక్షకులందరినీ అలరించింది. ఈ వేదికపై చంద్రబోస్‌కు 'సుస్వర సాహిత్య కళానిధి', ఆర్పీ పట్నాయక్‌కు "సుస్వర నాదనిధి' అనే బిరుదులు అందించారు. కుమారి సంహిత అనిపిండి, ప్రత్యూష ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు ఆద్యంతం రక్తి కట్టించారు.

పవర్‌ఫుల్ కంటెంట్‌తో వృషభ


అలేఖ్య, జీవన్ రెడ్డి

వీకే మూవీస్, శ్రీ జె పి ప్రొడక్షన్స్ పతాకాలపై జీవన్ రెడ్డి, అలేఖ్య జంటగా ఉమా శంకర్ రెడ్డి నిర్మాతగా, మల్లికా రెడ్డి కో-ప్రొడ్యూసర్‌గా, అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'వృషభ'. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్, లిరికల్ సాంగ్ లాంచ్ వేడుక నటుడు జయప్రకాష్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది.దర్శకులు వి.సముద్ర, రేలంగి నరసింహారావు, నిర్మాత దామోదర్ ప్రసాద్, లయన్ సాయి వెంకట్, నటులు అజయ్ ఘోష్, శివారెడ్డి, విశ్వ కార్తికేయ, శబరి నిర్మాత మహేంద్ర తదితరులు పాల్గొని ఈ చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. నిర్మాత ఉమా శంకర్ రెడ్డి మాట్లాడుతూ, '85 శాతం సినిమా పూర్తయ్యింది. దర్శకుడు ఎక్కడా రాజీ పడకుండా సినిమా చేశారు. టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. సినిమా కోసం ఎంత వరకు అయినా సరే వెళ్ళే వ్యక్తి మా హీరో. అలాగే మా హీరోయిన్ కూడా ఎంతో కష్టపడ్డారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎమ్ ఎల్ రాజా అద్భుతమైన సంగీతాన్ని సమ కూర్చారు. త్వరలో సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు వెల్లడిస్తాం' అని అన్నారు. 'ఈ చిత్రాన్ని ఇచ్చి మంచి పాటలు చేయడానికి సపోర్ట్ చేసిన దర్శక, నిర్మాతలకు ధన్య వాదాలు' అని మ్యూజిక్ డైరెక్టర్ ఎమ్ ఎల్ రాజా చెప్పారు. కో-ప్రొడ్యూసర్ మల్లిక రెడ్డి మాట్లాడుతూ, 'మా నాన్న జయంతి రోజు మా సినిమాకు సంబంధించిన పాట, ట్రైలర్ రిలీజ్ చేయడం సంతోషం. ఒక మంచి సినిమాలో పార్ట్ కావడం సంతోషంగా ఉంది' అని తెలిపారు. దర్శకుడు అశ్విన్ కామరాజ్ కొప్పాల మాట్లాడుతూ,'మా ప్రొడ్యూసర్ ఉమా శంకర్ ఒక మంచి కథతో నన్ను అప్రోచ్ అయ్యారు. ఈ కాన్సెప్ట్ మీద చాలా హార్డ్ వర్క్ చేసాం. హీరో జీవన్ రెడ్డి సినిమా కోసం ప్రాణం పెట్టారు. సంగీతం, సినిమాటోగ్రఫీ బాగా కుదిరింది. త్వరలో మిగతా పాటలు రిలీజ్ చేస్తాం' అని అన్నారు.

ఆటలు

ఐపీఎల్‌లో నేడు
పంజాబ్ X బెంగళూర్
వేదిక : ధర్మశాల , రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

ఓపెనర్లే ఉతికారేశారు

- ఛేదనలో హెడ్, అభిషేక్ ఊచకోత
- 10 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు
- లక్నో 165/4, హైదరాబాద్ 167/0

ఉప్పల్‌లో సన్‌రైజర్స్ ఉప్పెన. తొలుత బంతితో భువనేశ్వర్ కుమార్ (2/12) విజృంభించగా.. ఛేదనలో బ్యాట్‌తో ఓపెనర్లు ట్రావిశ్ హెడ్ (89 నాటౌట్), అభిషేక్ శర్మ (69 నాటౌట్) ఊచకోత ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. 166 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ 9.4 ఓవర్లలోనే ఊదేసింది. మరో 62 బంతులు మిగిలి ఉండగానే సన్‌రైజర్స్ హైదరాబాద్ 10 వికెట్ల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. లక్నో సూపర్‌జెయింట్స్ తొలుత 165/4 పరుగులు చేయగా.. సన్‌రైజర్స్ 9.4 ఓవర్లలోనే 167/0 పరుగులు చేసింది.





నవతెలంగాణ-హైదరాబాద్

ఐపీఎల్ 17వ సీజన్ ప్లే ఆఫ్స్ రేసులో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓ అడుగు ముందుకేసింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో లక్నో సూపర్‌జెయింట్స్‌తో కీలక మ్యాచ్‌లో ఏకపక్ష విజయం సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ పాయింట్ల పట్టికలో టాప్-3లోకి చేరుకుంది. 166 పరుగుల లక్ష్యాన్ని 9.4 ఓవర్లలోనే ఉతికారేసిన హైదరాబాద్ కీలక నెట్‌రన్‌రేట్‌ను గణనీయంగా పెంచుకుంది. సన్‌రైజర్స్ ఓపెనర్లు ట్రావిశ్ హెడ్ (89 నాటౌట్, 30 బంతుల్లో 8 ఫోర్లు, 8 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (69 నాటౌట్, 27 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లు) అజేయ అర్థ సెంచరీలతో విశ్వరూపం చూపించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ ఆయుశ్ బదోని (55 నాటౌట్, 30 బంతుల్లో 9 ఫోర్లు), నికోలస్ పూరన్ (48 నాటౌట్, 26 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 165 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ సీమర్ భువనేశ్వర్ కుమార్ (2/12) దెబ్బకు లక్నో సూపర్‌జెయింట్స్ 13 ఓవర్లలో 73/4తో పీకల్లోతు కష్టాల్లో కూరుకోగా.. చివరి ఏడు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 92 పరుగులు సాధించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఏడో విజయం కాగా.. లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఇది ఆరో పరాజయం.

ఓపెనర్లే ఊదేశారు : లక్ష్యం 166 పరుగులు. సన్‌రైజర్స్‌కు విజయంతో పాటు నెట్ రన్‌రేట్‌ను మెరుగుపర్చుకోవటం అవసరం. విధ్వంసం, ఊచకోతకు సరికొత్త నిర్వచనం చెప్పిన సన్‌రైజర్స్ ఓపెనర్లు ట్రావిశ్ హెడ్ (89 నాటౌట్), అభిషేక్ శర్మ (75 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలి రెండు ఓవర్లలో సాధారణంగా సాగిన ఇన్నింగ్స్.. మూడో ఓవర్ నుంచి మలుపు తిరిగింది. కృష్ణప్ప గౌతమ్ వేసిన ఓవర్లో ట్రావిశ్ హెడ్ విరుచుకుపడ్డాడు. మూడు సిక్స్‌లు, ఓ ఫోర్‌తో 22 పరుగులుపిండుకున్నాడు. ఆ తర్వాత రవి బిష్ణోయ్‌కి అభిషేక్, హెడ్‌లు కలిసి పంచ్ ఇచ్చారు. రెండు సిక్సర్లు, ఓ ఫోర్‌తో 17 పరుగులు పిండుకున్నారు. ఇక నవీన్ ఉల్ హాక్‌కు ట్రావిశ్ హెడ్ చుక్కలు చూపించాడు. అతడు వేసిన ఓవర్లో నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్‌తో ఏకంగా 23 పరుగులు సాధించాడు. ట్రావిశ్ హెడ్ ఐదు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 16 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేశాడు. ఇందులో బౌండరీలు మాత్రమే ఉండటం గమనార్హం. ఇక అభిషేక్ శర్మ సైతం ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 19 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. పవర్‌ప్లేలోనే 107 పరుగులు సాధించిన సన్‌రైజర్స్ ఏకపక్ష విజయం లాంఛనం చేసుకుంది. 9.4 ఓవర్లలో 167 పరుగులు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

బరిలో బల్లెం వీరుడు!

12 నుంచి ఫెడరేషన్ కప్



భువనేశ్వర్ (ఒడిశా) : ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్, భారత సూపర్‌స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా మూడేండ్లలో తొలిసారి ఓ దేశవాళీ టోర్నమెంట్‌లో పోటీపడుతున్నాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పసిడి పతకం నిలబెట్టుకునేందుకు కఠోర సాధన చేస్తున్న నీరజ్ చోప్రా ఈ నెల 12 నుంచి 15 వరకు ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరుగనున్న 27వ ఫెడరేషన్ కప్ నేషనల్ చాంపియన్‌షిప్స్‌లో బరిలోకి దిగుతున్నాడు. ఈ మేరకు భారత అథ్లెటిక్స్ సమాఖ్య సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మే 14, 15న మెన్స్ జావెలిన్ త్రో ఈవెంట్లు షెడ్యూల్ చేయగా.. 14న క్వాలిఫికేషన్ రౌండ్, 15న మెడల్ పోటీలు ఉంటాయి. 'వచ్చిన ఎంట్రీల ప్రకారం నీరజ్ చోప్రా, కిషోర్ కుమార్ ఝూ మే 12 నుంచి భువనేశ్వర్‌లో జరిగే దేశవాళీ ఫెడరేషన్ కప్‌లో పోటీపడనున్నారు' అని అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోస్ట్ చేసింది.

టార్గెట్ 90మీ : చివరగా 2021 ఫెడరేషన్ కప్‌లో నీరజ్ చోప్రా పోటీపడ్డాడు. పటియాలలో జరిగిన ఆ పోటీల్లో నీరజ్ చోప్రా బల్లెంను 87.80 మీటర్ల దూరం విసిరాడు. రెండు సార్లు ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించిన నీరజ్ చోప్రా.. 90 మీటర్ల మార్క్ తాకేందుకు కఠోర సాధన చేస్తున్నాడు. అందుకు మే 10న దోహా డైమండ్ లీగ్‌లోనూ ఓ ప్రయత్నం చేయనున్నాడు. నీరజ్ చోప్రా వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన 89.94 మీటర్లు. ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించినా.. నీరజ్ చోప్రా ఇంకా 90 మీటర్ల మార్క్ కోసం చెమటోడ్చుతున్నాడు. ఫెడరేషన్ కప్ అనంతరం ఫిన్లాండ్‌లో పోటీపడనున్న నీరజ్ చోప్రా ఆ తర్వాత పారిస్ ఒలింపిక్స్ కోసం యూరప్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకోనున్నాడు. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత్‌కు ఎన్నో అసమాన విజయాలు సాధించిన నీరజ్ చోప్రా.. పారిస్ ఒలింపిక్స్‌లోనూ పసిడి సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాడు. సహచర జావెలిన్ త్రోయర్ కిశోర్ కుమార్ ఝూ తోడుగా పారిస్ ఒలింపిక్స్‌లో డబుల్ మెడల్‌పై నీరజ్ చోప్రా కన్నేశాడు. సూపర్‌స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా బరిలో నిలువటంతో ఫెడరేషన్ కప్ పోటీలకు మరింత ప్రత్యేకత సంతరించుకుంది.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886